కీ॥ శే॥ మా తోటబాబుకు

స్వతంత్ర భేరి

(అభ్యుదయ నాటిక)

రచయిత :

భూషణ్ బాబు

ప్రగతీ పబ్లికేషన్స్

పోతవరం

1 మార్చి 1951

వెల

1-4-0

ప్రగతీ ప్రచురణ నెం. 2 ప్రతులు 500

ముఖచిత్ర శిల్పి : దాసరి వీరయ్య

సమర్పణ

చిన్నా! నీవున్నావని అనుకొన్నా!
నా హృదయంలో
ఎన్నెన్నో భావాలను లేపి
తిన్నగ కన్నులు మూశావా?

అన్నా! నీవున్నది చిన్నకాలమైనా!
ఎన్నెన్నో మన్ననలందీ
తిన్నగ నుంటావని నేననుకొన్నా!

కన్నా! నీవున్నది స్వర్గంబైనా!
మా కన్నుల బాష్పాలలాగే
ఉన్నవియోయ్!

అన్నన్నా! నీవెంటనె నేనున్నానోయ్!
నా వెంటనె నీవున్నావని తెలుసోయ్!
ఆన్నా! నీ నేస్తం కావాలోయ్,
సత్యం! నీవు స్వర్గంలో వున్నా
నేనొస్తానోయ్! నేస్తం.

ప్రజావాహినికి

విప్లవమంటే ప్రభుత్వాన్ని విరగబడదామనుకున్నారా? కాదు. అన్యాయాలు చేయమనా అదికాదు. దోపిడీ చేయమనా? మరి....కాదు.

మనకు కావలసిన సర్వహక్కులను మనవాండ్లను తగవులాడి. సంపాదించుకొని మానవజీవితమును సుఖాంతంగా నడపడమే విప్లవ సందేశమంటాను. పీడిత ప్రజకు కావలసిన సర్వహక్కులను. పెట్టుబడిదారులకు. ప్రభుత్వమునకు తెలిసేలాగున తెలియజేయాలి. వారికి మానవ సహజధర్మాలను నిరూపించాలి! వారినుండి మనహక్కులను మనము పొందేంతవరకు ప్రజాసహాయంతో పెద్దలు గుర్తించేలా చేయడమే పీడితప్రజలకు శ్రేయోదాయకము.

నేటి సంఘములోనే కాదు........ఎప్పుడు ప్రపంచములో పీడింపబడే జాతి పీడించేజాతి అను రెండుతెగలున్నాయ్! ఆరెంటికి మధ్యజరిగే సంఘర్షణనే విప్లవమంటారు. అది పూర్తి అయి సుఖమనుభవించునాడు సుఖ సామ్రాజ్యమంటారు. మనహక్కులను యెలా సంపాదించాలంటే దానికి యీ స్వతంత్రభేరీ చదవండి. ఇంకళలవ్.

-: అభివాదములు :-

నాటకమునకు తగుమైన సలహాలనొసంగి ప్రేమతో ఆశీర్వదించిన శ్రీరాంషాగారికి నా అభివాదములు.

సాహిత్యరంగమునకు ప్రవేశింపమనియు, అందుకు అనువగు మార్గములు, ఆర్థికముగా సహాయముచేయు నుత్సాహముతో నన్ను రచయితగా చేయవలయునని సంకల్పించిన నా బాల్యమిత్రులు. శ్రీ బుర్లా కోటారెడ్డిగారు, శ్రీ సుందరరామిరెడ్డి (కోవూరు) గార్లకు ప్రణామములు. మరియు, ఆర్థికలోపమున నలిగిపోతూవున్న నన్ను చూచి ఆదరపూర్వకముగ చేరబిలచి, ఆర్థిక సహాయముచేసి "ప్రగతి" కి దారిచూపించిన నాఅనుంగు మిత్రుడు శ్రీ తుమ్మల వేంకటరెడ్డిగారికి (రావర్ల) నాధన్యవాదములు, అనేకమంది మిత్రులు గ్రంధమాలకు సహాయపడి జయం కూర్చినందుకు నా జేజేలు.

ఇట్లు మీ

—భూషణ్ బాబు

ప్రవేశిక

అణచి వుంచటానికి సర్వవిధాలా ప్రయత్నించే భౌతిక
శక్తుల కిరాతకత్వంలో నలిగి, కొనప్రాణంతో తనఅసమ్మ
తిని సూచిస్తూ వేసిన పొలికేకయే యీ స్వాతంత్రభేరీ
నాదం. దీనికి ఆ గౌరవం ఉంది.

కథ సుఖాంతమైనా జీవితం సుఖాంతం కాలేదు. నిజా
నికీ కలలకీ ఆ తేడా ఎప్పుడూ ఉంది. అయితే కలగనటం
తప్పుకాదు. కలలు ఆశల ఊహాచిత్రాలు.

—రాంషా

తప్పొప్పుల పట్టిక

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
2	9	కాలెజి	కాలేజీ
–	20	జితం	జీతం
–	28	కూలిలకు	కూలీలకు
–	30	చెనుకున్నాము	చేసుకున్నాము
3	4	వ్యాపించిది	వ్యాపించింది
–	10	విడదిసి	విడదీసి
4	22	పెద్ద నేరమా మీరు?	పెద్ద నేరమా? మీరు
5	17	వీరెదిగివస్తారు	వీరేదిగివస్తారు
5	23	మ్రొగింది	మ్రోగింది
6	4	ఉంటె	ఉంటేనే
7	3	చెసేరు	చేసేరు
8	3	సుబ్బన్న	సుబ్బన్న
9	1	నీకేయిసున్నా	నీకేయిస్తున్నా
9	15	వచ్చేయిమంటే	వచ్చామంటే
–	20	నాకేమిటోయ్	నాకేమిటోయ్
10	6	ఏమిటు	ఏమిటి
	30	ఇప్పుడి	ఇప్పుడి
11	33	ఇంతవంకు	ఇంతవరకు
12	26	ర శ్	రమేశ్
14	33	విజానమును	విజ్ఞానమును
15	7	చిణ్ణైమాత్రే	చిట్టైమాత్రే
–	23	ఆయ్యగోరు	అయ్యగోరు
16	7	ళ్లిందురు	వెళ్లిందురు
17	16	తెచ్చినట్ణు	తెచ్చినట్టు
–	17	యాట్లా వచ్చిందో	యాట్లావచ్చిందో
–	23	అిన్నమాట	అన్నమాట
–	29	తెచ్చిపెట్ణాడు	తెచ్చిపెట్టాడు
18	32	ఆవ్నాయ	అవ్నాయి
19		చేక్తే	చెస్తే
21	11	పె్దలు	పెద్దలు
22	26	పాలొంటే.	పాలొంటే
22	10	స్వాధింస	స్వాధీనం
32	13	అయితే	అయితే
	25	ఎంగ్రావాశాదు	ఎంగ్రావాశారు

22	26	సమ్మెలోపాలొంటే	సమ్మెలోపాలొంటే
23	21	నరకు	వరకు
–	–	ఆందుకు	అందుకు
24	5	పొజ్కి	పొరిజ్కి
–	–	అపేమోశా	అపేక్షశా
	12	శోధను	శోధను
	23	లిస్తా	నిలుస్తా
	32	శరకం	సంకరం
28	29	వ్యవహారం	వ్యవహారం
28	21	దమ	తమ
37	24	పట్టుకపోయ్	పట్టుకపోయు
38	23	మాటాలతో	మాటలతో
39	18	మంత్రివర్గంలో	మంత్రివర్గంలో
40	19	సైవా	సైనా
44	15	ఏమటయ్యా	ఏమిటయ్యా
47	2	మాటవిని	మాటవినని
–	10	మునావుకద	మూసావుకదా
–	13	ప్రస్తావింటకు	ప్రస్తావించుటకు
48	2	మధ్యవర్తీలతోటి	మధ్యవర్తులతోటి
50	32	నోంటివాడను	నోంటివాడను
51	24	యింటినైపైనా	యింటినైనైనా
–	32	అక్కా	అక్కా
52	16	ఎముంద్ది	ఏముంది
54	1	ఎరత యొగిరావో	ఎంత యెగిరావో
54		శానులు	శాస్తులు
55	21	కలుపించుటలేదు	కనుపించుటలేదు
57	19	ఎవరినినువ్వు	ఎవరినినువ్వు
5[illegible]	25	గడవ	గడప
58	10	పాటుపాడుచుండును	పాటుపాడుచుండును
58	15	మానే	మానే
58	22	ఘుది	మది
59	8	కడబడే	తడబడే
–	35	చిలిపితినం	చిలిపితనం
63	4	లేవమంకించు	లేవనుంకించు
–	24	ప్రార్థిస్తున్నా	ప్రార్థిస్తున్నా
64	5	భాధలు	బాధలు

భూమికలు

రమేశ్ బాబు	:	కథానాయకుడు
శేఖర్	:	జమీందారుని కొడుకు
శంకరం	:	కూలీల మేస్త్రీ
రఘునాధరావు	:	జమీందారు
రామశాస్త్రి	:	కథానాయకుని తండ్రి
రంగిశర్మ	:	పైవేటుదారు
సరసయ్య	:	గ్రామరైతు
సుబ్బన్న	:	శాస్త్రిగారి పాలేరు
భిక్షుకుడు	:	
కుర్రవాడు	:	భిక్షుకుని అనుచరుడు
శోభ	:	మేస్త్రీ చెల్లెలు
రాజమ్మ	:	కథానాయకి
మంగమ్మ	:	కథానాయకి తల్లి

స్వతంత్రభేరి

ప్రథమాంకము

మొదటి రంగము

[భిక్షుకుడు తెరముందుభాగంలో పాట పాడుకుంటూ కుఱ్ఱవాని పట్టుకొని సితారు మీటుతూ పోవును.]

భిక్షుకుడు:- (గీతం)

బిచ్చమెయ్యండి బాబు బిచ్చమెయ్యండి
కూటికిలేక చచ్చిపోయే కర్మజీవుల కడుపులుమాడి
బిచ్చమెయ్యండీ బాబు బిచ్చమెయ్యండీ

కష్టముచేసిన కడుపులు నిండవు
కర్మజీవుల కండలుపిండే కాలములో మాకుండేదెటువు
బిచ్చమెయ్యండీ బాబు బిచ్చమెయ్యండి

కర్షకయోధులు కార్మికవీరులు
కదలివచ్చి మాకడుపులో చిచ్చునార్పండీ
బాబు బిచ్చమెయ్యండీ బాబు బిచ్చమెయ్యండీ

చచ్చిపోతున్నాం మేము చచ్చిపోతున్నాం
బిచ్చమెయ్యండీ బాబు బిచ్చమెయ్యండీ

పచ్చనిదేశం చిచ్చుతో మండె.
పచ్చనితోరణ మచ్చుగమారె
కాలమొచ్చిందీ బాబు
బిచ్చమెయ్యండీ బాబు బిచ్చమెయ్యండీ

రెండవ రంగము

(రఘురాధరావుగారు టేబిల్ ముందు కుర్చీపై కూర్చొని ఫైల్సు చూచు కొంటూంటారు; సిగరెట్టు నోట్లో ఉంది. ఖద్దరుటోపి టేబిల్ మీద ఉంది.)

రఘు:_ (మనలో) ఇవాళ కూడా రెండు రావా రావేమో. దొంగవెధవలు నెలకు రెండు కోట్లు నెలవస్తో ఏ పని చేస్తుంది. యిలాఉంటే యింక వ్యవహార మంతా తారుమారు కావలసిందే! (ఫాక్టరీ టేబిల్ మీద చూచి) ఆ! యివ్వాళ ఫ్యాక్టరీ మూతేస్తున్నాము! రాత్రే నాకు రాసిపంపారు కూలీలకోర్కెలని; ఆ శంకరంగాణ్ణి నేను పిలిపిస్తున్నాను. గంట అయితే పంపరు పోయాలు పోయి నట్టే! వీడు యింకా రావేమి? (బెల్ కొడుతూ యుండును.)

శంకరం:_ (ప్రవేశించి) నమస్కారం బాబు.

రఘు:_ ఏమోయ్! యింకా యింకా కోర్కెలు టేబిల్ మీద ఉన్నాయ్; నాకర్థం కావడంలేదు మీ కోర్కెలు.

శంక:_ ఏముంది, బాబు! పనివాళ్లు గింజ ఫ్యాక్టరీలో చేయిస్తూ కూలిచాలేటంత యిస్తే

రఘు:_ యిస్తే......? అంతతో అయిందా? మీకెంతయినా సరిపడదుగా? ఆశకు అంతుండాలోయ్! ఒకరు చెప్పేది విని యెగిరిపడకూడదు.

శంక:_ ఒకరు చెప్పేదేముంది బాబు! మాయిబ్బందులు మాకు తెలియవా!

రఘు:_ ఇంకేమన్నా ఉంటే యేకరువు పెట్టండి అదీ చూదాం!

శంక:_ బాబుగారూ! మేముకోరేవి బహుస్వల్పం. పదిహేనురోజులు జీతమువీూద అవుసరపడినపుడు శలవు. మొన్న చూడండి సుబ్బయ్యపనిచేస్తూ ఫ్యాక్టరీలోనే పడిపోయ్యాడు జబ్బుతో, అలాంటివారికి వైద్యసహాయం, ఒక నెలరోజులు జీతంమీూద శలవు!

రఘు_ ఆహా! హా! యింకా! యింకా!

శంక_ నిండుమాసాలతో ఉన్న గర్భిణీస్త్రీలకు రెండుమాసములు జీతంమీూద శలవు దయ చేయండని మా ముఖ్యంగా వారు చెప్పారు.

రఘు_ ఇంకా శలవిమ్మంటేయ్యా! గర్భిణిసంకు మూడుమాసాలు, పెండ్లికి పది మాసాలు. ఒక కారు, ఒక మేడ, ఒక బంగాళా, దానికి సీటిపసతులు, దాని చుట్టు యింకా యింకా యేమైన వసతులు యేర్పరచమంటారా? ......మీరు చేసేది కూలీపని అని తెలుసుకున్నారా? ఇదేం కలెక్టరుద్యోగమనుకున్నారా?

శంక_ అవును బాబుగారూ! యిందులో విపరీతమేముందంటారు? కూలివారు కావలసినవి వారి అవసర ఆరోగ్యములు. అందుకని మేము సక్రమంగా మాకు కావలసిన వసతులు తమతో మనవిచేసుకున్నాము. తమ దయమీూద ఆధారపడి వున్నాము కదా!

రఘు_ ఇది దయకాదోయ్! దౌర్జన్యమునకు దిగినట్లు కనుపించడంలేదా! మీరంతా ఏకమై యేం చేద్దామని, ఆ పప్పులు నాదగ్గర ఉడకవు.

శంక:- తమదయమీదనే ఆధారపడి ప్రార్థిస్తున్నాం. నెలరోజుల క్రిందట తమకు తెలుపుకున్నాం. ఇంతవరకు జవాబులేకుంటే ఈరోజు సమ్మె చేద్దామని నిర్ణయించాం.

రఘు:- సమ్మె! సమ్మె! ఏమిసమ్మె!! ఈరోగం ఉద్యోగాలు చేసేవాళ్ళదగ్గరనుంచి ఊళ్లు ఊడిచేవారివరకు వ్యాపించింది. ఈరోగానికి మందుకనుక్కో లేకపోయారు. నాకుమాత్రం ఆమందు తెలుసు. ఇదిగో మీరెవరు పనిచెయ్యక పోతేపోయారుగాని, ఫ్యాక్టరీ ఆవరణ ప్రాంతాలలో యెక్కడా కానుపించకూడదు. మర్యాదగా చెప్తే వినండి. లేక పోతే జైలుపాలు కావలసివస్తుంది.

శంక:- అయితే బాబుగారూ! తాము మా మనవి ఆలకించరన్నమాట. మా మీద దయ కలగడం లేదా? బాబూ! తమ ఫ్యాక్టరీలో చాలా కాలం నుంచో పనిచేస్తూ యీ రక్తాణువులలో ప్రతిరక్తబిందువును విడదీసి వినియోగించి మీకు భాగ్యం చేకూర్చిన యీకూలీ ప్రజానీకాన్ని కనికరం జాలి లేక నిరాకరించు కొంటున్నారా! దయ యుంచి మాఈ కోర్కెలు మన్నించండి.

రఘు:- ఓయ్! శంకరం! దీనివల్ల యెంత నష్టంవచ్చినా నేను మాత్రం ఈ పద్ధతుల కంగీకరించను. ఇదిగో! మనలో మాట; నీకు మాత్రం కొంత జీతం హెచ్చిస్తూ ఉంటా! వారిని యెట్లాగో సరిచూడు. కాదంటావని అనుకోను.

శంక:- బాబయ్యా! ఇది నాయొక్కడి అవసరం కాదు. ప్రతి కూలీ కష్టజీవి జీవనభృతి విషయంగాని నాయొక్కడి సౌఖ్యమును గూర్చిన తర్కంగాదు. మన్నించండి. నేను నా ఒక్కడి కోసం తోటి సోదరుల హితం పాడుచేయను. వారికి లేని సుఖం నాకు మాత్రం యేలకి? నాకు కావలసినదే వారికి కావలసి యుండగా నాకు ప్రసాదించ దలచిన దాము పేదలందరికీ సాయంచేస్తే ప్రతి పేదజీవి ఆనందించుతాడు.

రఘు:- శ్రుతిమించి రాగాన పడుతోంది! ఒక్క మాట ఆలోచించుకో! నీ శ్రేయస్సు కోరి చెబుతున్నా. ఫ్యాక్టరీ బంద్ చేశానా నష్టపడి యుండవలసినదే! పేద ముండావాళ్లు బ్రతికి పోతారనే ఫ్యాక్టరీ నడుపుతున్నా. లేకుంటే నాకెందుకీ దౌర్భాగ్యప్పని.

శంక:- బాబుగారూ? లక్ష చెప్పండి. మహాత్ములు అంగీకరిస్తారా తాళాలు యిలా ఇవ్వండి. లేక పోతే యింక మీయిష్టం. కూలీలు మాత్రం పనిలోకి రామని పట్టు బట్టేరు. సమ్మెమాత్రం సాగుతుంది. మీద మీయిష్టం.

రఘు:- ఇష్టాలకన్నా కష్టాలు ముందు మీరు అనుభవించ వలసిఉంది. మర్యాదగా నా మాట మీద ఆధారపడి ఉండండి. ఇంకా రాబడి జాస్తి అయితే యేమైనా ఆలోచించి యే నలుగురికో కూలీ జాస్తి యిస్తా! లేక పోతే యింకకొత్త కూలీలను చూచుకుంటా.

రంగశర్మ:- (ప్రవేశం) నమస్కారాలు - రఘునాధరావుగారూ!

రఘు:- ఏమండీ! రంగశర్మగారూ! మంచి సమయానికే వచ్చారు. నేనే కబురంపుదామనుకొంటున్నా!

రంగ:- నాకూ! తెలిసింది. మార్కెట్ నుండి వస్తూఉంటే ఫ్యాక్టరీ కూలీలు సమ్మె చేస్తున్నారని, విచారించి వెళ్దామని వచ్చా......ఏమోయ్! శంకరం! బాబుగారు చెప్పినట్లు వినండి. మీకు వారు గావాలిగాని పలువురు పలుమాటలు చెప్తారు. లాభమేముంది చెప్పండి. వారు ఇవ్వాల్సి మీరు తినాలి.

శంక:- మేము కష్టంచేస్తూఉంటే యిస్తున్నారు. అయిచ్చేదైనా సరిపడేలా దయచేయమనే మామనవి. అపైన మానవ సామాన్యమైన కష్టసమయాల్లో శెలవు దయచేయమనేగా కోరింది!

రఘు:- ఇంక ఆపవోయ్! విన్నారా రంగశర్మగారూ! కూలీ జాస్తిగాయివ్వాలట, శెలవలు కావాలట వీరికి – ఇవి ఉద్యోగాలండి. నెత్తిన రూపాయిపెడితే టోలి చెయ్యాని వెధవలందరికి పావలా పెట్టేలు 'వస్తుంది' బడాయిజాస్తి. పని చెయ్యమని బింకాలు; ఏమి యేడుస్తారో పనిచెయ్యక పస్తులుంటారా? నేనూ చూస్తా వీరి నిజాయితి!

శంక:- బాబుగారూ! క్షమించండి. మేము కోరింది తీరని కోర్కెలుగాదు, నిజాయితీని దూషించకండి. ఈరోజవరకు మీవాళ్లు నూటికి తొంభైతొమ్మిదిమంది మాటకు కట్టుబడి జీవించేవారే!

రంగ:- బాబుగారు పరమ ధార్మికులు. వారు మీకండగను యీ మాత్రం పనిచూపబట్టే ఇంతమాత్రంగానైనా జీవిస్తూఉన్నారు. వారు కవాటం బంద్ అంటే మీ పొట్టలలో ఏముంటుందో చెప్పండి. అపైనవారు వేరే కూలీలను పెట్టి పని చేయించుకోకుండా అతంతేమిటి ఫ్యాక్టరీముందు. అలా జరిగించడం చాలా అన్యాయమంటాను. ఏమైనాసరే బాబుగారు చెప్పినట్లు నడవడం మంచిదంటాను. తరువాత మీరే కష్టాలు పడతారు. పెద్దవారితో వ్యవహారం.

శంక:- మా కష్టములు చెప్పకొని కష్టమునకు తగిన కూలీ నిమ్మనడం పెద్దనేరమా మీరు? మాట్లాడే భావాలేమిటో నాకు సరిగా అర్థంగావడం లేదు బాబు.

రఘు:- పదిరోజులు పస్తుంటేగాని అంతు పట్టదులేండి. ఇంక దయచేయండి. నేను వచ్చి కొత్త కూలీలతో పని సాగిస్తాను. మీరావైపైనా కనుపించకండి. యింక పో!

శంక:- అయితే వెళ్ళమంటారా? సమ్మెకు సమ్మతించారన్నమాట. ఆ క్రొత్తకూలీలు మాత్రం కూలీచాలకుండా పనిచేస్తారా? వారుమాత్రం పేదలుకారు? వారికి మాత్రం ఆరోగ్యఅవసరములుండవా? ఇంతకుపూర్వం వీరుమాత్రం క్రొత్తకూలీలు కారా? బాబుగారూ యెందుకింతవ్యవహారం? దయయుంచి మేమడిగినవానిని మాకు దయచేయండి. పని మొదలు పెడతాము.

రంగ:- ఇందుకువారు యేమాత్రం ఒప్పుకోరు. వారుచెప్పేదానికి మీరే ఒప్పుకోని తీరాలి. ఇందుకు భిన్నంగా వారు నడుచుకోరు.

శంక:- అయితే సమ్మె తప్పదన్నమాట,........ (పోవును)

రంగ:- ఏమండీ వీడు వాండ్ల పెద్దన్న పాట బాగానే ఉంది. ఈ మధ్య మన రామశాస్త్రి కుమారుడు వీడితో మాట్లాడుతున్నాడు. ఈ విషయమై యెంచదు కదా?

రఘు:- రమేశ్! నాడు నా విషయాలలో యెప్పుడు జోక్యం కలుగజేసుకోడు. వాడికి వీడికి పొత్తెక్కడ కలుస్తుంది. చిన్నప్పటి సహవాసముంటే ఉండొచ్చు.

రంగ:- కాదండోయ్! రఘునాథరావుగారూ! ఆయన ఈమధ్య ధనికులను తూర్పారబడుతూ పత్రికల నిండా వ్రాస్తున్నాడు. ఏదో మన శాస్త్రిగారి కొడుకు కదా అని చూస్తూ ఉంటే మితిమించిపోతూంది. అందరిని అవహేళన చేస్తూ మాట్లాడుతుంటాడు. అందువలన అనుమానించాల్సి వస్తోంది. లేకుంటే మా శాస్త్రి కొడుకు పైన నాకేం కోపం?

రఘు:- ఆ! అదేమి మాటల్లేండి. అయినా వాడిపై ఓ కన్నుంచుదాం. ఔను, ఈ శంకరంగాడికి యిన్ని తెలితేటలు యెక్కడివాయని యోచిస్తున్నా! కొద్దిగా రమేశ్ చెయ్యి తగిలిందేమో?

రంగ:- తగిలి ఉండవచ్చునని నే తలుస్తా. అయినా మీరు చెప్పినట్లు రామశాస్త్రిని హెచ్చరిస్తాలెండి.

రఘు:- హెచ్చరించండి మందలిస్తాడు పిల్లవాణ్ణి.

రంగ:- వీరితో చచ్చేకన్నా మీరన్నట్లు కొత్త కూలీలతో యీరోజే పని ప్రారంభించండి. వీళ్ళే దిగొస్తారు. వీరి వారి పొట్టలో అసలు కూలే తగ్గిపోతుంది.

రఘు:- ఫ్యాక్టరీ పట్నానికి దూరంగా ఉంటే వచ్చే కూలీలు మాత్రం రాకన్నా. ఆపైన పని సాగదా?

రంగ:- ఏమండీ సాగక! మీకు తెలియందేముంది. నాలుగు లాఠీలు విసిరితే సరి. పని సాగుతుంది.

రఘు:- అలా అయితే పోదాం రండి. (ఇద్దరు వెడతారు. తెరపడుతుంది)

మూడవ రంగము

(రామశాస్త్రిగారి యిల్లు-రామశాస్త్రి వేదపారాయణం చేస్తుంటాడు)
తెర లేచును-

శ్లో॥ ముచ్యతే లోహనిగళై ర్బద్ధః కాష్ఠమయై స్తథా
అహంకార నిబద్ధస్తు నకదాచి ద్విముచ్యతే.

రంగ:- (ప్రవేశం) నమస్కారాలు శాస్త్రిగారూ!

రామ:- నమస్కారం శెట్టిగారూ! దయచేసి కూర్చోండి.

రంగ:- ఏమండీ! వేదం పారాయణం చేస్తున్నారా? (కూర్చుండును)

రామ:- ఏమిటోలేండి పెద్దముండావాణ్ణి, కాలం వెళ్ళతీయొద్దు?

రంగ:— మనవూరు మారిపోయిందండి! మన ముందుగానే మన కెదురుతిరిగే వాళ్లు జాస్తి అయ్యారు.

రామ:— మనముండగానే మనవూళ్లో యెదురునడిచేవాండ్లా; అలా యెప్పుడూ జరగదు. జరగడానికి వీలులేదు.

రంగ:— ఆమాట నాకు తెలుసు. కాని... యిప్పటి కుర్రకుంటలు మన కెదురుతిరిగే పరిస్థితులలో మారిపోయారు. ఇప్పుడు రఘునాథరావుగారి దగ్గరనుండే యిటు పోతూ చూచి పోదామని వచ్చా.

రామ:— ఏమిటి విశేషాలు?

రంగ:— ఏముంది రఘునాథరావుగారి పని అటుయిటుగావుంది. ఇవ్వాళ్లనుండి ఫ్యాక్టరీ మూత, అందులో పడి ఆయన హడావిడిగా ఉన్నాడు.

రామ:— ఎందుకు ఫ్యాక్టరీమూత, వాళ్ళ అబ్బాయికి యేమైనశుభకార్యం మొదలెట్టాడా ఏమిటి?

రంగ:— శుభకార్యాలు కాదు, చట్టుబండలు కాదు, కూలీలు సమ్మె మొదలెట్టారు.

రామ:— రఘునాథరావుగారి మీదే పంతం, ఓరివెధవలు ఓరి పిచ్చిదుంపతెగ, పెద్దపులితో చెలగాట మాడుతున్నారా? వాళ్ళకంతధైర్య మెందుకొచ్చిందంట?

రంగ:— వచ్చే దేముంది. వాళ్లు కూలీలు పెంచమని, అవసరములకు కొద్దిపాటి శలవు కావాలని!

రామ:— అందుకాయ నేమన్నారు. కాదనే ఘటం గాదే?

రంగ:— చూస్తూ! చూస్తూ! ఎలా కడుపు పెడతాడయ్యా వృథాగా. అందులో యొకరిద్దరికి గాదు, అందరికీ నట___

రామ:— ఆ! అందుకే ఆయన కాదన్నాడు. నాకు బాగా అర్థమయింది వారితత్వం.

రంగ:— అదేకాదు. ఒకరవ్వ మనవాడి మీద కన్నుపడింది ఆయనకు.

రామ:— ఎవరిమీద! మా వాడి మీదనా?

రంగ:— ఔను.

రామ:— నిజమే! మంచిచలాక అయినవాడు. అందుకే వాడిమీద కన్నుపడింది. ఏమైనా ఉద్యోగముందా ఏమిటి! మా వాడిని కాబట్టి అట్టే నామంచినే పడకుతుంటావ్

రంగ:— తగలబడినట్లే ఉంది. నీఆలోచన. అదికాదయ్యా వ్యవహారం యెదురు తిరిగింది. మనవాడే ఆసమ్మెకు మూలకారణమని తలంచుచున్నాడు. ఈమధ్య రమేష్ ఆకూలీలమేస్త్రీ శంకరంతో మాట్లాడుతున్నాడట.

రామ:— ఓరివెధవ! నీకెందు కొచ్చిందిరా ఆవెధవలతోటి.

రంగ:— అందునుగురించి మనలో మాటగా అబ్బాయిని మందలించమని చెప్పాడు.

రామ:— అంతకన్నానా! తప్పకుండా కూకలేస్తా! ఆవైపు కూడా పోకుండా చూస్తా

రంగ:— మనకుండే పలుకుబడికి, మనగౌరవాలకు యేమాత్రం అబ్బాయిని వ్యతిరేకంగా నడువనివ్వకు. జాగ్రత్తగా ఉంటేనే యీకాలంలో యింత సంపాదించుకోనేది,

రామ:- నిజమే శర్మగారూ! పిల్లకాకికేం తెలుసు ఉండేలు దెబ్బ సంగతి! సరే రఘునాథరావుగారిని జిల్లా కాంగ్రెస్ ప్రసిడెంటుగా చేసేరటగా?

రంగ:- ఆ చేసేరు. మన వూరి కాంగ్రెస్ ప్రసిడెంటుగా నిన్ను చెయ్యాలనుకున్నాడు.

రామ:- నువ్వేనా మన కాంగ్రెస్ కార్యదర్శివి.

రంగ:- ఆ! నేను గాక యింకెవరుంటారు. చెప్పండి. ఊళ్లో వెధవలంతకు అక్షరజ్ఞానమంతు పట్టని వాళ్లేగా!

రామ:- వీళ్ళకు తోడు అక్షరజ్ఞాన మొకటేనా! మనల్ని బ్రతుకనియ్యాలనే! దొంగ ముండా కొడుకులు, పెద్దా లేదు చిన్నా లేదు.

రంగ:- సరేగాని! శాస్త్రిగారూ! మీ మక్తాదారుడు పోయినదఫా యెల్లాత నమ్మేపటగా ?

రామ:- అతగాడికి తోక లోపలికి పీకుతోంది. పోయినదఫా మక్తాలప్పగించే గునుసు పడ్డాడు. వెధవ.

రంగ:- ఈసంవత్సరం అసలు పండలేదు భూములు. మీకెలా మక్తాలు యిచ్చుకొంటాడో! మీరుమాత్రం చిల్లిగవ్వ తగ్గనియ్యకండి. భూము లంతే అలుసై పోతుంది.

రామ:- మక్తా తగ్గనివ్వడమే. కాసీతగ్గినా కటకట పత్తడమే. — కాకపోతే వాడి పెండ్లాం మెళ్లో నగదు అంగడికెట్టమంటాను. నాకేం చెవులు తప్పగుట్టలేదు శర్మగారూ!

రంగ:- సరసయ్య పలసల అనగానే పోనీలే అంటావేమోనని చెప్తున్నా.

రామ:- వాడి పలసలలు బలబలలు నాదగ్గర సాగవు. జాస్తి పండితే నాకేమైనా నీకిస్తాడా! ఎవడి కష్టసుఖాలు వారివి. దమ్మిడీలతో కక్కించను. లేకపోతే భూమి యింకొకళ్ళకు యిచ్చేసంటూ వ్యాజ్యమేస్తా!

రంగ:- మంచి మాటన్నారు. ఇంక నెళ్ళివస్తా. మీరుమాత్రం మనవాడ్ని మందలించండి.

(వెళ్లును)

రామ:- (మరల పుస్తకం విప్పి కళ్ళజోడు తగిలించుకొంటూ ఉండును ఇంతలో సుబ్బన్న ప్రవేశం.)

సుబ్బన్న:- దండాలు బాబయ్యా!

రామ:- ఏరా సుబ్బన్నా! పోయిన పనేమైంది?

సుబ్బన్న:- [illegible]న్నాడు బాబూ! [illegible]స్వామి యెల్లుండి సిరెట్టు కుంటుంటాడు.

రామ:- విన్నారా [illegible]! వీడిఎద్దు ఏట్లోగలువ. అమావాస్యపోయి ఆరు రోజులైనా మక్తాలు యివ్వకుండా మీన మేషాలు లెక్కపెడుతున్నాడు. మొండి ముండా కొడుకు.

సుబ్బన్న:- బాబయ్యా! రేపూనే ఉంటాడు. కొందరు రైతుల్ని పిలిచివచ్చాడ. రావమ్మగారి సుబ్బయ్య వస్తానన్నాడు. రంగమ్మగారి వెంకయ్య పొలంపోయాడట. యీయిద్దరిగా అంపరూ తెరండి,

రామ:- నీవు కూడా లేకుండా పోకపోయావు. దొంగవెధవ. యెంతసేపటికి అబద్ధం చెప్పడం తప్పితే యేముంది. ఏదీ నరసయ్య యింకా రాలేదు?

సుబ్బన్న:- (మనసులో) ఉన్న నాలాంటి వాళ్ళం ఏమన్నా సరిపోతాది. లేని నా పొట్టకొట్టి యెన్నంటుందో చూడు. నాకొండె (ప్రకాశంగా) అవును బాబయ్యా మీరు ఉండబట్టి కనపడ్డా, లేకపోతే పోయుండేవాడ్నే.

రామ:- ఎక్కడికిరా దొంగ వెధవా ?

సుబ్బన్న:- మన తోటలోకి కదండి!

రామ:- ఏట్లోకి వెళ్తానంటావేమో సనితి!

సుబ్బన్న:- మీరే కదండి యేట్లోకి పోయేని పొగుడ్నే.

రామ:- ఏడ్చావుగాని బయట చెప్పుల మోత అవుతూంది. అటు చూడు.

సుబ్బన్న:- నర్సమామ లాగుందిలేండి బాబయ్యా!

నరసయ్య:- (ప్రవేశం) దణ్ణాలు బాబయ్యా! నే నేవద్దామనుకుంటేమని సోవచ్చి బాబూగారు పిలవమన్నా రన్నాడు.

రామ:- ఏం, బాగున్నావా? పదిహేను రోజులక్రింద కనుపడ్డావ్. మరి కంట్లో చుక్కయిపోయావ్

నరస:- ఏముందిబాబు. ఉన్న ఊలవిత్తుకూడా అపను. ఈ అపనున దైవకు తీరుబడి ఉండదుగా!

సుబ్బన్న:- అవును! నర్సమామ చుక్కబొడిచిన యాలకా ఉత్త సంపేల బువ్వతే గడే వచ్చేది. బాంబలకేం చెబుదాం సేద్యంపంగతి. వారు మా రాజులు.

రామ:- ఏడ్చావులే నువ్వు సేద్యం. బహుసేద్యం చేసేవాడికన్నా చెల్లదు. అబ్బాయి దొడ్లో ఉన్నాడేమో చూడు.

సుబ్బన్న:- చిన్నప్పటినుంచి మీదగ్గర పనిచేసి యేడవడం. ఇంకేం వచ్చినత్తనిలేండి సేద్యం. (వెళ్ళును)

రామ.- ఏమోయ్ నరసయ్యా! అమావాస్య పోయి అనునాళ్లు అయినా మక్తా చెల్లించ వలుచుకోలేదా?

నరస:- అదేందిబాబు! అలాగంటారు. ఇద్దామని ప్రయత్నం చేస్తున్నా. తమకు తెలియందేముంది. వరదకు పంటలు పండకపోయి నానాగడ్డి కరుస్తున్నా డబ్బుకు.

రామ:- నీకు డబ్బు చిక్కలేదని నాకు మక్తా యివ్వదల్చుకో లేదన్నమాట. ఇంత కాలం జరిగితే లాభంలేదోయ్ నరసయ్యా!

నరస:- బాబు యివ్వక తప్పుతుందా. మాట నిలబెట్టుకోవాలిగదా అనుకున్నగానికి వారంరోజులు అటుయిటుగా ఇస్తానండి.

రామ:- నరసయ్యా! డబ్బు కొక్కరోజు గడిచిన నామనసూరుకోదు. అనుకున్న ప్రకారం జరిగితేనే నామనసుకు శాంతి. పోయిన సంవత్సరమే కాదన్నా, కాని కాళ్లమీద పడ్డావని, పెద్దకుటుంబానికి చెందినవాడవని యింతమాత్రం ఆల

స్యము చేసినా ఓర్చుకుంటూ నీ చేయిసున్నా; ఇలా అయితేమాత్రం నాభూమి నాకు ఒప్పజెప్పెయ్యటం బాగుంటుంద. ఇంక నీకునాకు తూగదు.

నరస:- అదేంది బాబయ్యా! అలాగంటె ఈనీడ వాణ్ణి యేంచేసినట్టు. తమడబ్బు తమకు ముద్దరసుద్దిగా చెల్లిస్తున్నాగా! ఈసంవత్సరమైన వేసిన విత్తు వరదకుపోయి సముద్రం పాలయిందికాబట్టి యింత ఆలస్యమైంది. లేకుంటే యెప్పుడైన తమతో చెప్పిన మాటకు యెదురైందంటూరా?

సుబ్బన్న:- బాబుగారూ! చిన్నయ్య నొడ్లో లేడండి. ఊళ్లోకెళ్లినట్లుగా అప్పన్న సెప్పాడు.

రామ:- అటునైపైనా వెళ్లి ఇలా పిల్చుకురా! పీడితో విసిగెత్తి పోతూంది. ఇల్లువాకిలి పట్టేలా ఉండలేదు పిడికి.

సుబ్బన్న:- చిన్నబాబు యెక్కడుంటాడు బాబయ్యా!

రామ:- ఎక్కడున్నాడని చెప్పేదిరా నెధవ. వెతికి పిలుచుకరా!

సుబ్బన్న:- చిత్తం బాబయ్యా! (వెళ్లును)

రాము:- ఏమోయ్ నరసయ్యా! యిప్పుడైనా తెచ్చావా పైకం

నరస:- ఉన్నట్లు పిలుసుంటే నిల్చున్నపళంగా వచ్చామంటె వచ్చే సోమవారం____

రాము:- వాయిదాలు వేస్తున్నావ్. యిదేంవ్యాజ్యంకాదు. నాకు రావలసిన మక్తా గుత్త ముద్దర సుద్దగా కట్టివెయ్యి __ఆపైన__

నరస:- గుత్తికట్టినాకూడా ఆపైనంటున్నారా! సమయించండి. మీదాసుణ్ణి. కాళ్ళ బడి బ్రతిమాలుకుంటాను. ఈసంవత్సరమే ఆ వేనుకు పెంటకూడా కట్టుకొన్నా.

రాము:- పెంట కట్టుకుంటె నాకేమిటోయ్; నాకు సమయమున కివడు పైకంసద్దితే నానికిస్తా.

నరస:- అంతా తమ దయేనండి. బాబయ్యా! తప్పకుండా సర్దుతానండి. తాము కరుణించాలి.

రాము:- మాటలు నేర్చేరోయ్. ఇంకేముంది. ఇన్నాచ్చే రోజుల్లు లబోలు, దిబోలు కొంచం అలుసైన భూమిదారుడైతే వాడిని నానాతిప్పలుపెట్టి వాడిభూమినే మింగేందానికి మూసారు మీ నైతులు.

నరస:- నిజమైనరైతులు మీరన్నంత దుర్మార్గుడు కాడండి బాబు. కాని వాళ్లూఉన్నారులేండి

రాము:- నరసయ్యా! మాటలకు మామిడికాయలు రాలవ్సుమా! మక్తా ముద్దరసుద్దిగా అనుకున్న రోజుకొకరోజు ముందుగా యిచ్చేవాడే మనభూమి కౌలుపట్టాలి.

నరస:- ఔనులేండి బాబయ్యా! ఈసంవత్సరమంటె భూములు పండక గాని, ప్రతి సంవత్సరం అనుకున్న కాలంలో చెల్లించాగదండి. అయిదురోజులలో మక్తా యిచ్చుకొంటూ.

రాము:- అయిదురోజులా! అయిదు ఘడియలు జరుగ కూడదు. ఇప్పుడు తెచ్చిస్తావా సరేఉంది. లేకుంటే భూమిని స్వాధీనం చేసుకుంటూ రేపేనీమీద దావావేస్తా

నరస:- ఏమిటిబాబయ్యా! దావా! మీతండ్రులకాలంనుంచి మాట తిరక్కుండా మీవెమ్మ

సేవించిన మమ్మల్ని అలో లక్ష్మణా యనిపిస్తే యేం బాగుంటుంది. రెండో మగ దిక్కు లేని సంసారమై యిలా బాధ పడుతున్నా.

రాము;— నా గురించి బాధపడటం లేదు కదా. నా భూమిని గురించి నానడుం నుట్టూ తిరుగుతున్నావు. బుద్ధితో మక్తా యిచ్చి ప్రక్కకు తప్పుకో (రమేశ్-సుబ్బన్న ప్రవేశం)

రమేశ్ :- ఏమిటి నాన్నా! అలా గొడవ పడుతున్నారు?

రాము;— ఏ మొంది వీరికి భూములిచ్చి మక్తాలు తీసుకోకుండా ఉండాలి. అంతేగా?

నరస;- అదికాదు బాబు కొద్ది అలస్యంగా మక్తా యిమ్ము కొంటానంటూంటే బాబు గారు కోపడుతున్నారు.

రమేశ్ ;- ఏమి నాన్నా! ఏం మునిగి పోయింది, వారం రోజులలో యిస్తా కొంటా నంటూంటే?

రాము;- నీకేం తెలుసునోయ్! ఇంట్లో గొడవలు- అప్పులవాళ్లు నన్ను పీకుతుంటే.

రమేశ్ :- ఔను నాన్నా! ఈ సంవత్సరం వరదకు పోయే. ఏనో సర్దిపుచ్చి మాయిస్తా నంటూండె.

రాము:- గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించి నట్టున్నది నీ తీర్పు. వాళ్ల సంగడంతో మనకేం పనిరా. మనమక్తా మనకు చెల్లించాలి గాని, నరసయ్యా! ఆపన్నులు నాదగ్గరుడకవు. త్వరలో పైకం యివ్వాలి.

భిక్షుకుడు;- (తెరలో పాట) గీతం

ధర్మమెయ్యండి! మాకు ధర్మమెయ్యండి
ఆకలితోటి యలమటించె
అన్నార్తులను ఆదరించండి బాబు ధర్మమెయ్యండి;
సాధులపిల్చి , బీదలచేసె
క్షామ దేవత సన్నుతజేసె
స్వల్ప జీవులకు
సహనము చూపండి బాబు ధర్మమెయ్యండి

రాము;-ఒరే సుబ్బన్నా! చూస్తూ బడితెలాగా నుంచున్నావా? ఆ దొంగముండా కొడుకును బయటకు నెట్టిరా! అన్నమట—ధర్మమట—బహు ధర్మవేత్త!

సుబ్బన్న;-(నిలచియేయుండును)

రాము;-ఏరా! దున్నపోతూ పోయి వాడ్ని పంపిరారా!

సుబ్బన్న;-ఎక్కడ బాబూ దున్నపోతు.

రాము;-నీవేరా దున్నా! పోయి ఆ దొంగముండాకొడుకును నెట్టిరా!

సుబ్బన్న;-చిత్తం బాబయ్యా-(మనసులో) ఈ నాయాలు చస్తే పుట్టడురా! (పోబోవును)

రమేశ్ ;- సుబ్బన్నా! ఇదిగో యీడబ్బులు ఇచ్చిపంపు (జేబులోనుండి తీసియిచ్చును)

(సుబ్బన్న వెళ్లును)

నాన్నా! ఈసారికి నరసయ్యకు వ్యవధి యివ్వు నీకు తెలియం చేస్తుంది నీవం

టుంటే ఏమి మాట్లాడలేక ఉన్నాడు. నరసయ్యా! అలాగే వారంరోజులలో తెచ్చి నాన్నగారికి యిచ్చి రశీదుపుచ్చుకో!

నరస:- చిత్తంబాబుగారూ! అట్టాగేచేస్తానండి.

రామ:- వీడు పానకంలో పుడకలాగు నీకడ్డుపడ్డాడు. ఇంక త్వరగా తెచ్చి కట్టివెళ్లు.

సుబ్బన్న:- (ప్రవేశం) పానకం ఎప్పుడు బాబు?

రామ:- ఓరి తిండిబోతు వెధవా! పానకం వడపప్పుమ్రింగుదామని, ఇం కేంపనుంది. పోయి చెట్లకు నీరు పొయ్యవోయ్ పెదమ్మా!

నరస.- బాబయ్యా! ఇంక శలవిప్పించండి. (తెరలో కల కలము బయలుదేరును)

రామ:- సరేవెళ్లు, నేచెప్పినది గుర్తుంచుకో.

రమేశ్:- ఏమిటో గోలగాఉంది చూచిరా సుబ్బన్నా!

నరస:- వస్తాబాబయ్యా. (నరసయ్య - సుబ్బన్నా వెళ్లుదురు)

రమేశ్:- ఏమిటి నాన్నా! అలాకోపడతారా! వారు మనరైతులుగదా?

రామ:- వారికి సందిస్తే మనసర్వస్వం వారిపరమైపోతుంది. ఇప్పుడు రైతులో న్యాయ మెక్కడుందిరా?

రమేశ్:- వారిలో న్యాయం లేకపోతే యింకెవరిలో ఉందినాన్నా న్యాయం.

రామ:- అనుకున్నావు. పిచ్చిసన్యాసి. వారు కొద్దిపాటి భూమికలవారికి అప్పులు ఇచ్చి మక్తాకుతీసికొని ఆభూకామందులనోట మట్టికొట్టి చంపుతారు. మొన్నపక్కింటి రామభొట్లుగారి భూమి, వెంకయ్య, అంకులు ప్రన్నయ్య మింగలేదూ ?

రమేశ్:- ఇలాజరుగుతూంటే పేదలందరూ ఐక్యమయ్యారంటే ఈపెద్దలందరు మసి అవుతారు

రామ:- ఒరే అబ్బాయి! ఇలాంటి వ్యవహారం యెప్పుడు జరగదు వీళ్లను ఏకాడికి వేపుక తింటుండేవారి మాటేవింటారు యీజాతి

రమేశ్:- మన నరసయ్య! అలాంటివాడు కాడు నాన్నా! వారికి వేరే మగదిక్కులేదు అందువల్ల యిబ్బంది సబ్బందులు మీరు గమనించాలి

రామ:- ఏరా నీవు వాళ్ల ప్లీడరులాగున్నావు సరే! అన్నానికి వేళయింది లేచిరా?

(వెడతారు — తెరపడును)

నాల్గవ రంగం

(శంకరం ఇల్లు. శోభ తలకు కట్టుకట్టుకొనిమంచమీద పండుకొని యుండును. కాఫీత్రాగిస్తూ శంకరం ఉండును.)

శంక:- ఎలాఉంది తల్లీ! నీవెందు కొచ్చావమ్మా ఇప్పుడిక్కడికి?

శోభ:- ఏం! ఘరవాలేదు అన్నయ్యా! కొద్దదెబ్బేగా

శంక:- లాటీచార్జి జరిగేప్పుడలా రావచ్చా!

శోభ:- నీవు ఇంతవంకు అన్నానికి రాలేదని వచ్చా అన్నయ్యా!

శంక:- ఆపశువులు నిన్ను చూడకుండానే కొట్టిపోయారు. నూరానుండి ప్రకాశించవ కూడదమ్మ తల్లి.

శోభ:- మరేం ఫరవాలేదు అన్నయ్యా! భగవంతు డున్నాడు.

శంక:- ఎంత పిచ్చిదానవమ్మా! భగవంతుడుంటే యిలా జరుగుతుందంటావా? ప్రజల మీద ఆధారపడిన పెద్దలు ప్రజలనే నాశనం చెయ్య తలపెడతారా?

శోభ:- ఎవరో నూటికి కోటికి ఒకరుంటారు ఇలాంటివారు

శంక:- అలా అనకు తల్లీ! నూటికి కోటికి ఒక నిజాయితీపరుడుంటారు. అందరు స్వార్థపరులే పేరుకు ప్రజల పార్టీయని కొందరు స్వార్థత్యాగులమని కొందరు కబుర్లు చెప్పి మోసంచేసి ఓట్లు సంపాదించుకొని ఆ పైన పేదల నెత్తికెక్కి స్వార్థం చేస్తున్నారు అలాగే పేదలు చేసి పెడుతూంటే పెద్దమనుషులు గట్టుదొంగ యీ పెద్దలు పేదలను నాశనం చేస్తున్నారు.

శోభ:- అదీ నిజమేనన్నయ్యా! ఇంతకు అక్కడ ఎలా ఉందో!

శంక:- అదే తెలియలేదు తల్లీ వెళ్ళిరావాలని ఉంది నిన్ను వదలి.........

శోభ:- మరేంఫరవాలేదు అన్నయ్యా! వెళ్ళిరా! పెద్దలందరి శ్రేయస్సు కావాలి కదా!

శంక:- ఈకాసిని కాఫీత్రాగి కొద్దిగా విశ్రాంతి తీసుకొంటూండు నేను మరల ఫ్యాక్టరీ దగ్గరకువెళ్ళి పరిస్థితి యెలాఉందో చూచివస్తా (వెళ్లును)

రమేశ్:- (ప్రవేశం) శంకరం! శంకరం!

శోభ:- (లేవబోతూ) ఇప్పుడే మరల ఫ్యాక్టరీకి వెళ్ళాడు బాబు.

రమేశ్:- లేవబోకమ్మా! నీకు దెబ్బతగిలిందని సుబ్బన్న చెప్పాడు ఎలా ఉంది? గట్టిదెబ్బ కాదుగదా?

శోభ:- కాదుబాబు అన్నయ్యకొరకు వచ్చాను. ఆయనున్నాడే ఒకపంతులు ఆయన చూపించి కొట్టించాడు

రమేశ్:- ఔనమ్మా! ఆ ప్రవేటువెధవ రంగశర్మ కక్కుర్తికి ఆశించి జీతం చేశాడు వాడే యింతపని చేస్తుంది.

శోభ:- రమేశ్ బాబుగారూ! ఈపాడావిడిలో అన్నయ్యకు యేంప్రమాదం జరుగుతుందో!

ర శ్:- ఏం ఫరవాలేదుతల్లీ! అక్కడ చాలావరకు సద్దుమణిగింది. ఈపాటికి శంకరం గూడా తిరిగి వస్తూనే ఉంటాడు. ఇంతవరకు యోచిస్తూనే ఉన్నారు అంతలో శేఖర్ వచ్చాడు.

శోభ:- శేఖర్ ఎవరు?

రమేశ్:- శేఖర్ రఘునాధరావుగారికుమారుడు ఆయన వచ్చి పోలీసులను యింటికి పంపాడు.

శోభ:- శేఖర్ బాబు హృదయమంత మంచిదా? అప్పుడు వారి నాన్నగారులేరు?

రమేశ్:- వారి నాన్నగారు రంగశర్మగారిని ఉంచి యింటికెళ్లేరు. పట్నంనుండి నేరుగా రైలుదిగి ఫ్యాక్టరీకే వచ్చాడు శేఖర్.

శోభ:- అలాంటి వారికి పరోపకార హృదయం కల్గిన పుత్రుడొకడున్నాడని యివాళ వింటున్నా!

రమేశ్:- ఔను. అతనుచాలా మంచిహృదయం కలిగినవాడే. శేఖరును చూడగానే తోకముడిచి తప్పుకున్నాడు రంగశర్మ.

శోభ:- బాబూ! ఆరంగశర్మ పెత్తనం దేనికి?

రమేశ్:- వాడు దొంగముండాకొడుకు. వాళ్ళమీద వీళ్ళమీద చాడీలుచెప్పి పెద్ద వాగిచేతి ఎంగిలి మెతుకులుతింటూ విలాసాలు దుర్వేరకం.

శోభ:- ఇంకా అన్నయ్య రాలేదే? ఏమిజరుగుతూందో? ఏదో గోలగాకూడా ఉంది;

రమేశ్:- ఏమీలేదు తల్లీ! మనవారి విజయసూచకం! విజయధ్వనులతో కూడిన ఊరే గింపు సాగుంది. అదిగో! గీతము కూడా పాడుతున్నారు విను.

(తెరలోకూలీలకు జై..................)

గీతం:-

పదండిరా ముందుకు మీరుపదండిరా
బీదప్రజలకు బాధలుతీరే బాటను మీరు
పదండిరా ముందుకుమీరు పదండిరా
స్వతంత్రభేరి మ్రోగింపుచునూ ॥పదండి॥

ఎదిర్చి గెలువగ
ఏకబాటను
స్వతంత్రదీక్షతో
స్వచ్ఛ రక్తమును
చిందింపుచు ॥పదండి॥
స్వతంత్రభేరి మ్రోగింపుచును ॥పదండి॥
విజయము పొందే దీక్షతోటి
వజ్రహృదయులై వక్షస్థలములకైనను
విజయముపొందే వరకుమీరు ॥పదండి॥
స్వతంత్ర భేరి మ్రోగింపుచును ॥పదండి॥
ప్రభుత్వమైన
ప్రభువులు అయినను
పేదలందరికి చాలగాలి!
పదండిరా! ముందుకు మీరు పదండిరా!
స్వతంత్రభేరి మ్రోగింపుచును పదండిరా! పదండిరా!! పదండిరా!!!

శోభ:- అన్నయ్య కూడా ఉన్నట్టున్నాడు.

రమేశ్:- ఔను చెల్లమ్మా! అంతా గూడెం చేరుకున్నారు. శంకరం వస్తూఉంటాడు.

శోభ:- బాబుగారూ! శేఖర్ బాబు యిన్నాళ్ళు ఎక్కడున్నాడు?

రమేశ్:- శేఖర్ ఇన్నాళ్లు పట్నంలో చదువుతున్నాడు ఇవ్వాళే వచ్చాడు

శంక:- (ప్రవేశిస్తూ) ఆ! ఇవ్వాళ రాబట్టే బాగుపడింది. వ్యవహారం లేకుంటే మన పనో వాళ్ళపనో తేలిపోయేది.

రమేశ్;- ఏమి జరిగింది శంకరం?
శంక;- ఏమి జరగడమేమిటి! రంగశర్మ శేఖర్‌బాబుని కొట్టించారు.
శోభ.- అందుకు శేఖర్‌బాబు ఏమన్నాడు, అన్నయ్యా!
రమేశ్;- వాడు కొప్పడి ఏంచేస్తాడు! వాళ్ళగంజిత్రాగ వాళ్ళను యెదిరిస్తే మెడ బెట్టి గెంటుతారు.
శంక;- శేఖర్‌బాబు వాడిమాటలే వినిపించుకోలేదు, శేఖర్‌బాబుమాటతో పోలీసు సిబ్బంది మాయమైంది. రంగశర్మగారు దిక్కుగానక పోలీస్ వాన్‌లో నే యింటికి బనాయించాడు. తరువాత శేఖరు కూలీల దగ్గరకువచ్చి ఆదర పూర్వకంగా మీరు యింటికి పోయిరండి, తరువాత మాట్లాడుకొంటాం అన్నారు.
రమేశ్;- అదే విజయ సూచక మనుకోండి శంకరం!
శంక;- మీరు ఎంతసేపయింది ఇక్కడకువచ్చి!
శోభ;- నీవు అటువైపువెళ్ళావు - బాబుగారు యిటువచ్చారు.
రమేశ్;- నీకెలాఉంది తల్లీ! ఏదైనా తలపోటుగాఉందా?
శోభ;- లేదుఅన్నయ్యా! మీవిజయ ధ్వనులకు నామనసు ఉల్లాసమొందుతూంది భగవంతుడు కష్టజీవులను కరుణిస్తాడు కదుబాబు?
రమేశ్:- కష్టజీవులు ధర్మమూర్తులు - ధర్మం జయిస్తుంది చెల్లీ.
భిక్షుకుడు - కబ్బివాడు;- (తెరలోనుండి పాటపాడి ప్రవేశింతురు) గీతం

నిర్మల జీవుల ధర్మమూర్తులకిల
విజయం - విజయం - విజయమెరా! జీవా!
ధర్మదేవత - నిర్మలజాతికి
ప్రజాజీవిత - విప్లవజ్యోతికి
విజయం — విజయం — విజయమెరా! జీవా! విజయమురా!!

శంక;- చెల్లీ! మన దాదావచ్చాడు - లేచి చూస్తావా?
శోభ;- అంతకన్నానా అన్నయ్యా!
రమేశ్:- మీదాదా! నిత్యసత్యజీవి శంకరం. బిచ్చమెత్తుతూగూడా దేశాభ్యుదయాన్ని సూచిస్తూఉంటాడు. నేను చాలా సార్లు విన్నా వీరిగీతాలు
భిక్షు;- చిట్టెమ్మా! ధర్మంతల్లీ
కబ్బివాడు;- పెదకట్టు దాదా!
భిక్షు;- ఆ! ఏంతల్లీ! ఆకిరాతకులు నిన్ను కొట్టారా! ఎలా ఉంటున్నావమ్మా?
శోభ;- కొద్దిదెబ్బే దాదా! కాని...చిన్నబాబు కూలీలకే విజయం చేకూర్చాడట
భిక్షు;- చిన్నబాబు అంటే ఆయనకొడుకా! అబ్బనుమించిన కొడుకుకాదుగదా తల్లీ.
కబ్బి;- ఇందాక మనం అములుపులో ఉంటే కారులో వెళ్ళేడుదాదా!
రమేశ్;- దాదా అలాంటివాడు కాదులేండి! ప్రపంచ విజ్ఞానమును సేకరించి పేదల ప్రేమను ఆర్జింపనున్న సహృదయుడు.

భిక్షు;— లేదుబాబు! పైకి అలానే కనిపిస్తారు డబ్బుగల మారాజులు.
శంక;— ఔను దాదా! కాని శేఖరు అలాకనుపించడంలేదు. కాని నమ్మడానికీలేదు. ఆతౌనులోదేకదూ యీముక్క.
రమేశ్;— ఆమాటనకు శంకరం. విషమున్నచోటే అమృతముంటుంది.
శోభ;— ఔను తామచెప్పింది నిజమే!
శంక;— ఆమాట నేను మాత్రం కాదన్నానా చెల్లీ!
భిక్షు;— కాని ధనికులుకదూ? వారిని యెప్పటికీ ఒకకంట కనిపెట్టడంమంచిది చిట్టెమ్మ
శోభ;— ధనికులు అంతబాధలు ఎందుకు పెడతారుపేదలను దాదా?
భిక్షు;— అది వారి సహజలక్షణం తల్లీ!
రమేశ్;— వారి దుర్గాలకొరకు బీదలను పాదాలకిందపడేసి వత్తిడిచేస్తుంది ఈ బూర్జువా ప్రపంచం!
శంక;— పేదల హృదయాలమీద ఇనుపబూట్లతో ప్రళయనృత్యంచేసి వారి రక్తమాంసములను పీల్చిపిప్పిచేసి ధనదాహంతో పాటు రక్తపానంచేస్తారు చెల్లీ!
శోభ;— అయితే వారిలో మంచివారే ఉండరా?
భిక్షు;— ఎందుకుండరు? వారిలోను మంచివారున్నారు. లేకపోతే యింతమాత్రం ధర్మనీతైనా ఉంటుందా?
రమేశ్;— చిన్నప్పటినుంచి శేఖర్‌కు పేదలంటే కడుప్రేమ. మనతో చదువుకొనే రోజులలో పేదపిల్లలకు తన పుస్తకాలు ఇచ్చేవాడు!
శంక;— ఆనాడు మనకంత శ్రద్ధేముంది వారిని గమనించేం ......?
సుబ్బన్న;— (తెరలో) శంకరయ్యా! శంకరయ్యా! మాచిన్నయ్య ఉండాడా?
రమేశ్;— ఏమిటి సుబ్బన్నా! ఇలారా! ఎందుకింత ఆదుర్దా?
సుబ్బన్న;— (ప్రవేశిస్తూ) ఏముంది? ఆనాయాలు బాబుమీద కోపపడేటట్టుగా అరచి పోయాడు. అయ్యగోరు మీమీద కారాలు మిరాలు నూరుతూ పిల్చుకు రమ్మన్నాడు.
శంక;— ఎవరు సుబ్బయ్యా! మీ పెదబాబుమీద కోప్పడ్డది?
సుబ్బన్న;— ఆ పనేటునాకొడుకుండాడే! దొంగనోట్లు కాగితాలు రాస్తుంటాడే, రంగశర్మగాడు. వాడే వాడు. బహు మిడిసిపడుతుండాడు.
భిక్షు;— తొందరపడకు సుబ్బయ్యా! భగవంతుడున్నాడు.
సుబ్బన్న;— తొండ రేంది సందుచిక్క నాకు చిక్కాలగానీ తలపగలదొబ్బను యాదవ నాయాల్ని.
శంక;— ఎందుకంత కోపం రంగశర్మ గారి మీద సుబ్బయ్యా?
సుబ్బన్న;— ఎందుకా! ఎందుకంటే ఆనాయాలు ఎప్పుడొచ్చినా యేమిటో చిన్నయ్య మీద చాడీలు చెప్తుంటాడు. మొన్న మానరసమామమీద కోమిటోడికి దొంగ నోటు రాసిచ్చిండు తప్పుడునాకొడుకు.
రమేశ్;— ఊరుకో సుబ్బన్నా! ఇప్పుడైన యింటికి వెళ్ళాడా?

సుబ్బన్న ;- ఆవెళ్ళిండు. మనం యల్దాం ఠంకి బాబయ్యా!

రమేశ్ ;- శంకరం! రాత్రికి అమ్మాయినితీసుకొని త్వరగా రండి పాఠానికి, సుందరంలో మాట్లాడుకొందాం

శంక ;- అలాగే! రేపు సమ్మెజరుగ వలసిందే కదూ?

రమేశ్ ;- ఆవిషయం నేను చెప్పాలా? విజయం పొందేవరకు, సమ్మె జరుప వలసిందే! మనవారి పట్టుదలమీద ఆధారపడిఉంది విజయం. ఇంక వస్తాను,

(సుబ్బన్న - రమేశ్ వెళ్ళుదురు)

శంక ;- దాదాకు భిక్షు తల్లీ!

శోభ ;- (భిక్షు పెట్టును)

భిక్షు ;- జాగ్రత్తగా కట్టు కట్టించుకొంటూ ఉండుతల్లీ. నడసరా చిన్నా (వెళ్లుదురు)

శంక ;- అన్నం తిందాం రా అమ్మా! మనంకూడా (వెళ్ళుదురు - తెరపడును)



స్వతంత్రభేరి

ద్వితీయాంకము

మొదటి రంగం

(నరసయ్య గృహం చాపమీద మంగమ్మ వ్యాధితో బాధపడుచుండును. రాజమ్మ కాళ్లు వత్తుచుండును.)

మంగ:— అబ్బ! అమ్మ!!

నరస:— (చుట్ట కాలుస్తూ నారపేనుతూ ప్రవేశం) ఎట్లాఉందే! ఇంకన్నా తలనొప్పి తగ్గలే?

రాజ:— జ్వరం తగులుతూనే ఉందే అయ్యా! వళ్లు చూడు ఎట్లా కాలిపోతూ ఉందో.

నరస:— సరిగా ఇది పనిరోజుల్లో వచ్చి కూచుంటుంది. మనకర్మ యీసంవత్సరం ఇలా కాలిందేమే?

మంగ:— ఏదొచ్చినా మనకే వచ్చిసస్తది, అబ్బ! నాయనో! మీరు యింకా యిక్కడే అయ్యా — కూచుంటే ఎట్లాగంట?

రాజ:— మరి అయ్యను యేంజెయ్యమంటావే అమ్మా? కోమిటి సుబ్బరావు ఇదివరకే బాకీ ఉన్నట్టు నోటెక్కడిదో చూపించేడట.

మంగ:— అబ్బబ్బ, ఇస్, మరి మీ అయ్య ఎందుకు తెచ్చినట్టు చెప్పరాజ.

నరస:— నేను తేందే! అది యట్టావచ్చిందో అర్థంగావడం లేదే అమ్మీ!

మంగ:— అబ్బ — అమ్మా — మరి అయ్యోరిగారికి సొమ్మెలాగంట — పలకవేం.

నరస:— అదిగాదే అమ్మీ అలాబాధపడుతూ మాట్లాడతమెందుకే — నాఅగచాట్లు నే పడతాగా ఉన్నబండి రెండో ఎద్దుల అమ్మిచూపుతా!

మంగ-రాజమ్మ:— (ఏకపర్యాయం) బండి ఎద్దు అమ్ముడమే! ఎద్దు బండి అమ్మి ఏంచేస్తాం?

నరస:— ఇంకేంచేసేది!! అడుక్కుతింటాం — లేదా కూలికెలతాం అన్నమాట తప్పదు మెలా పిలా.

రాజ:— అప్పుతెచ్చి సగ్గతయ్యా!

మంగ:— ఇస్ — అమ్మా — అప్పైందుగాని మాఅమ్మోరుపెట్టిన కాసులపేరు పట్నం వెళ్లి అమ్మకొచ్చి అయ్యగారికిచ్చిరా!

నరస:— అనుకున్న వాయిదాకూడా వెళ్ళిందికదా దానికాయన నేం మంచిపడుతుంటాడో ఈకోమిటాయన ఎదో లేంది తెచ్చిపెట్టాడు.

రాజు:- మీరి కనపడి చెప్పే అయ్యగార్ని కూడా పట్టుకొని తీసుకెళ్తే అయ్యా!

సుం[illegible]:- [illegible] యన్ని [illegible] ళ్ళలోకి పిలిపించి మాట్లాడరాదు[illegible]?

నరస:- అయ్యగారిని పట్టుకొని తీసుకెళ్తే మనవరున్ప్రకా[illegible] బయటకు[illegible]
యనకు [illegible] పిలవండి లోకువై యుండెడి. [illegible]?

రాజు:- ఈకాలంలో అంతేనా అమ్మ! పెద్దోళ్ళు[illegible] [illegible] [illegible]
చెప్తుంటే వినలేదిక్కే.

నరస:- ఔనే! అమ్మా! పెద్దమనుషులని [illegible] యన్నా [illegible] చేస్తుంటారు.

మంగ:- ఇప్పుడు వాంటి [illegible]. [illegible] ప్రబలుటకే [illegible].

రాజు:- ఈగంటంలో [illegible] చేసేటెలా[illegible]?

నరస:- అందుకే భగవంతుడు[illegible]. ఎందుకు [illegible] [illegible]
[illegible]నుతుందా?

సుబ్బన్న:- (ప్రవేశిస్తూ) [illegible]! [illegible] చిన్నయ్య [illegible].

నరస:- చిన్నయ్యా! చిన్నయ్య [illegible] వచ్చాడా! [illegible] [illegible]?
వస్తుందా!

సుబ్బన్న:- ఎందుకు మా [illegible] [illegible]. [illegible] సంగ[illegible].
మంగమ్మ [illegible] [illegible] [illegible] వచ్చిందు.

నరస:- అయితే లోపలకు [illegible] కన్నారా! (లోపలకి [illegible]) ([illegible])

రమేశ్:- (ప్రవేశిస్తూ) నరసయ్యగారు [illegible] [illegible] గారిని [illegible].

నరస:- ఔను బాబయ్యా! నాభార్య వాం[illegible]. [illegible] నేనే
చూసుకోవాలి.

రమేశ్:- అయితే ఎలా చూసుకోంటున్నావ్? ఇప్పుడు [illegible] [illegible]
కుంటూ.

సుబ్బన్న:- ఉండి [illegible] రాజమ్మ [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] కొంటాడు. కాకపోతే [illegible] మాపాని [illegible].

నరస:- చిన్నయ్యా! అలా బలమైన [illegible] అయ్యా!

మంగ:- చిన్నయ్యా! నువ్వు[illegible] [illegible] మని వచ్చారా [illegible]!

రాజు:- (లేచి [illegible] నగుకొంటూ ఉండును)

సుబ్బన్న:- రాజమ్మ! పంచలో బల్లపరచట్లే!

రమేశ్:- నరసయ్యా! నేనూ సుబ్బన్న ద్వారా అంతావిన్నాను. సుబ్బ[illegible]
ట్టుగా చెప్పేడటగా?

నరస:- ఔను బాబయ్యా! నేను యింతవరకు [illegible] అప్పు[illegible]. [illegible]
అన్యాయం మాడుతుంటాడు.

రాజు:- (లోపలకువెళ్ళి బల్లతెచ్చి) కూర్చోండి.

నరస:- ఈబిడ్డే నాబిడ్డ బాబయ్యా! మీరిదివరకులో [illegible] [illegible]?

సుబ్బి:- ఏంటమ్మా మా అమాటంటావు. రోజూ శంకరయ్యగారి అమ్మాయితో కలిసి సంగీతం పాటకు చదువుకుంటానికి వస్తుంటాదేటి.

సంగ:- ఏలా నావాండ్లి అమ్మాయిని అబ్బాయిగారికెలా తెలుస్తుంది?

సరస:- బాబయ్యా! హైరాంకోసం వచ్చాననుకుంటాను. రేపు......

రమే:- కాదు-కాదు. ఏదో యిబ్బందిలో వున్నావంటే వచ్చా. ... కొచ్చింది. నెమ్మదిగా యిచ్చుకోనుగాని.

సంగ:- చిన్నయ్య చెప్పింది వింటుండావా? అబ్బ! అమ్మ!

సరస:- కోరి చిన్నయ్య మాటవిని ఏంజేస్తుండావంటావ్.

సుబ్బి:- బాబయ్యా! ఇంటికెళ్లాం. పెద్దయ్య కోపమవుతాడు.

రమే:- నరసయ్యా! వస్తాను. సుబ్బారావుతో నే మాట్లాడుతానులే. కొంపనసపడి ఇవి తెగనమ్మను.

సరస:- సరే బాబయ్యా! అనోటులో నాయనగారి సాక్షి చేవ్రాలుకూడ ఉంది,

రమే:- వ్రాసిందెవరు?

సరస:- మన పరోహిత పంతులు రంగయ్యగారు.

సుబ్బి:- చూడండు చిన్నయ్యా! ఆ దొంగనాయాలు నీవిగ సాడిలు చెప్పడం, ఇట్లా కొంగపనులు చేస్తుండడం పని, వాడితల్లి సిగపరగ నా చేతికి చిక్కితేనా?

సంగ:- అబ్బ! అమ్మ! ఊరుకో రా సుబ్బన్నా! ఎవరన్నా వింటే నా?

సుబ్బన్న:- యదార్థం అనేదానికి బయమేంటే అప్పా!

రాజ:- భయము లేదని ఇట్టాయి జాస్తి చేస్తే నీవు విమానంగాలి పోతావని తెలుసా బావా?

సుబ్బన్న:- ఊరుకో రాజమ్మ! మన కట్టాంటి బయమేంటిలేం (నిదానం త్రిప్పును).

సరస:- ఏరా చావువే! దొంగవ! అయ్యగారిదగ్గరే!

రమేశ్:- వట్టి పిచ్చివాడులేండి! సుబ్బన్నా వెళ్లదాంపద. (అంటూ ఒకపర్యాయం రాజమ్మనుచూచి సుబ్బన్న - రమేష్ వెళ్తురు)

సరస:- చూసావా అమ్మా! చిన్నయ్య ఎంతమంచోడో?

సంగ:- మన రాజి అంటుంటే ఏదో అనుకుంటున్నాని - అబ్బబ్బా - ఇస్,

సరస:- ఏం తెలుసే! అసలా చిన్నయ్యలేకుంటే ఈపాటికి పెద్దయ్య మింగేసుండేవాడు

రాజ:- అదేగాదే అమ్మా! చినబాబును చూస్తుంటే బలేవేమ.

సరస:- ఆట్టాటియన కడుపున ఎంతమంచోడు పుట్టాడో చూసినా!

సంగ:- అబ్బ! అమ్మ! ఇస్-రాజీ! రాత్రిపూట అక్కడ ఏంజేస్తుంటారు?

రాజ:- ఏముందే అమ్మా! పెద్దోళ్లందరిని చేర్చి చదువు చెప్తుంటారు. మాకింకా పాటలు నేర్పుతుంటారు. రాయడం చదవడం బాగా నేర్పుతుంటారు. మన యలమంచిగారి వెంకయ్యగారు ఇప్పుడు చదువుతాడు రాస్తాడే అమ్మా!

సంగ:- వెంకయ్యకే?

నరస:- ముప్పయేళ్లవాడికి చదువచ్చిందంటే చాలా విచిత్రంగా ఉందే!
రాజ:- విచిత్రమేముందే అయ్యా! నారపరెడ్డికి నాకు కూడా చదువచ్చిందే! నారాయణమ్మ కూడా మందిరానికి వస్తుందే.
మంగ:- నారాయణమ్మకూడా చదువుతుందా రాజమ్మా! అబ్బా! అమ్మా!
రాజ:- అక్కడ అంతా ఒక రెండుగంటలు ఉంటారు. చిన్నబాబుగారు అందరికి పాఠాలు చెప్తారు. చాలామందికి చదువచ్చిందే.
నరస:- చిన్నయ్య చాలా మంచోడు (తెరలో గేదె అరచును)
మంగ:- అబ్బబ్బా - యిస్ - రాజ దొడ్లో గేదెలు అరుస్తున్నాయి పోయి చూడు
రాజ:- సరేనే అమ్మా! గేదెలనుచూచి ఏకంగా గాదెలోకేస్తా (పోవును)
మంగ:- అబ్బా, ఇస్ - నిమ్మళ్లే - అన్నట్టయి పెండ్లిసంగతేమిటంట?
నరస:- నేను అదే ఆలోచిస్తుండా! ఈయేడు చేయాలంటే కలిసి రావటం.
మంగ:- ఈడొచ్చిన దాన్ని యింట్లో ఉంచుకొంటే - అబ్బా అమ్మా -
నరస:- నేనూ అదిగదే అనుకోవటం రెండేళ్ళబట్టి నాలుగు సంవత్సరాలనుంచి అంటూ ఉండి మొన్న యీమధ్య పలకరించినా కూడ సరిగా కలిసిరావటంలేదే!
మంగ:- మనం దిగుదల కొచ్చామని కామాలే ఎవ్వరూ పట్టించుకోవటంలేదా? ఈ మాసంలో నుండి కలిసి రాకగాని అబ్బా, ఇస్ -
నరస:- మనం గూడా వేరేసంబంధం చూచుకో వాల్సి వచ్చేట్టుగా వుంది
మంగ:- అయితే, మీ బావ - అబ్బా ఇస్సిస్సీ! వాళ్లువేరేసంబంధం చూచుకొంటుండా రన్నమాట - అయినోళ్ళను కున్నాం - ఉళ్లో ఉంటుందనుకొన్నా.
నరస:- భగవంతుడు ఎక్కడ రాసివుంటే అక్కడే జరుగుతుంది. అక్కడ అదృష్టం బాగుంటే, యేగొప్పింట్లోనో పుట్టుండక పోయిందా?
మంగ:- అబ్బా! ఊ - అది దానిరాత అనుకోండి - ఇంకా ... బాగుండేది గదా?
నరస:- మరేం పరవాలేదు. కలిసిరాకపోతే కలిగినోళ్ళకిచ్చి కష్టాలు పడుతుంటారు. ... లెఖ్ఖా పిల్ల
మంగ:- ఊ, అమ్మా - మనమయినా ఆలోచించటానికి - ఈడొచ్చిన పిల్లగదా!
నరస:- పిల్ల పెద్దనేటప్పటికి ఓపికొచ్చింది. ఎట్టాగో మర్యాదగానే సమ్మతపడునట్టు నేను లమెల్లిపస్తా. (వెళ్లును - తెరపడును)

రెండవ రంగం

(మందిరంలో - శంకరం - రాజమ్మ - శోభ నలుగురైదుగురు పిల్లలు చదువుచుందురు. తెరలేచును)

శోభ:- అన్నయ్యా! రైల్వేసమ్మెను వ్యతిరేకించాడటకదూ కార్మికుల అధ్యక్షుడైన ప్రజానాయకుడు.

శంక:— ఔనమ్మా! వీళ్ళంతా పెద్దలు మనకు. నాయకుల వద్ద దామనేకాని వారి అభిప్రాయం. వారికి పేదకష్టాలెలా తెలుస్తాయి చెప్పు. అధ్యక్షుడు ఒక కార్మికుడైతే వ్యతిరేకత ఉండదనుకో. అందుకనే అనుభవించితేనేగాని తెలియదన్నాడు ఒకకవి.

రాజ:— ఔను శోభ, ఆకలిసంగతి పేదోడికి తెలుస్తుంది గాని షావుకారులకేం తెలుస్తుంది

శోభ:— ఎందుకని అన్నయ్యా ఆయనలా వ్యతిరేకించింది.

శంక:— ఏమున్నది కష్టపడేది కార్మికులేగదా! తనదేంపోయింది. ఏమైన మాట్లాడవచ్చు ఆసంగతులు పెద్ద అక్షరాలలో పత్రికలువేస్తాయి.

శోభ:— అయితే అన్నయ్యా! సమ్మెదారులమీద కాల్పులు సాగించడానికి పోలీసు బందోబస్తుగూడా చేసిపెట్టగా ప్రభుత్వం — ఇదేనా రామరాజ్యమంటే?

శంక:— ఔను చెల్లీ! సమ్మెచేస్తే యీప్రజాసేవక నాయకులకు పెద్దకష్టాలు. వీరిని గురించి ప్రజ యేకంగా తెలుస్తుందేది గద్దెనెక్కిన తరువాత గమనించలేక పోయారు.

శోభ:— సమ్మె చెయ్యడంగూడా తప్పా అన్నయ్యా?

శంక:— ఔను సమ్మె అనేమాట వింటేనే వీరినాయకులలో ఉద్యమ క్షమ ఉడికి పేదజీవుల పాలిట మృత్యుదేవతలాగ ప్రత్యక్షమౌతుంది.

రాజ:— మరి సత్యాగ్రహం చెయ్యగూడదూ?

శంక:— సమ్మెనే సత్యాగ్రహమంటారు. పూర్వం వనంచేసినపనే నేడువారు చెయ్యడం అనే సంగతి యీరామరాజ్యపాలకులు గమనిస్తే ప్రజలకు సౌకర్యములు కలుగక పోయాయా!

శోభ:— ఔనన్నయ్యా! పేదలను ఆదరించేదానికి బదులు పీల్చుకతింటున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో కూడా.

శంక:— ఇది ప్రజాప్రభుత్వమని యెవరన్నారమ్మా! ఇదీ పెట్టుబడిదారీప్రభుత్వం. ఎన్ని ప్రభుత్వాలుమారినా, ఎంతమంది ప్రజాసేవకులమనిపించినా మాటలవనే కాని, పేదలను ఆదరించే ప్రభుత్వం ఒక్కటికూడా కనుపించదు.

రాజ:— ఎందుకని అన్నయ్యా!

శంక:— ఎందుకా! పేదలతో యెవరికేం పని. పెట్టుబడిదారులతోనుంది ప్రభుత్వతంత్రమంతా వారుకాదంటే ప్రభుత్వంకాళ్ళు నిల్లబడి కీతలమెక్కుతుంది. మరి పేదలకు ఆదరణెందుకు లేదంటావా గొప్పవారియిండ్లలో యిప్పుడుంటారా సరేగాని. ఒకళ్లు ఒకపార్టీ, మరింకోరు మరోపార్టీ యిందులో ఏదిప్రభుత్వములోవున్నా ఆకుటుంబాలకు లోటేముందితల్లీ!

రాజ:— అయితే పేదలను ఆదరిస్తాం అంటూ ఓట్లు మింగుతారే వారు?

శంక:— వారా? తెలియదంటావే! మనవూళ్లో రఘునాథరావుగారు కాంగ్రెస్. జిల్లాప్రెసిడెంటు అయ్యాడుకదా! పదవులకోసం పేదోళ్ళకు ఆశలుచూపి అసలుమనసులోంచి వారిని నాశనం చెయ్యడానికి దారితీస్తుంటారు.

శోభ:— అయితే అన్నయ్యా! ఇంకా త్వరలో [illegible]
శంక:— అది కార్మికుల యిష్టంతో! వారికి [illegible] కార్యకర్త మునుముందే వేసేవాడైతే సమ్మె [illegible] మన సమ్మె దానికి [illegible] [illegible] సింకేసనాన్ని మన [illegible] బాబు. [illegible] ప్రభువులను, [illegible] గులామై ప్రపంచమంతా [illegible] జయప్రదం కాదు.
రాజ:— అన్నయ్యా! ఒక జమీందారులు [illegible]
శంక:— ఎంతపిచ్చివాడవమ్మా! [illegible] వినలే! మద్రాసు రాష్ట్రంలో [illegible] చేసిందట; మహాకన్నుంత్రి [illegible] కాజేసేడు.
శోభ:— అయితే యింకా అంతేనా అన్నయ్యా! [illegible] డదు కదూ?
రాజ:— మరింకొకమాట. మన పూరిపంటలను [illegible]
శంక:— ఔనమ్మా! ఆపంతులు [illegible] పెట్టుమంది ఈ ప్రజా ప్రభుత్వమనే ప్రభువుల [illegible] నిండా గంజి ఉండదు. [illegible] లాటీచార్జీలే రామరాజ్యంలో.
శోభ.— వీరు మొదట్లు అనుభవించారుగా కష్టాలు [illegible]
శంక:— వారు అనుభవించింది కష్టాలుకాదు సమ్మెలు. కష్టాలు [illegible] ఆనాడు వారుచేసిన సత్యాగ్రహాలే [illegible] పోయారా?
రాజ:— అందుకనే ధనికులను అహింధాసం జాస్తి అన్నారు.
శంక:— సరేగాని యింకా ఎంతవారు అమ్మా [illegible]
శోభ:— సమ్మెలోపాల్గొంటే శిక్షలేగాకుండా! [illegible]
శంక:— ఆ! అదిగో మహానాయకుడు [illegible] మనలో నిజాయితీ ఉంటే ఈపిస్టులు ఏంచేస్తారో చూస్తాం. [illegible] క్రింద నుగుచేద్దామనుకున్నారు.
రాజ:— అన్నయ్యా! ఇంకొకమాట ఇన్నాళ్లు జరిగినా యింకొ [illegible] పెట్టరటగా.
శంక:— ఎందుకు పెడతారు. రామరాజ్యంలో [illegible] ప్రవేశం) (అందరు లేతురు).
రమేశ్:— (ప్రవేశిస్తూ) ఔను. పెడితే [illegible] పటాయిస్తూ వాయిదాలమీద వాయిదాలు వేస్తున్నారు.

అందరు:- నమస్కారములు.

రమేశ్:- ఏమిటి [illegible] నవయౌవన[illegible] యెలా సాగుతుందో చూద్దామని వచ్చాను [illegible].

శంక: నమస్కారం బాబూ, [illegible] కదూ!

గోపాల్:- [illegible] నేవచ్చ్గామనే వచ్చాను. చూద్దామనికాదు. శంకరం నన్ను మరిచిపోయావా?

శంక:- ఆనాడు [illegible] నిన్ను [illegible] నేటినుండి [illegible].

రమేశ్:- చిన్ననాటి [illegible] విద్యార్థి[illegible] ఉంటె ఎంతో [illegible].

గోపాల్:- [illegible] నేటినుండి [illegible] శ్రేయస్సు [illegible] ఉపయోగపడతాను. నన్ను అలా ఉపయోగించుకోండి.

శోభ:- [illegible] ఉపయోగించుకోనే చేయుంది. మంచిచెడ్డలు గ్రహించిన [illegible]!

రమేశ్:- [illegible]. ఈ నాటకం సమ్మెలో [illegible] గురించి [illegible] కవులకు [illegible] - ఈమె పేరు శోభ.

శంక:- [illegible] కలిమి [illegible] యారు [illegible].

రమేశ్:- [illegible] కష్టంతోనే కాలం గడుపుతున్నారు.

శోభ:- [illegible] రాక మరి యువతిలో స్త్రీ.

గోపాల్:- [illegible] విజయము.

రమేశ్:- [illegible]. [illegible] సందేహములేదు.

గోపాల్:- [illegible] కష్టముల [illegible] కష్టజీవుల [illegible] -

రమేశ్:- అయితే [illegible] అభిప్రాయం [illegible]. శంకరం.

శంక:- [illegible] అభిప్రాయం [illegible] సమ్మె సాగ [illegible].

శోభ:- [illegible] నా [illegible]!

[illegible] సాంబశివలింగ.

గోపాల్:- [illegible] నాన్నగారితో చెప్పాను. [illegible].

రమేశ్:- [illegible] నాన్నగారు.

శంక:- [illegible], అమలు జరిగిన [illegible] ఫ్యాక్టరీ [illegible].

గోపాల్:- తప్పక [illegible] లభిస్తుంది. శంకరం.

శోభ:- [illegible] జయిస్తామంటూ సమయానికి [illegible] కార్మికులను [illegible]?

శేఖర్:- నీకెందుకంత అనుమానమొచ్చింది.

రాజ:- అది మానవ సహజమైన అనుమానమేకద శేఖర్ బాబు

రమేశ్:- శేఖర్ విషయంలో మీరలా అనుమానించవలసిన అవసరం లేదు.

శంకర: రమేశ్ బాబూ! మీ నాన్నగారు, సుబ్బారావు, రంగశర్మగారు కలిసి నరసయ్య మీద పోలీసోటు కల్పన చేసారట - అదేమైనా ఆలోచించారా?

శేఖర్:- రంగశర్మ అంత ఘటికుడా?

శోభ:- ధనికుల ఆశ్రయ మున్నన్ని నాళ్లు ఆప్రవేటుసంస్థలు అంతే!

రాజ:- మమ్మల్ని బాధపెట్టిందానికలన వాళ్లకేమొస్తుంది.

శంక:- ఎంత పిచ్చిదానివమ్మా! ఆదాయమొస్తుంది - పెద్దగాంధీల్లో పలుకుబడి ఏర్పడుతుంది. బీదలను పీల్చిపిప్పి చేస్తానికి పుట్టినపుణ్యపురుషులు వీళ్లంతా.

శేఖర్:- రంగశర్మ గారి విషయం ఆలోచించవలసి ఉంది.

రమేశ్:- అనాడు రంగశర్మ సత్యాగ్రహ సంబంధంలో శోభను దూరం పెట్టించాడు.

శంక:- హృదయములేని పశువు.

రాజ:- ఎన్నాళ్లు సాగుతుందిలే యీ దౌర్జన్యం.

శోభ:- ప్రజలలో చైతన్యం కలుగుతుంది. అనాడు ఈ గోముఖ పులులు పదవులు మారక మానవు.

శంక:- శేఖర్ బాబు! మీ నాన్నగారి గుట్టు బయటపెడతామనుకున్నారా ?

శేఖర్:- ఔను. అనుకుంటున్నాను. అప్పుడు నేనుకూడా వెంటనుంటాను. మీరాందోళనలను గూర్చి వివరించండి. వింటూంటాను! లేదా సత్యాగ్రహం సాగించండి. అందులో నేనూ పాల్గొంటాను.

శోభ:- ఇది ఎంతవరకు యథార్థం.

శేఖర్:- అంతా యథార్థమే! సందేహించవలసిన అవసరము లేదు. ఏది ఏమైనా నేనుండు లిస్తా

రాజ:- అయితే బాబూ గారూ! తాము [illegible] మాట్లాడకూడదూ?

శంక:- ఔను రమేశ్ బాబు - శెట్టిగారి సంగతి కూడా తేల్చవలసి ఉంది. పేదలనోట మట్టికొట్టి పలురకాలుగా పోతున్నారు. ఈ పెద్దలంతా!

రమేశ్:- ఆ సంగతే ఆలోచిస్తూ వున్నాను. మా నాన్న గారిని మార్చలేక పోతున్నాను. శంకరం ఇంత ప్రయత్నం ఆయనను చేసి మంచిమార్గాన ఉంచాం.

శేఖర్:- ఈ రోజు కాకపోతే రేపైన మారకతప్పదని చెప్పగలను?

రమేశ్:- ఇప్పుడు మాత్రం నేను ఆయన కోర్కెలకు [illegible] లేదు. సత్యాగ్రహం నిర్విఘ్నముగా సాగి జయము లభించిన గాని ఆయన [illegible]

శేఖర్:- జయము చేతి కాల్చమనబోలు ఆశాపడి ఉండకదా.

శోభ:- అదేకాదు ఈ బుర్ర పెద్దమనుష్యుల జీవితాలుకూడా బట్టబయలు కావాలి.

శంక;— ఈ నవభారతి కడుపులో టోపీదాసులు బూటక నాటకములాడే వారున్నంత కాలం అభ్యుదయమేకలుగదు. కష్టజీవుల కష్టాలుతొలగవు.

శేఖరు;— ఎంతకాలం యీపీడపురుగులుశేషించి ఉంటవిలే! దానికిమందు ప్రజలేయిస్తారు.

రాజు;— ఎవరిమటుకు వారు ప్రక్కకుపోతూంటే యింక ప్రజలెవరున్నారు?

రమేశ్;— ప్రభుత్వము ప్రభువు:దికొట్టి శ్రామికుల శ్రమలీడేరవంటాను.

శంక;— పెట్టుబడిదారు లున్నంతకాలం ప్రజలుమాడిపోవలసిందే. కాకపోతే యీ రామ రాజ్యంలో కదిలితే కాలుస్తాం, మెదిలితే కాలుస్తామంటారు.

శేఖరు:— ప్రజలవత్తిడి జాస్తిఅయిననాడు ప్రభుత్వంకూడా తల్లక్రిందులౌతుంది.

రమేశ్:— ప్రజాదరణ లేనిప్రభుత్వ మెన్నాళ్లుంటుంది. శేఖర్

శోభ;— ప్రభుత్వంలో పేదల ఆదరణకు ఎన్నాళ్ళకు తావుదొరకుతుందో.

శేఖర;— అదీ రాకతప్పదుగుంజా! మనము చూస్తుండగానే తెల్లోరినుండి తంతుప్రభువుల కొచ్చింది. అతరువాత అదేవరుస, ప్రభువులనుండి పేదలకొస్తుంది.

రాజ;— అంతవరకు యిలాంటి అన్యాయాలకు గురికావలసిందేనా?

శంక.— ఒక్కవాటితో మార్పురాదు తల్లీ!

రమేశ్;— మనమందరం ఐక్యకంఠముతో ప్రజ్వరిల్లిననాడు ప్రభుత్వంలో మార్పురాక ఉంటుందంటారా ?

శేఖర్;— వస్తుంది — మరచాను — నీవువ్రాసిన విప్లవగీత మాలాపించండి.

అందరు:—(గీతం)

కదలండోయ్ — కదలండోయ్
కార్మికులారా — కర్షకులారా ||కదలండోయ్||
పేదంపీల్చి — పిప్పిచేసే
ప్రభువులపైకి — కదలండోయ్ ||కదలండోయ్||
రక్తముకారే దీక్షతోనా
నిగ్గులుతేరిన వీరులమీరు
నిత్యం — సత్యంతో — పోరాడే
పేదల స్వతంత్రికై ||కదలండోయ్||
భారతదేశం — బీదలదేశం
భారతపీఠం — బీదలదండీ
భారతజయభేరి — మ్రోగిందీ
ధనాధనాసుని మ్రోగిందీ!
స్వతంత్రభేరి — మ్రోగింది కదలండోయ్

(తెరపడును)

మూడవ రంగం

(రఘునాథరావు పేపరు చూస్తూఉండును — తెరలేచును.)

రంగ.— (ప్రవేశిస్తూ) నమస్కారాలు — రఘునాథరావు గారు

రఘు;- మీరు యింకా రాలేదేమా యని ఊహిస్తున్నా.

రంగ;- తాము ఈ ఆలోచనలో వుంటారని నేవచ్చా ఎలా చేద్దామంటారు.

రఘు;- ఎలా చేసేదేమిటి రేపటికి దిగివస్తారు వెధవలు.

రంగ - అదికాదండీ! మన అబ్బాయిగారు వారికి ఆదరణ చూపుతున్నారు.

రఘు;- శేఖరుకు మనకు వారికి జరిగిన సంభాషణ తెలియక అలా జరిగిఉంటుంది. లేక పోతే పులికి పుట్టినబిడ్డ పిల్లి అవుతుందా?

రంగ;- అలాచెప్పండి. లేకపోతే మీరైన మందలించండి.

రఘు;- మనం మందలించ నవసరంకూడా లేదు.

రంగ;- అందుకు కాదులేండి. అబ్బాయిగారు వచ్చినప్పటినుండి, రమేశం. శంకరం, అబ్బాయిచుట్టూ తిరగడం. చూస్తే - అబ్బాయిగార్ని మాయచేసేలాగుంది.

రఘు;- హనుమంతుడి ముందు కుప్పిగంతులా?

రంగ;- నేచెప్పితే నమ్మరుకారు మీరు - ఆ రమేశంగాడికికూడా యిందులో సంబంధ ముంది. చూడండి. సమ్మెను ప్రోత్సాహపరుస్తూ - కూలీలకు అండగానిలచాడు

రఘు;- ఔను శర్మగారూ! అగ్రహారంలో ఏదో వయోజన విద్యయని సుందిరంలో త్రగలడుతుంటే ఏమోననుకున్నా - రైతులను కూలీలను చేర్చి చదువుతోపాటు సమ్మె నేర్పేడన్నమాట.

రంగ;- ఆ వెధవకు యెక్కడ బుద్ధిలేదో చూడండి. వాడికి అగ్రహారముండికదా పీక్కుని యిట్లా తయారుచేస్తె అదివాడికి దక్కేదానికేనా?

రఘు;- వాళ్ళదాకా ఎందుకు. ఎదురు తిరిగితేవాణ్నే నేను దక్కనివ్వను.

రంగ;- ఆ తామనుకుంటే అంతవారే.....తమకు తెలియందేముందిలేండి. అశంకరం గాడ్ని కొద్దిగా?

రఘు;- కొద్దిగా ఏమిటి - పిలిపించి - వింటాడా సరేఉంది, లేకపోతే మనచేతి కద్దేముంది.

రంగ;- పికిలి పిట్టల్ని నలిపినట్లు నలపాలండి దొంగగాడిదల్ని. మరయొక పర్యాయం శాస్త్రిగార్ని హెచ్చరించి గట్టిగా కూశలేసాను.

రఘు;- అలాగా ?

రంగ;- ఇవాళ పత్రికా విలేఖరివచ్చాడు,

రఘు;- వచ్చాడూ! ఆయనను మనింటికి విందుకు రమ్మనండి. అవకాశం జారవిడువకండి

రంగ;- అతగాడి కేదైనా............

రఘు;- గానుగలోదే గంపెడు - యేదో ముట్టచెబుదాం.

రంగ;- సరే ఆలాగే - పెద్దపెద్దవాండ్లే - విందులు - ఇంటర్వ్యూలు ఇచ్చి డప్పు వాయిద్యాలు వాయించుకుంటుంటే మనదొక లెఖ్ఖా-

రఘు;- ఈపూట ముందుగా శంకరంగాణ్ని పిలిపించండి, వాడితో కొద్దిగా మాట్లాడుదాం.

రంగ;- అగాగే నేవెళ్ళివస్తా (లేచును)

రఘు;- ఇంకొక మాట. మీరుకూడా వెంబడిఉండాలి. మరచిపోకండి. నిన్నటికే వెయ్యిరూపాయల ఆదాయం తగ్గింది. ఈసందుకని పెట్టి గుమస్తాముండావాళ్ళు అనలేరు లేదు.

రంగ;- అలాగే నేనుఉంటాను. వాడికి కబురుచేసి నేను కాఫీతాగివస్తా.

రఘు;- కాఫీ వగైరా యిక్కడే చూచుకోవచ్చు - మీరుమాత్రం త్వరగారండి.

రంగ;- అలాగేలెండి - ఆ! మరచాను - విలేఖరి వగైరాలకు..........

రఘు;- చెక్కు వ్రాసియిస్తా (వ్రాసి యిచ్చును)

రంగ;- (తీసుకొని) యింక వస్తా. (వెళ్లును)

రఘు;- ప్రవేటు చేస్తున్నా రంగశర్మఅంత మంచివాడు ఇంకొకడులేడు. ఎంతసేపు యేదో మంచినే ఆలోచిస్తూనేఉంటాడు. మా మేలుకోరేవాండ్లలో మొదటి వాడు. శాస్త్రిలు అచ్చంగా చాదస్తుడు, వాడి తాడుతెగ రమేశంగాడు నాకెదురు నిలవడమే! నాకున్న అధికారమైన గమనించలేక పోయాడు. ప్రభుత్వంలో పెద్దవారందరు మనవారనే సంగతి మరచిపోయి ప్రవర్తిస్తున్నాడు. నాపేరుకు జిల్లాఅంతా అదిరిపోతున్నా యీపిల్లకాకి ఒకటి వెక్కిరిస్తుంది. వీడికితోడు వయోజన విద్యాకేంద్రం నడిపే యోగ్యతకూడానా? ప్రజాహిత సమితియట. మేమంతా ప్రజా అహితులమా! ఓరి దౌర్భాగ్యుడా. నీమూలాన శంకరంగాడు తినేఅన్నంలో దుమ్ము కొట్టుకున్నాడుగదరా! మందలించినా మాట వినేదారిలో లేడు మొద్దువెధవ, వాడిమాటలే వేదాక్షరాలు ఈ కూలీ కుంకలకు హద్దుదాటితే మచ్చుకైనా కనపడరనే సంగతి మరచిపోయారు.

శేఖరు;- (ప్రవేశిస్తూ)ఏం! నాన్నా! ఏదో దీర్ఘాలోచనలోఉన్నారు.

రఘు;- ఏముందిబాబు ఈరోజైనా ఫ్యాక్టరీ సాగుతుందాఅని.

శేఖరు;- ఎందుకు సాగదునాన్నా! ఏదో వారు మీరు సమిష్టిగాపోతే!

రఘు;- మొండి ముండా కొడుకులు - వింటేగా?

శేఖరు;- వారో మీరో వినుకుంటూపోతే యేకష్టము ఉండదునాన్నా!

రఘు;- అదే ఈరోజు నేనూ ఆలోచిస్తున్నా. శంకరంనుకూడా పిలిపించి మాట్లాడదలచా.

శేఖరు;- మంచిపనే. మాట్లాడి ఏదోశాంతంగా సమ్మె నాపు జేయండి.

రఘు;- నీకు తెలియదురా అబ్బాయి. వాళ్ళు కలసివచ్చేరకంకాదు.

శేఖరు;- కలసి రాకేం నాన్నా. నిన్న మీరు లాటీఛార్జీచేయిస్తే శంకరం చెల్లికి మంచిదెబ్బ తగిలింది.

రఘు;- అందువల్లనే యీరోజైనా లొంగుతారని తలుస్తా. మరి ముందుసంగతి ఆలోచించరు. యీకూలికుంకలు. ఏపిచ్చిపడితే అదేపిచ్చి.

శేఖరు;- వాళ్ళకోరికలు బహు స్వల్పమునాన్నా.

రఘు;- వాళ్ళ దృష్టికవి బహుస్వల్పమేరా శేఖర్. మనము భరించలేనివి. సరేకాని...

నీవు లోపలికివెళ్ళి కాఫీ తీసుకో. ఈవ్యవహారం నేను చూసుకొంటాను. నీకెందుకీ శ్రమ.

శేఖర్:- ఎందుకునాన్నా, నేనూవచ్చాగా యిద్దరంకలసి చూద్దాం.

రఘు;- అలాగే కాని...ముందువెళ్ళి నీవు కాఫీతీసుకో.

శేఖర్;- అలాగే (పోవును)

రఘు;- వీడు ఉంటే వ్యవహారం సాఫీగానడవదు. మెత్తని హృదయాలు ఈనాటి బాధలముందు పనికివస్తయ్యా! వీడిని యేకాడికి ఒకప్రక్క కాలుస్తుంటే నే గాని మరోప్రక్క కలసిరావు.

రంగ:- (ప్రవేశం) ఏమండీ! శంకరంగాడు వచ్చాడా?

రఘు.- ఇంకా రాలేదు.

రంగ:- వస్తూనే ఉంటాడు.....

రఘు:- వాడు నిన్నటి పంథాలోనే ఉంటే!

రంగ:- మనమే నిన్నటి కన్నా ముందంజవేద్దాం. అదెబ్బతో సరి.

రఘు:- సరే అలాగే కానీయండి. అబ్బాయికూడా ఉంటాననంటున్నాడు.

రంగ:- అలాఅయితే వ్యవహారం తిరుగుడు పడుతుందనుకుంటా.

రఘు:- తగునైన జాగ్రత్త వహిద్దాం. తరువాత సంగతి

రంగ:- ముందుగా మనింటికి నలుగురు పోలీసులనుకాపలా పంపుమని కబురంపండి.

రఘు:- సరే అలాగే చేద్దాం.

శంక;- (ప్రవేశం) నమస్కారం బాబు.

రఘు:- ఏమోయ్ శంకరం వ్యవహారం ఇలా జరుగవలసిందేనా?

శంక:- అంతా తమ దయబాబు. తాము ఆ! అంటే అంతాసరిపడిపోతుంది.

రఘు;- అంతవరకు పనిలోకి రా రన్నమాట.

రంగ:- రానివాండ్లు మీాఇండ్లదగ్గరయుండక ఫ్యాక్టరీముంగు పడివుండడమెందుకోయ్.

శంక:- ఆసంగతి తమకు తెలియదాబాబు! వేపలకష్టానికి భుక్తినిచ్చేటి ఫ్యాక్టరీగాబట్టి అక్కడే పడిఉన్నారు పేదలంతాను.

రఘు:- అది మీాతాతగాడి గంటుకాదు.

శంక;- అది మాసొమ్ముకాదు మాజీవితాధారఖూరానా.

రంగ:- అలాగయితే ఫ్యాక్టరీలో పనిచేయమనే గాబాబుగారుపిలవడం.

శంక;- ఔను. ఆరోగ్యములేకుండా, కష్టమునకు తగిన ఫలితములేనినాడు, ఎవరు మటుకు పనియెలాచేస్తారు చెప్పండి.

రంగ;- అందరి కష్టాలకు భగవంతుడివ్వాలోయ్.

రఘు;- మీా కష్టానికి అంతకన్నా యెవరిస్తారోయ్, జాస్తి.

శంక;- కష్టాన్ని కనిపెట్టి మీారే యివ్వాలిబాబు.

రంగ;- మీారు చేసేకష్టానికి బాబుగారు సరిగా యివ్వడంలేదన్నమాట.

శంక:- సరిగా యివ్వటం లేదనిగాదు, చాలకుండా ఇస్తున్నారని.

రఘు:- అందుకు గదించేనా యీసమ్మె యేడవడం.

శంక:- ఉన్నవాళ్లు, లేనివాళ్లు, ఏనాటికైనా ఏడవక తప్పుతుందా?

రంగ:- నోటంటూ ఆపుత లేదటోయ్.

శంక:- మా నోటంటూ వస్తే అవి కూతలా! మీ నోటివెంబడివస్తే అవి బంగారుపలుకులా! మేమూ మనుష్యులమండోయ్. మాలోనూ రక్తముంది.

రఘు:- మేము మనుష్యులమని నిలబడి చెపుతున్నావా నీ బ్రతుక్కు. చెక్కాడితే గాని డొక్కాడని వెధవలంతా మనుష్యులే!

శంక:- ఔనండి! మేము దొంగవెధవలమే, ఊరును కాడును దూర్చి దుమారంగా దోచేదోపిడిగాండ్లం మాత్రం కాం. మాలో ఇంకా ధర్మం, నీతి రెండూ ఉన్నాయ్. అందుకనే కష్టము చేసి కడుపునిండా పెట్టమంటున్నాన్.

రంగ:- నోటికివచ్చినట్లు మాట్లాడితే బుద్ధి చెప్పాల్సివస్తుంది.

శంక:- ఏమిటయ్యా మీరు బుద్ధిచెప్పించేది. నాతో మాట్లాడవలసింది బాబుగారు. నీ పెత్తనమేమిటి నామీద.

రఘు:- ఏమోయ్ శంకరం! నోటికివచ్చినట్లు తూలిపోతున్నావ్.

శంక:- నేనేం తూలడంలేదు. ఏది చేసినా మీరుచెయ్యాలి. పేరుకు పెద్దదేశోద్ధారకులు. పేదోళ్ళమీద పెత్తనం చెలాయించాలంటారు. మీఫ్యాక్టరీలో కూలిచేసే వాండ్లమీద దయచూపలేకపోతున్నారు.

రఘు:- ఓరేయ్! శంకరం!

శంక:- ఏమిటండీ! మీరనేది. నేనూ ఒకరైతుబిడ్డనని ఊహించుకోలేదేమో. కూటికి పేదలమైతే కులానికి పేదలమనుకున్నారేమో. మమ్మీగతికి తెచ్చిందిమీరే! మా నాన్నను అధోగతిలోకి తెచ్చి మా జీవితములను మసిచేసిన మహాత్ముడవు. ఈరక్తంలో ప్రతిరక్తాణువు పౌరుషంతో పుట్టిపెరిగింది. మీరట్టే తూలితే!

రఘు:- ఏమిటిరా! రాస్కెల్ అట్టే పేలుతున్నావ్. (అని చెంపమీద కొట్టును)

శంక:- (తూలిక్రిందపడిపోబోయి నిలువుటకు ప్రయత్నించుచుండును)

శేఖరు:- (హడావిడిగా ప్రవేశించి శంకరంను పట్టుకొని మధ్యగా నిలచి) నాన్నా! నాన్నా! ఎంతదుర్మార్గానికి పూనుకున్నావ్. నీ మేలుకోరే యొక పేదజీవిమీద నీప్రతాపం చూపుతున్నావు. ఇదా నీ పెద్దరికం. జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటు పదవి నిర్వహించే నిపుణత్వం! ఇవేనా మీశాంతి అహింసలు — ఇలాంటివేనా మీ పేదలమీద ప్రేమ? వారిలోఉండే ప్రతి రక్తాణువును కష్టపెట్టి వారి కడుపులు కాల్చి సంపాదించేది చాలక యీప్రవేటు ముండాకొడుకు మాటలకు లోబడి నీశ్రేయస్కాములైన పేదజీవులపైన బలం ప్రయోగించుతున్నావా? నీకెలా మనసొప్పింది. అతనే యెదురు తిరిగితే నీవు, ఈరంగశర్మ యెక్కడుంటారు? ఎందుకొచ్చిన దౌర్జన్యం?

రఘు;- ఇంక చాలించు!

శేఖరు;- ఎందుకు కట్టుక పోయినంతఉండే యెసరు తినటానికి? ఇంకానీకు తృప్తి తీరలేదా? ఒక్కసారిచూడు - నీకునేను - నాకునువ్వుతప్ప యీమహాభవనంలో యెవరున్నారో ఎంతమంది దీపాలార్పి సంపాదించావో యీగోళ్ళు మనింట్లో దీపమెలిగించే దిమ్మలేకుండా పోయింది.

రఘు;- ఏరా! శేఖర్

శేఖరు;- నీ ఊకరింపులకు దడవటానికి నేను నీయింటి జవానుకాను. నిన్నుచూస్తే భయపడవలసిన యవసరం నాకులేదు న్యాయములేనినాడు నీవేకాదు. ఎవ్వరు మనజాలరు యీప్రపంచములో - ఈరోజు యీరామరాజ్యంలో యీవాసరుల సహాయంతో యీపేదల జీవితములను, ప్రపంచమును నోయావచ్చు నీదుష్ట తలంపులన్నీ కొనసాగవచ్చు. ప్రజావాహిని పొర్లివచ్చిననాడు నీవుకాని, యీరామరాజ్యంగాని, దాని యంగరక్షక సమూహంకాని హతమారి పోవలసి ఉంటుంది.

రఘు;- నీవెవడవురా! నాకు చెప్పడానికి. ఇంతవరకు బిడ్డవనుకున్నా. ఇందులోనీకొక్క దమ్మిడీకి హక్కులేదు. పో! బయటకుపో! లేకపోతే నీగతియింతే!

శేఖరు:- నేనూ బయటకు పోతాను. పోటానికి సిద్ధంగాఉన్నా! ఈపాపపుసొత్తు నేననుభవించుటకు గూడా నసర్హుడనే. ఎంతమంది జీవుల ప్రాణములు బలిగొన్న ఫలితమో బ్యాంకి నిర్మాణము - ఎందరి కష్టజీవుల కడుపులదుమ్ముకొట్టి దోచిన కరెన్సీయో యీఇనుప మంజుసములోనున్న బొత్తులు - ఎంతమంది పేదజీవుల కంఠాలు కష్టపెట్టి రక్తముపిండి ఆర్జించిన ఆదాయమో యిదిఅంతాను. ఇట్టి దానిని నేనుకోరడంగాని అనుభవించడంగాని, యింత ఉదారమూర్తి మానాన్న యని చెప్పుకోవడంగాని సిగ్గుచేటు.

రంగ:- శేఖర్ బాబూ! శేఖర్ బాబూ!

శేఖర్;- నోరుమూయ్! నీ మూలానే కొంపకింతమూడింది. నీపొట్టకూడు నీవు చూడు కొనక పేదలైన కూలీలమీద కూతలువేయిస్తూ, ఈయన అండచూచుకొని ఆడుతున్నావ్. ఇంకెన్నాళ్లో సాగవు. పిలిపించి శంకరంను కొట్టిపంపుతారా? మీకుపోడు పోలీసుమద్దత్తా. ఔనుకాలేం! పైసాజాస్తిగా ఉన్నవాండ్లదే యీప్రభుత్వంలో పలుకుబడి పైసాపడుతుంటే ప్రయినినిష్టరు మొదలు ప్యూను వరకు వంగి సలామును కొడుతుంటారు. అందుకనే యింత విపరీతంగా మారి పోయింది. ఈప్రపంచం. ఉన్నదిలేనిది చూచి మాడకుండా వ్రాస్తారు ఈపత్రికా ప్రముఖులు. మీరు అసత్యవ్రాతలు వ్రాయమన్నా సిద్ధమై దంచేస్తారు. మీకు వారికి, ఆపైవారికి సరిపోతుంది. ఇలాంటి ముఖాలు చూచేకన్నా పోవటం మేలు - రా - శంకరం వెళ్దాం.

శంకర:- రఘునాథరావుగారూ! ఆలోచనలేకుండా మిగిలి పోతున్నారు. పేదప్రజల శక్తిని గుర్తించలేక పోయారు. పేదప్రజ పిడికిలిబిగిస్తే వింధ్యపర్వతాలైనా

లు కాలుకనై పోతాయి; ప్రజావాహిని పొర్లివచ్చిననాడు పెట్టుబడిదారి ప్రపంచ మంతా మసియైపోతుంది. పోయింది. పోతుంది. ఇంక యీ ప్రవేటు రంగశర్మ గారు ఒక లెక్కలోనుండరు. మహాప్రయోళ్ళను గాయపరుస్తున్నారు. త్వరపడి శేఖర్ బాబు విషయంలోగూడా తూలిపోతున్నారు.

రఘు:_ ఏమోయ్! ఫుల్‌స్టాపు, కామాలు, లేకుండా మాట్లాడుతున్నావు - ఏరా ప్రాణాలతో బయటకు పోదలచారా ?

శంక_శేఖ:_ పోకపోతే యేంజేస్తావ్?

రఘు;_ ఏంజేస్తానా? ఏమిజేస్తే అడిగేవారు? పోండి? పోండి ఒకసారికి రాస్కెల్స్.

శేఖ:_ నీ ముఖం చూచేకన్నా పాపం యింకోటి లేదు. నీవు పంపనవసరం లేకుండానే పోతున్నాం. రా శంకరం. (ఇద్దరు వెళ్ళుదురు)

రఘు;_ పోరా! మూర్ఖుడా! బొచ్చపుచ్చుకొని నీవె వెళ్తావు. డబ్బులేకుండా కష్టాలుపడితే గాని డబ్బువిలువ తెలియదు. కమ్మని మాటలుచెప్తూ ప్రజల ఆదరణపొందనివారు కష్టపడి ప్రజాదరణ పొందుతారు వెధవలు. అలాఅయితే యీకాంగ్రెస్‌లో యింతకాలం ఉండేవాడినేనా? ఉన్నముఠాలకు వర్గాలకు దేని తాళందానికి వేస్తుండబట్టి ప్రజారంజకుడన్నారు. ప్రజలను చిచ్చికొట్టాలిగాని ప్రజలను రెచ్చగొట్టగూడదని తెలియదు వెధవలకు. పెద్దపదవులు ఆక్రమించాలంటే, యిట్లా ఏడిస్తే యేమౌతుంది.

రంగ:_ఔనండి. తాము చెప్పిందంతా యథార్థం. ఏగాలికి ఆచాపలాగాలిగాని యదార్థం ఎందుకు పనికివస్తుంది చెప్పండి. అబ్బాయికి యెక్కువగా ప్రపంచానుభవం లేదు. అందుచేతనలా తూలిపోయారు.

రఘు:_ తూలిపోవడమేమిటి? వారి మాయలకులోబడి పోయారు అనండి. కష్టజీవులట, దొంగ వెధవలు.

రంగ:_ ఔనండి! ఎంతదొంగముండావాళ్లు కాకపోతే యింతతంతుజరిపారంటారూ.

రఘు:_ నిజమేనండి శర్మగారూ, ఈ ఉద్రేకంలోవెళ్ళి వాండ్లు ఫ్యాక్టరీముందు యేమి సాగిస్తారో వెళదాంరండి (అని యిద్దరులేస్తారు - తెరలో భిక్షుగాని గీతం)

భిక్షు:- (తెరలో గీతం) ధర్మనీతికై పోరాడె
నిర్మల జీవులకి జయం విజయం
తూలిపోయినా
అశాంతి జీవిత మంతరించునోయీ.
శాంతిలేని యీజీవిత
మెప్రాంతము నుండదురా!
ప్రజావాహినీ పొర్లిననాడు
నాడు నాడుతే నాడుబూతొలగి అంతరించునురా!
ధర్మనీతికై పోరాడే
నిర్మలజీవులకి జయం విజయం

స్వేచ్ఛాప్రసూనము చిందింపుటకు
స్వతంత్రకై పోరాడే పేదజీవులను
ప్రపంచమంతయు పొంగునురా!
పేదలధాటిని చవిచూచిన రాజ్యాలలో
ప్రజాజ్యోతులు చూడావా!
ధర్మనీతికై పోరాడే
నిష్కలజీవులకి జయం విజయం

రఘు:— ఈ వైపువెళ్ళితే ఆముష్టిముండాకొడుకు యెదురు వచ్చేలాగుంది. ఈ వైపు వెళ్దాంరండి. (వెళ్లుదురు — తెరపడును)

నాల్గవ రంగము

(నరసయ్య యిల్లు - మంగమ్మ తిరగలి త్రిప్పుచుండును - రాజమ్మ బియ్యం చెరుగుతూఉండును - తెర లేచును)

మంగ:— రాజమ్మా! మీఅయ్య యింకా రాలేదేం సద్దుబువ్వ చల్లారిందిగా?
రాజ:— వస్తూనే ఉంటాడేఅమ్మా! ఏదన్నా బజారులో మాట్లాడుతున్నాడేమో?
మంగ:— బువ్వ సంగతి మరచి పోయే మాట్లాడడం.
రాజ.— ఇవ్వాళ నువ్వు వడ్డిస్తావని ఆలస్యం చేస్తున్నాడేమో?
మంగ:— ఇన్నాళ్లు కూతురు కందిపోతుందని, మడ్డిగ చేసి కాడనుంచి మంటబెట్టినంటే వరకు చూడకొని, యింత బువ్వేయిందమంటుంటే, ఇవ్వాళ అట్టాగాదుగా
రాజ:— ఆమాటే నేననేది.
రమేశ్:— (తెరలోనుండి) నరసయ్యగారూ! నరసయ్యగారూ!
మంగ:— శాస్త్రియ్య కొడుకులాగుండాడు, పిలుచుకరా రాజా.
రాజ:— నువ్వే పిలవ్వేఅమ్మా!
మంగ:— అంతే! మాటకు మాట
రమేశ్.— (తెరలో ఉండే) నరసయ్యగారు! నరసయ్యగారూ!
మంగ:— ఆ! లోపలికి రా! అయ్యా!
రమేశ్:— (ప్రవేశించి) నరసయ్య లేరూ?
మంగ:— పొద్దునంగా వెళ్లాడు నాయనా! యింకా రాలేదు. వచ్చేస్తుంటాడు.
రమేశ్:— అన్నానికి యింకా రాలేదా?
మంగ:— నిలుచోనే మాట్లాడుతుండావా బాబూ! రాజీ! ఆబల్లవెయ్యి తల్లీ — అలా కూర్చోండి.

రాజ:– (బల్ల వేస్తూ) కూర్చోండి మా నాన్నగారు త్వరలోనే వస్తారు.
మంగ.– ఎందుకు బాబు వారు?
రమేశ్;– కొద్దిగా మాట్లాడవలసి ఉంది. మీకు శరీరం బాగుందా అండి.
మంగ;– కొద్దిగా నెమ్మదించింది. ఈరోజో రేపో వాళ్ళయ్య పట్నమెళ్ళి తమదగ్గర కొందామనుకుంటున్నాడు నాయనా!
రమేశ్:– పట్నమెందుకు మంగమ్మగారూ!
రాజ:– మా అమ్మ నగదు అమ్మిరావటం కోసం.
రమేశ్:– ఏమొచ్చిందంత కష్టం! ఆపని మాత్రం చెయ్యకండి.
మంగ:– మరి మక్తాకిస్తులు – ఎట్టాగయ్యా బాబు?
రమేశ్:– దానికి నేను ఉపాయం చెప్తా!
రాజ:– మీరు చెప్తానంటే మేము వినమంటామా?
రమేశ్:– మీ నాన్నను రానివ్వు అంతా ఆయనతోనే చెప్తా.
రాజ;– ఏం మాతో చెప్తే?
మంగ;– మీ అయ్యతోనే చెప్పనియ్యవే. పిల్లా మనకెందుకా సంగతి. అంతేలే నాయనా!
రాజ:– మనం మనుష్యులం కామా? ఆడవాళ్ళమనియేనా?
రమేశ్;– ఆమాట నేనన్నానా! ఆడవాళ్ళుకూడా అన్నింటికి అర్హులని నాకు తెలుసు.
రాజ:– తెలిస్తే ఆచరించకుండా అదుపులో పెడదామని చూస్తారేం.
మంగ:– ఏమిటే రాజమ్మా! అబ్బాయితో గొడవెట్టుకుంటుండావ్. బాబుకేం తెలియదులే నాయనా.
రమేశ్:– గొడవేముంది లెండి! ఇంకా నరసయ్య రాలేదే!
మంగ:– ఏమే రాజమ్మా! అటు చూడు అయ్య వస్తుండాడేమో?
రాజ: (తొంగి చూచి) నాయన వస్తున్నాడు లెండి,
నరస:– (తలపాగా తీసుకొంటూ కర్రతో ప్రవేశం) దణ్ణాలు చినబాబుగారు. ఏదో పనిమీద వచ్చారు.
రమేశ్;– ఇలా చూచి వెళ్ళదామని వచ్చానండి.
నరస:– నేనూ వద్దామని ప్రయత్నిస్తున్నా బాబు. ఒకటాని కొకటి కలిసిరావండే! కబురైన తెచ్చిద్దామనుకుంటుండా.
రమేశ్:– నేనా నిమిత్తమై రాలేదండి. మీరు ఆదుర్దా పడకండి నరసయ్యగారు.
రాజ:– పెదబాబు పైకం గురించి నాలుగైదు కబుర్లంపేశే . . . అయ్యా!
రమేశ్;– ఔను! మా నాన్నగారు కబురంపి వుండవచ్చు. కాని . . . నేనందుకు రాలేదు నరసయ్యగారు ఏదో మిమ్మల్ని పరామర్శించి పోదామని వచ్చా.
మంగ;– ఔను. ఇందాకటినుంచిగూడా చినబాబు అట్టాగే చెప్తుంటే మీ అవ్వ గోడేందంట?
నరస;– నీకు శాస్త్రమంతా బహు తెలిసినట్టు. తెలిసిన దానికి మల్లె చెప్తుండావ్.
మంగ:– నా ముఖం. నాకేం తెలుసుండులే, యేది తెలిసినా మీ అబ్బాకూతుళ్ళకే.

రాజ:- అదికాదే అమ్మా! మాకు తెలియకుండా నీకేమైనా ముందుగా చెప్పాడా?
రమేశ్:- రాజమ్మా! నీమీదంతేగా నేవచ్చింది ఆమె కిలా చెప్పావంటావు.
మంగ:- చూడు నాయన! వీళ్ళిద్దరూయేకమై నన్ను అన్యాయము చేస్తుండారు.
నరస:- ఏమిటిబాబు! తమరొచ్చినపని.
రమేశ్:- ఏమీ లేదు నరసయ్యగారు. మీరు బండి సొమ్ము అమ్మదలచినట్లు విన్నా!
మంగ:- ఔను బాబయ్యా! అందుకే నేను బండిఅమ్మపెడ్తన్నా!
రాజ:- నిజమేనండి. రేపే పట్నం మెళ్ళా లంటున్నాడు మానాన్న.
నరస:- ఔను బాబయ్యా! అందుకేగా రేపు సంతలేకన్నా పెద్దయ్యకు పైకం పంపుదా మనుకుంటున్నా!
రమేశ్:- మీరెంతమాత్రం - అలా బండి - సొమ్ము అమ్మకండి. మరలా కూర్చుకోవడం చాలా కష్టం.
నరస:- మరి యేంచేసేదయ్యా! యింకోదారి కనపడ్డంలేదయ్యో.
రాజ:- దానిని గురించే నా మీరు చెప్పేది.
మంగ:- ఎందుకు అంత తొందరపడతావ్. చెప్పేలోగా?
రమేశ్:- నేను కొంత పైకమిచ్చి వెళ్ళుతా. అది నెమ్మదిమీద నాకు పంపుతూ ఉండండి. ఇప్పటి వాడావిడి సదుర్కోండి.
నరస:- అప్పే. వడ్డీ పెరిగి పోతుందనుబాబూ?
రమేశ్:- అప్పేగాని ---- వడ్డీతో నీకు నిమిత్తంలేదు. ఇచ్చిన పైకంమాత్రం వాయిదాల ప్రకారంమాత్రం చెల్లిస్తూ ఉండండి.
మంగ:- సువ్వెక్కడ తెస్తావుబాబయ్యా!
రాజ:- బ్యాంకులో తీసుకవస్తారా? కొద్దివడ్డీ చాలునాయనా!
రమేశ్:- ఔను మొన్న నే తెచ్చాను. మీయిబ్బందిని చూస్తూ యెలా ఊరుకుండేది.
మంగ:- మాపాల దేవుడవునాయనా!
నరస:- మీరుయట్టాచాద్దామంటే అట్టాగే చేద్దాం బాబయ్యా!
రాజ:- ఆ పైకంతీసుకొని నెమ్మదిగా యిస్తూండేది.
రమేశ్:- ఇదిమంచి పద్ధతి నరసయ్యగారు. ఇలాగే చెయ్యండి. మొన్న వెంకమామగారికి కూడా ఇలాగే యిప్పించా. యిదిగో పైకం, వందరూపాయలనోట్లు యిరవై. రెండు వేలన్న మాట. (జేబునుండి తీసియిచ్చును.)
నరస:- లెక్కపెట్టి తీసుకో తల్లీ.
మంగ:- తీసికోవే రాజమ్మా.
రాజ:- తగ్గించియిచ్చేరు బాగా లెక్కపెట్టండి.
రమేశ్:- నేను లెక్కపెట్టినతరువాత నీవుమీనాన్న లెక్కచూసుకోండి,
నరస:- నేనెందుకులే అమ్మా! నీకన్నా నాకుమాత్రం ఏం తెలుసు నీవేతీసికో.
రమేశ్:- (ఇస్తూ) ఒకటి-రెండు-మూడు (20వరకు లెక్కించి) సరిపోయిందా! మరలా లెక్కపెట్టుకో.

రాజ:— ఎందుకులెండి — — (లెక్క పెట్టి) సరిపోయిందిలెండి.
మంగ:— సరిపోయిందంటూనే లెక్క పెట్టావుగదే రాజమ్మా!
రమేశ్:— అదేందిలెండి. డబ్బుదగ్గరేమిటిలెండి మర్యాదలు. లెక్క చూచుకోవడం మంచిది
నరస:— అదేందిలే బాబయ్యా! అట్టాగంటాను. మామీదమీకంత నమ్మకముంటే
మిమ్మల్ని నమ్మకపోవడమేంది?
రాజ:— తగ్గితే నేనుతీసుకొన్నట్టు అనుకోరు.
సుబ్బన్న:— (ప్రవేశిస్తూ) ఏమిటిరాజమ్మా! తీపులుతీసుకొంటుండావ్. మాచిన్నయ్యా
వచ్చిండాయిటు.
రాజ:— చాలదు కండ్లుంటే చూడలేవు.
మంగ:— ఎందుకే అంతగడుసుగా మాట్లాడుతావ్.
సుబ్బన్న:— బహు ఎగిరిపడుతుండావే. యెగురుఅణిగిద్దిలే బాబయ్యా పెదయ్యకోప్పడు
తుండాడు. నీకోసంమందిరానికెల్లి వచ్చిండ. యింటికెల్దాం పదండి.
నరస:— ఎందుకంటి కోప్పడుతుండాడు.
రమేశ్:— ఆయన యెప్పుడూ అంతేలెండి.
రాజ:— మాగురించి మాటపడకండి.
సుబ్బన్న:— వాడు— వాడుంట్లే పయేటోడు వచ్చాడు. యేందో చెప్పిండు. అప్పటినించి
పెద్దయ్యా చింతనిప్పయిండు.
రమేశ్:— మీలెక్కల కష్టమేమిమ్మా కాపాడుతుంది. ఇంకవస్తా. రా సుబ్బన్నా.
సుబ్బన్న:— వస్తాం. మంగప్పా. మావోగ్ పెదబాబుకు పైకంపంపండోయ్ (రమేశ్
సుబ్బన్న వెళ్ళుదురు.)
రాజ:— సాయంత్రం పైకం యిచ్చివస్తాడు మామా అయ్యా.
నరస:— చూసావా! మంగా! చిన్నయ్యకు త్వరగాడబ్బుసద్దితే!
మంగ:— చిన్నయ్యా చాలామంచోడు. ఆ అయ్యకు శుభాలుకలగాలి. సరేగాని మీరు
కూటికిలేవండి. అమ్మో! కూకోకపోతే నాలుగుబాగలు దారంతీయరాదు, లేండి
బువ్వేత్తాను (ఇద్దరు పోవుదురు)
రాజ:— (పాటము త్రిప్పుచుగీతం) శుభ. శుభోదయం

జీవితశోభ మహోదయం
పేదలపాలిట భాగ్యోదయం
పేదజీవుల జీవితశోభ
ప్రపంచ విప్లవ విజయోదయం శుభోదయం
కార్మిక దేశము - కర్షకరాజ్యము
భారతదేశపు భాగ్యోదయం
శ్రమజీవుల్లారా! శ్రమజీవుల్లారా!
పేదజీవుల పెన్నిధిరా
భారతదేశం భాగ్యోదయం శుభోదయం

(తెరపడును)

స్వతంత్రభేరి

తృతీయాంకము

మొదటి రంగం

(శాస్త్రిగారి ఇల్లు. పుస్తకము చదువుతూ ఉంటాడు. శర్మ మాట్లాడుతూ ఉండగా తెరలేచును)

రామ:- మా వాడు రఘునాథరావుగారికి ఎదురు నిలబడేటంత తెలివైనవాడు కాడని నీకు తెలియదూ శర్మగారూ! వాడు పట్టి పిచ్చి సన్యాసి.

రంగ:- మన బిడ్డ మనకట్లాగే ఉన్నా. ఎందుకనో రఘునాథరావుగారి మనస్సు మా సన్యాసి మీదికి పోర్లింది. కాబట్టే నేను యింత శ్రద్ధ వహించడం. పైగా నీవు సర్ది చెప్తావని తలంచాను.

రామ:- సరిదిద్దకేం. మనవాడిని యీ వాగంగోజులు బయటకు కదలనివ్వను. వారికి యెదురు నిలబడితే నాకు ఎదురు నిలచినట్టుగదూ?

రంగ:- సరేగాని అనరసయ్య మక్తా యిచ్చాడా? ఈమధ్య మీ వాడు రెండు మూడు మార్లు వాళ్ళ గుమ్మంలో కనుపించాడు.

రామ:- ఔను. మక్తా యింకా యివ్వలేదు. అందును గురించి వెళ్ళి ఉంటాడు.

రంగ:- అందును గురించి కాదు. రైతులందరిని చేర్చి యీ సంవత్సరం పంటలు పండక పోయాయి కదా! మక్తాలు యివ్వలేమని చెప్పమని రైతులందరికీ నూరుతున్నాడు అందుకని రైతులు మక్తాలు సరిగా యివ్వనట్లు కూడా తెలుస్తుంది. రఘునాథరావుగారి రైతులు కూడా యింకా పైకం యివ్వలేదు.

రామ:- ఏడ్చినట్లే ఉంది. వీడి తెలివితేటలు నీయెదురుగానేగా సుబ్బన్న నంపింది. నీవు ఉండు. నాలుగు కూకలేద్దాం. పిల్లసన్యాసి శర్మా! మనం సరిగా చూస్తూ మందలించక పోవాలి.

రంగ:- నేను మాత్రం కాదంటానా! అబ్బాయికెందుకు చెప్పండి ఆ పనుల సంగతి వాళ్ళనొక వెంబడి దువ్వుతూనే వెన్నెముక పట్టి ఊపిరి పీల్చి పాడు చెయ్యాలి. ధర్మపన్నాలు పనికివస్తాయా?

రామ:- నిజమే శర్మగారు! నీమాటలు వింటూంటే నిజంగా రైతులు మక్తాలు ఇవ్వరేమోననిపిస్తుంది. వీళ్లు దొంగముండాకొడుకులు. మొన్న చూశావా? ఆ రామయ్య భూమి కౌలుదీరినా, సుబ్బయ్య, నారాయణ, అంకమ్మ, వాండ్ల భూమి స్వాధీనం చెయ్యకుండా నానాతిప్పలు పెట్టేరటగా?

రంగ:- అది నాదగ్గరకే వచ్చింది. యేదో విధంగా వాళ్ళ పేచీ తీర్చిపారేశాను.

రామ:- నీవుండబట్టి సరిపోయిందిగాని లేకపోతే చాలా గొడవలయ్యేవి.

రంగ:- నాదేముంది లెండి. ఈసంవత్సరం రైతులదగ్గరనుండి మక్తాలు వసూలుజేస్తే మజాఉంది.

రామ:- నామక్తాలకేం భయంలేదు. పైకం యివ్వకపోతే పరజాకట్టిస్తా.

రంగ:- మీవాడేమో ప్రజాహితమంటూ రైతుల్ని - కూలీలను లేవగొడుతూంటే నీవు ఎదిరిస్తానంటావు.

రామ:- మీరు మరలా ఆమాటనకండి. మావాడికి సరిగా ప్రపంచానుభవం లేదుశర్మా! వాడ్ని నేను సరిచూచుకుంటాను. నీవూ - చెబుదువుగాని.

సుబ్బన్న:- (ప్రవేశించి) వస్తుండాడు - చిన్నయ్యబాబుగోరు.

రామ:- నీవుపోయి ఇంతసేపు యేం ఏడుస్తున్నావ్?

రంగ:- వీడు పట్టె సోమరి లాగున్నాడే?

సుబ్బన్న:- ఔనండి. నేనూ.. శాంబల యింటికాడకనూ ఉండేది. అన్నీ నేర్చుకొని యేడుత్తుండా.

రామ:- నోరుముయ్యరా వెధవా.

సుబ్బన్న:- (నోరు చేతితో మూసుకొని) మూసుకున్నానండి.

రంగ:- అరె దరిద్రుడా!

సుబ్బన్న:- దరిద్రుణ్ణి కాబట్టే భూారి యింటికాడబడి. వారిచేత, మీచేత, యదవ గిడప అనిపించుకోటం.

రామ:- ఒరేయ్! ఇంతకూ అబ్బాయేడిరా?

సుబ్బన్న:- (చెయ్యిముఖముమీన పెట్టిచూచి) ఆ! అదుగో చిన్నయ్య వత్తుండాడు.

రమేశ్:- (ప్రవేశించి) ఏమిటినాన్నా యింత అర్జంటుగా పిలిపించావు.

రామ:- ఏముంది. ఎప్పుడు కోయమ్మ కాకిలాగా ఊళ్ళో తిరగడంతప్ప, యింట్లో మాట మంచి పట్టకపోయే.

రమేశ్:- నీవు చెప్పేది యేదికాదన్నాను.

సుబ్బన్న:- ఔనుబాబయ్యా! చిన్నయ్య యేం చెయ్యటంలేందే!

రామ:- నీవూ చేస్తూనే వున్నావు. దొంగవెధవ! (రమేశ్‌తో) నీకోసం యిందాకటి నుండి రంగశర్మగారు వేచివున్నారు.

రమేశ్:- నాకోసమా?

రంగ:- ఔను నీకోసమే.

రమేశ్:- ఏం! పనిమీదా?

రామ:- మన పనిమీదనే! ఇతనుయెప్పుడూ మన మేలుకోరేవాడునాయనా! అందుకని.

రమేశ్:- ఏమిటది బాబూ! ఆపని.

రంగ:- అలా కంగారెందుకు?

రమేశ్:- ఇందులో కంగారేముంది? ఇంత అర్జంటేమిటా అని.

సుబ్బన్న:- (మనసులో) ఈదొంగనాయాలు ఇందాకట్నుంచి పెద్దయ్యను దొంగ కూతలు చెప్పి – ఇప్పుడు మాట్లాడుతుండాడు.

రాము:- ఏమీ లేదు అలాకూర్చో చెప్తా.

రమేశ్:- ఏమిటి నాన్నా? (కూర్చొనును)

రాము:- నాకు తెలుసు నాయనా! నీవు నాకెప్పుడూ ఎదురుచెప్పవని – కాని...నీమీద రఘునాధరావుగార్కి కోపంగా ఉందట.

రమేశ్:- ఎందుకు? నేనేంచేసేను ఆయనను? ఆయన పదవులకు దేనికి నేనుపోటీచెయ్యలేదే

రంగ:- చేసేమటుకు చిన్నవారి కెవరిస్తారు. కాని – నీవు మొన్న కూలీల సమ్మెను ప్రోత్సహించావని, శంకరంను అండగా నిలబడ్డావని తెలుస్తుంది.

రమే:- ఇందులో తప్పేముంది? కూలీ చాలడంలేదు. వారికి ఆరోగ్యవసతులు కావలయునని వారు సమ్మె చేస్తున్నారు. శంకరం నాకు చిన్నప్పటి స్నేహితుడు. మందిరంలో కలుసుకుంటూఉంటాం. ఆయన కోప్పడేంత తప్పులేదే.

రాము:- అదిగాదురా అబ్బాయి. నీవే సమ్మెలేపినట్లుగాను, శంకరంకూడా నీవే చెప్పి సమ్మె ప్రారంభించినట్లుగా యెవరో గిట్టనివాండ్లు చెప్పిఉంటారు. అందుకనే—ఆయన మనవాడుకాబట్టి శర్మను పంపించాడు.

సుబ్బన్న:- (మనసులో) ఈ పయేటోడు ముసలోణ్ని చేసి పెద్దయ్యను బోల్తాకొట్టించి చిన్నయ్యకు బుద్ధి చెప్పాలనుకుంటుండాడు. బుద్ధితక్కువనాయాలు. యీడికి దేకూడు_ఇక్కడిమాట అక్కడా_అక్కడిమాట యిక్కడా చెప్తా తగువుపెడుతుంటాడు.

రమే:- అదికాదు నాన్నా! నేను చెప్పిచేయించాలా? ఎవరి ఆకలిసంగతి వారికి తెలియదు? ఎవరికష్టసుఖాలు వారివి. వారి కష్టాలనుగురించి వారు సమ్మె చేస్తున్నారు.

రంగ:- రమేశ్! నీమేలుకోరి చెబుతున్నా. మనంమనం ఒకటిగాని, యీ పూటికిలేని కూలీకుంకలు, గాలికిపోయే గ్రామరైతులు మనకెందుకు; వారిని మాటాలతో ఆదరిస్తూ, పనులలో బెదరిస్తూఉండాలి. లేకపోతే మన నెత్తికెక్కి కూర్చుంటారు.

రమే:- కూలీలంటే తీసిపారేయకండి. వారు చేయికదపకుంటే యీ లోకము ఘడియ ముందుకుదొర్లదు. రైతులంటారా, వారుకష్టించిపండిస్తే మనం సుఖంగాఅనుభవించుతూ వారిమీద ఆధారపడిఉన్నాము. అలాంటప్పుడు వారిని అన్యాయం చెయ్యటం చూస్తూ సంబంధంలేకుండా ఎలా ఊరుకోమన్నారు చెప్పండి? నేను మటుకు ఏంజేస్తున్నాను వారికి సహాయం?

రాము:- మొన్న రైతులందరికి మక్తాలు యివ్వవద్దని చెప్తున్నావటగా? పంటలు యెక్కువ పండితే మనకిస్తారా పిచ్చివాడా?

రమే:- ఔను నాన్నా! అంతా వరదకుపోతే యెక్కడతెచ్చియిస్తారు వారుమాత్రం. వారు సలహా అడిగితే భూస్వామికి చెప్పుకొని మక్తాలు తగ్గించేవిషయం ఆలోచించమన్నా. అంతేమాత్రమునకే యివ్వవద్దన్నట్లా?

రంగ:— ఈవార్త రఘునాధరావుగారి జవాను చెప్పేడు. వారి రైతులుకూడా యింకా పైకం యివ్వలేదట! మీరు యింత భూమిబుట్ర కలవాళ్ళు నీకెందుకు చెప్పు' యీగొడవ. మీ నాయన పెద్దమనిషియని పిలిపించుకొంటున్నాడు. నీవూ అదే దారిన నడవడం మంచిది.

రమే:— అంతకన్నా నేనూ మరేంచెయ్యడంలేదు. మీరు నన్ను గురించి వేరే ఆలోచించనవసరంలేదు. మందిరంలో పనిమినహా నాకు యింకే యే పెద్దలతో సంబంధముండదు. పచ్చేయీ తగాదాలకు నాకు సంబంధంలేదు.

రామ:— గట్టిగా చెప్పునాయనా! శర్మగారు మంచివాడు. వారిమాట కెదురుండదీ వూరులో. వారి మాటప్రకారం నడుచుకుంటే నీకు నాకుకూడా అండగా ఉంటాడు.

రంగ:— శాస్త్రిగారూ! యింక వస్తాను. మీరు మందలిస్తు ఉండండి. రమేశం జాగ్రత్తగా నుసలుకొంటూఉండు. నీవు వారితో సంబంధముంచుకొని పెద్దలతో విరోధం పెంచుకొనకు. (పోవును)

సుబ్బన్న:— (మనసులో) పోరా తప్పుడుమాటలు చెప్పే డాఫరోడా!

రామ:— ఏరా రమేశ్! ఎందుకంత దీర్ఘాలోచన? యీ పిచ్చివ్యవహారంలో నీకెందుకురా సంబంధం పెట్టవాళ్ళతో తగాదాలా? రఘునాధరావుగారు మినిష్టరీలో గూడా మంచి పలుకుబడిగలవాడు. ఏదైనా చెయ్యగలడు?

రమే:— మంత్రివర్గంలో పలుకుబడి ఉండగానే పేదలపైన పెత్తనం చలాయించమని ఉందా? వాళ్ళను అన్యాయం చెయ్యడం నాకిష్టములేదు నాన్నా! మొన్నటికి మొన్న రంగశర్మ నరసయ్య వ్రాసియిచ్చినట్టుగా సుబ్బారావు పేర నోటు పుట్టించాడట!

రామ:— అవునురా! దానిసంగతి నీకెందుకు?

రమే:— మన రైతుకు యింత అన్యాయం జరుగుతుంటే యెలా చూస్తు ఊరుకుంటాం? మీరైనా ఆలోచించండి. మన మర్యాదలతోటే చస్తూఉంటే...

రామ:— ఇంకా చావాలరా! నీకేం తెలుసు వారితరహా. అలా చేస్తూఉంటేనే యింత మాత్రం అణిగి ఉంటున్నారు. లేకపోతే అన్నివ్యవహారాలు వాండ్లవే. తీర్పరులు వారేయవుతారు. ఒరే సుబ్బన్నా! చూస్తు నిలుచున్నావ్. పోయి నరసయ్యను పిలుచుకురారా!

సుబ్బ:— మీరుచూస్తుంటే కనబడదామని నిలుచుండాబాబు. ఇంకయెళ్తా. (పోవును)

రమే:— ఔను నాన్నా! ఇంత అన్యాయంగా ప్రవర్తించడం ధర్మంగాదేమొ

రామ:— ధర్మాలు తగలడ్డాయిగాని యింక లేచిరా! పొద్దెక్కిపోతుంది.

(ఇరువురు వెళ్లుదురు — తెరపడును)

రెండవ రంగం

(శంకరంయిల్లు - బల్ల - కుర్చీఉంటాయ్ - చాపమీద శోభ లేసు అల్లుతూ ఉండును)

శోభ:- (గీతం)

ధర్మచక్రం దొర్లుచువచ్చి
దరిద్రుం నడచింది - స్వతంత్ర మిచ్చిందా?
స్వతంత్రమంటే యిదియేనంటూ
సాక్షులపిల్చింది
పెద్దల స్వతంత్రమూ!
పేదల మాడ్చింది
పేదలనించే స్వతంత్రవాదను
భేరీమ్రోగిందా?....ధనాధనాధన భేరీమ్రోగిందా?
స్వతంత్రమంటే .. యిదియేనా?
అహా, హా, హా, స్వతంత్రమంటే యిదియేనా?
కష్టజీవులకు కారాగారాల్
సత్యజీవులకు చావుసుత్రములు
సృష్టించే యీధర్మచక్రందొర్లింది క్రిందపడదొర్లింది ॥ధర్మచక్రం॥

శేఖర్:- (ప్రవేశించి) ఏమిటిశోభ - ధర్మచక్రం దొర్లించుతున్నావా?

శోభ:- నేనుకాదు శేఖరుబాబు. పెద్ద పెద్ద నాయకులు.

శేఖరు:- ఔను వారు వేనినైనా దొర్లించు సమర్థులు.

శోభ:- అందుకనే కష్టజీవులకర్మలు పండి కారాగారాలు చూడవలసి వస్తున్నది.

శేఖరు:- అదివారి తప్పుకాదు శోభ.

శోభ:- ఔను శేఖరుబాబు! చచ్చినట్లు వారు చెప్పినట్లు. బానిసత్వానికి లోబడి సౌఖ్యంగా జీవించే కూలీప్రజానీకంకు యింకా కలుగలేదు. అలా చేయక పోవడం పేదల తప్పే!

శేఖరు:- సమయమునుబట్టి సంచరించాల కాని....

శోభ:- ధనవులకాసించి తెరచాప లెత్తుటకు మేమేం పెద్దవాండ్ల [illegible] కాదు. యదార్థంగా కష్టంచేసి జీవనం చేవారికి సమయాసమయాములతో [illegible]

శేఖరు:- ముక్కుకు సూటిగా ప్ర[illegible] మాటాడుకుంటుంది?

శోభ:- ఉన్నయదార్థా[illegible] ప్రభుత్వమే ఏమంటుంది. పైగా పేదవాళ్లను పాదాలక్రింద నలచివేద్దామనే పెద్దవారనుకుంటారా?

శేఖరు:- అట్లని పేదవారు ఊరుకుంటున్నారా?

శోభ:- ఎన్నాళ్ళూరుకోగలరు బాబు. కడుపులో పేగులు కనిపిస్తోవుంటే, కడుపు నిండా గంజి పొయ్యండయ్యాఅంటే - కాలుస్తాం, పేలుస్తా మంటుంది యీ ప్రభుత్వం. పెద్దలకు ప్రభుత్వమవత్తు. యింక పేదలకు స్థానమెక్కడుంది చెప్పండి. వీరెంత యెదురుతిరిగినా యేం చెయ్యగలుగుతున్నారు?

శంక - రమేశ్ ;- (ప్రవేశం) ఇలా కళ్ళు మూసుకొని వున్నా న్నాళ్ళు యేం చెయ్యాలంతల్లీ!

శోభ;- ఎందుకన్నయ్యా! అలాంటావ్. కష్టజీవులు కళ్ళు తెరిచారు. వారి కండ్లలో రక్త రేఖలు గోచరించుటలేదా!

శంక:- చూచాను తల్లీ! వారి హృదయాల్లో ఉద్రేక ముప్పొంగి, యేకమయి పిడికిలి బిగించిననాడు హిమాచల పర్వతంగూడా పిండిబండారమై పోతుంది. ఇంక యీ పెద్దలకు ప్రభుత్వములో స్థానముండదు.

రమేశ్ ;- స్వార్థపరులు నశించిన పిమ్మట సర్వత్యాగశీలురగు పేదలచే స్వతంత్ర నవ భారత స్వరాజ్యలక్ష్మి విజయ వారితులిస్తుంది.

శేఖరు;- ఏందుకంత ఉద్రేక పడతారు. మనచే విజయం చేకూరుతుంది. శోభ హృదయంలో భావా లెలాంటివోయని పరీక్షిస్తున్నా

శోభ;- నాహృదయమెన్నడూ పౌరుష హీనమైన పనికిపూనదు. పుట్టినది పెద్దవారింటనైనా పౌరుషంగా పెరిగే పేదల్లోనిలచాము.

శంక;- శోభా! ఉద్రేక పడుతున్నావా? మాట్లాడేది శేఖర్ బాబుతో, వారు పేద జీవుల నాహ్వానింపవచ్చిన పెద్ద వంశస్థుడు.

రమేశ్ ;- కాదని ఆమెమాత్రం చెప్పలేదుగా. కాని ఆమెహృదయోద్రేకము మనకగుపించింది.

శంక;- అయితే అలా ఉద్రేక పడవచ్చునా రమేశ్ బాబూ.

రమేశ్ ;- ఆవుద్రేకానికి యెసరు కనుపించరు.

శేఖరు:- ఈ వ్యవహారాని కేంగాని...యీపూట యెవరువచ్చారు ఫ్యాక్టరీకి శంకరం.

శంక:- ఇంకెవరు వస్తారూ! రంగశర్మగారే పోలీస్ వాన్ తో ప్రత్యక్షం

శేఖరు:- మా నాన్నగారు యెందుకు రావడంలేదో తెలియడంలేదే?

రమేశ్ :- అయిదు రోజులనుంచి గుండెనొప్పిగా ఉంది సరిగా రాలేక పోతున్నారట

శోభ,- అయితే మటుకేం ఫ్యాక్టరీపై గ్రహాంగామాకు ప్రవేశము రంగశర్మ, ప్రాంగణం దాటకపండా ఫోనుద్వారా ప్రయత్నాలు చేసేది రఘు నాథరావు గారు.

శేఖరు:- మనవారంతా అక్కడే ఉన్నారా ?

శంక:- ఆ! అక్కడేవున్నారు. కాని యీ రోజుమమ్మల్ని అక్కడ ఉంచే ప్రయత్నం వుగుపడలేదు. రంగశర్మగారి దగ్గర.

శోభ:- ఉగ్రనరసింహులైనాడా ?

రమేశ్ :- ముఖ్యంగా కూలీలమీదకు పోలీసులాఠీ తోలించుపూనుకొన్నాడు. మనం కూడా పోదాం రండి శేఖర్ బాబూ!

శేఖరు:- అందుకు నాతో భయ్యంలేక ముందుకు నడిచి పోదాం.

(తెరలో) శంకరయ్యా! శంకరయ్యా!

శంక:- ఆ! వస్తున్నా.........(పోవును)

శేఖరు:- అది మాయింటి జవాను కంఠంలాగుందే!

శోభ:- తమకు పిలుపు వచ్చిందేమో?

రమేశ్:— రాజీ పడదలచాడేమో ననుకుంటా

శోభ:— అది ధనవంతులకుండని గుణమని మీరేఅన్నారే!

శేఖరు:— అయితే పిలుపు నేనందుకోనుగా

శోభ:— ఎంతైనా తండ్రికదా! నాకోసం మీనాన్నను తిరస్కరిస్తారా?

శేఖరు:— నీకోసంకాదుశోభ. మా ధ్యేయం పేదజీవుల జీవనభృతుల నాశించే స్వతంత్ర హక్కులకోసం. తండ్రినే కాదు. సర్వం త్యజించదలచాను.

రమేశ్:— నీ పట్టుదలయే పేదజీవులకు విజయం ప్రసాదించుతుంది.

శోభ:— తమ హృదయాన్ని తెలియక పొరబడ్డాను శేఖరుబాబూ!

శంక:— నేనూ పొరబడ్డాను రమేశ్ బాబూ!

శోభ:— ఏమిటూ పొరబాటు.

శంక:— మాహక్కులను ప్రసాదించదలచి పిలుపు వచ్చిందనుకున్నా

రమేశ్:— అయితే దానికి భిన్నమా?

శంక:— భిన్నమేముంది. శేఖరుబాబుకు పిలుపువచ్చింది.

శేఖరు:— నన్ను పిలుస్తున్నారా?

శోభ:— నేను ముందుగానే చెప్పేనుకదూ?

రమేశ్:— ఎందుకొరకు, ఏమిటివిషయం?

శంక:— ఎందుకొరకేమిటి రఘునాధరావుగారికి యీపూట ఆయాసం జాస్తిగా ఉందట శేఖరుబాబును చూడవలయునని కోరుతున్నారట.

శోభ:— పోయి రండి.

శేఖరు:— అది యెలా కుదురుతుంది. ఈ వ్యవహార మాటో యిటో తేలవలయునుగదా!

రమేశ్:— ఇప్పటి కిప్పుడే తెమిలే వ్యవహారమా?

శంక:— ప్రమాదమేమో? పోయి కనుపడి మాట్లాడండి. వ్యవసాయమునకు దీనికి సంబంధ మెక్కడ?

శోభ:— సంబంధము లేకేమిగాని... ఈ అవస్థలోనైనా ఒప్పుకొంటారేమో?

రమేశ్:— అలా యెప్పుడూ జరుగదుశోభ. ఆభావము కలుగక నేడుండాలి. కలిగిన యింకపోదు.

శంక:— ఎందుకైనా మంచిది. ఇప్పట్టికి మీరు వెళ్ళిరండి.

శోభ:— ఈ పరిస్థితులలో యెక్కడికి వెళ్ళడం మంచిదికాదేమో?

శేఖరు:— నేను వెళ్ళేది మాయింటికి.

రమేశ్:— అయినా జాగ్రతగా మసలండి నాన్నగారిదగ్గర

శంక:— నేనూ రానా?

శోభ:— నీవు పోతే మరీ కోపపడుతారు. అన్నయ్యా!

శేఖరు:— నేనే వెళుతాను. మరేంభయంలేదు. మీకు విజయసూచకం కనుబడుస్తాడా, మీకు కబురంపుతాను, లేదా మరల నేనువస్తాను.

రమే:- ఎంతకాలం మూసివుంచుతారో చూస్తాం. వ్యవహారమొస్తే ఔదార్యం పనికి రాదని చెప్పండి,

శోభ:- ఎక్కువ వత్తుగణపడకండి శేఖరుబాబుగారు!

శేఖ:- సాధ్యమైనంతవరకు సమస్యలు పడగలపని తలుస్తా. అథవా విజయం కలుగనినాడు మరలా యథావిధి ఉరకసేఉంది. మనముంసరం యిక్కడే ఉన్నాము ఫ్యాక్టరీ ముందు యెలాగుంవో?

రమే:- మేము వెళుతున్నామ్ శేఖర్. మీరుమాత్రం యేమైన ప్రమాదంగా వుంటే కబురు పంపండి. మేము కలుసుకుంటాం.

శంక:- నేను కొంత వ్యవధిలో కలుసుకునేందుకు ప్రయత్నిస్తా. త్వరపడి నాన్నాగారిపై తూలిపోకండి. ప్రమాదమొస్తుందేమో ?

శేఖరు:- నాకువెళ్ళడం యిష్టంలేకపోయినా మీప్రోద్బలంవల్ల తప్పిందికాదు.

శోభ:- ఇందులో ప్రోద్బలమేముంది. ఏనాటికైనా ప్రపంచం వేలెత్తిచూపుతుంది.

శేఖర:- అందుకే వెళ్లివస్తానంటున్నాగ.

శంక:- అమ్మాయీ నీవుయింట్లోకెళ్లి పంటప్రయత్నంచూడు. మేం వెళ్లివస్తాం. (రమేశ్ శంకరం, శేఖర్ వెళ్లుదురు.)

భిక్షుకుడు- కుణ్ణివాడు:- (ప్రవేశం గీతం)

ధన్యులు-ధన్యులు మీరెధన్యులోయీ!
ధర్మమునకై పోరాడె ధర్మపురుషులారా
ధర్మనీతితో- ధర్మపాలన చేయగలరండీ
ధన్యులు-ధన్యులు మీరెధన్యులోయి.
న్యాయము-నీతి-ధర్మపథము
సూత్రాలండీ!
ధర్మదేవత మీదీక్షనుచూచి
దాసోహంబందును బాబు
ధన్యులు-ధన్యులుమీరెధన్యులోయీ!
నిర్మలచరితులు - నిత్యకష్టులు
సృష్టిలీలలో - ధన్యతనొందిరి
ధన్యులు - ధన్యులు - మీరెధన్యులోయీ!

కుణ్ణివాడు:- చిన్నమ్మా భిక్షపెట్టుతల్లీ !

శోభ:- వస్తున్నా! దాదా! (భిక్షపెట్టి) నిన్న కనుపించలేదేం ?

భిక్షు:- ప్రొద్దుటి భిక్షతో నుండిపోయాం తల్లీ!

శోభ;అలాఎందుకుచేసావుదాదా.యింకోపూటకుసాంపానింముక నిలవుంచుమంచిదికదూ?

భిక్షు:- ఏపూటకాపూట చాలుతల్లీ! అన్నింటికి భగవంతుడున్నాడు.

శోభ:- కూర్చుంటావా దాదా ?

కుణ్ణి:- వెల్తాం చిన్నమ్మా!

భిక్షు:- లేదమ్మా నీవుపనిలోందరలోవున్నావ్. పారాచిన్నా! (వెళ్లుదురు తెరపడును)

మూడవ రంగం

(జమీందారు రఘునాథరావు మంచంమీద పండుకొని ఉండును రంగశర్మ ఉండును తెరలేచును)

రంగ:- డాక్టరుగార్ని రమ్మని కబురంపేను. చినబాబుకోసం జవాన్ని పంపేను ఈపాటికి వస్తూనేఉంటారు.

రఘు:- నాకు యీ గుండెనొప్పి జాస్తిగావుంది వ్యవహారం తారుమారుగావుంది ఎలా జరుగుతుందో?

రంగ:- మరేం ఫరవాలేదు రేపటికి తగ్గిపోతుంది అబ్బాయిగారు మనసు మార్చుకొని వుంటాడనుకొంటాను మీరుమాత్రం అబ్బాయి అభిప్రాయం కనిపెట్టిచూడండి.

రఘు:- కనిపెట్టి చూసేదేమిటండి వింటాడా సరేవుంది లేకపోతే వాడే చెడిపోతాడు నేను సంపాదించేది వాడికొరకుకదా. అబ్బ, చూడండి యీనొప్పి చాలా గడుసుగా ఉంది ఇదీ యిప్పుడేవచ్చి కూర్చుంది.

రంగ:- డాక్టరుగారు యీపాటికి వస్తూనే ఉంటారు ఇంజెక్షన్ చేస్తే సాయంత్రానికి పోతుంది.

రఘు:- ఏమటయ్యా పోయేది? ఆడాక్టరు తెలివి తగలపెట్టుంది నిన్న యింజెక్షన్ యిచ్చాడు తెల్లార్లు యిచ్చాడు ఇంతవరకు అబ్బ-బ్బ-బ్బ యీబాధ పోయేట్లు వుంటలేదయ్యా!

రంగ:- బాబూ! ఒక్కసారి తగ్గుతుందా? వ్యాధి అన్నతరువాత వరుసక్రమాన తగ్గాలి గాని

రఘు:- ఎందుకింత డబ్బుకర్చు క్రమేణా తగ్గేదానికి, తొందరగా తగ్గేలాగుంటే పండుగైనా ఫరవాలేదు!

రంగ:- అలాగంటే యెలాబాబు! వ్యాధిఅన్నతరువాత వైద్యముండాలిగా?

రఘు:- సరే రోగానికేంలే! అబ్బ, బ్బ, బ్బ-ఇక్ ఆరోగముండాకొడుకులు యింకా పట్టుదలమీదే వున్నారా? ఏదైనా దారికొచ్చేలాగున్నారా? వీళ్ళ దుంపలు తెగ యింత మొండిముండాకొడుకులేమంట?

రంగ:- వాళ్ళయితే యెప్పుడో దారికొచ్చేవాళ్ళండి రైతుల సహాయంతో తిండిగడుస్తుంది తిని యిక్కడ పికెటింగ్ చేస్తున్నారు.

రఘు:- మన రైతులలో యెవరయ్యా వీండ్లకు సహాయము చేసేది?

రంగ:- అదేమిటి మీరలాఅంటారు దీనికంతకు మూలవిరాట్ రమేశ్‌గాడు కదండి వాడే వాండ్లకు వాండ్లకు లంకెపదిర్చి యిలా నాటకమాడిస్తు వున్నాడు. లేకపోతే గిద్ద గింజలిస్తారంటారా? ముష్టివెధవలకు ?

రఘు:- బళ్ళో పంతులునైతే తీయించానుగాని కమ్యూనిష్టుని, వీడ్ని యేంచెయ్యటానికి తోచటంలేదు!

రంగ;_ వీడు యేయిస్టుగాడండి ముక్కుకు సూటిగా నడుస్తున్నాడు పిల్లకాకిలాగా పనిచేస్తున్నాడు.

రఘు;_ కొంతవరకు చూస్తే కమ్యూనిస్టులాగుంటాడేమో?

రంగ;_ కాదండోయ్! మొన్న కూలీలు సమ్మె ప్రారంభించే సందర్భంలో మీరు యే రాజకీయపార్టీకి సంబంధముందుకొనక హక్కులకోసం పోరాడండి, ఇదే ప్రజాహితమన్నాడు.

రఘు;_అబ్బా! అమ్మమ్మ! వరల నొప్పివస్తుంది అయితే వీడ్ని యెలాగండి మాయం చేసేది? వీడిమూలాన మావాడు నామాటకెదురైపోయాడు.

రంగ:_ ఎన్నాళ్ళులేండి యీ వెధవల తెక్కిరింపు యేదోవిధంగా యిదీ తేలిపోతే యింక వానిపని పడదాం.

రఘు;_ ఇంకా ఎప్పుడండి శర్మగారు? వారానికి పైబడింది రోజుకు అయిదువందల రూపాయలు నాశనమైనవంటే నమ్మండి. ఇంకా యెప్పుడు దారికిరావడం? నేనుమాత్రం యీ నొప్పితో బాధపడడం జాస్తిగావుంది.

రంగ;_ ఇంతమాత్రమునకే మనసున బాధపడకండి, మన ఆదాయం సంగతి ఆలోచింశారుగాని, వీరి నష్టమునంగతి గమనించలేకపోయారు. రైతులైతేమటుకు యింక రెండురోజులు సాయంజేస్తారుగాని, ఆపైన చేయగలుగుతారంటారా? అప్పుడు వాండ్ల భరతం పట్టవచ్చు.

రఘు;_ ఏంభరతమో, బండలుపడేట్లుంది. మీరు యిందాకటినుండి యిక్కడే వున్నారు. ఫ్యాక్టరీముందు యెలాగుందో, యింక మీరుపోండి. ఎవరువచ్చినా నేను మాట్లాడుకుంటాను. త్వరగావెళ్ళండి వాళ్ళు మూర్ఖంచేసి ఆవరణలోకైనా ప్రవేశించేమూరుల_ఆపైన మావాడు అక్కడే ఉంటే,

రంగ;_ నే వెళ్తున్నాలేండి కాని......అక్కడా తగిన బందోబస్తు చేసివచ్చా ఆవరణలో కాలెట్టితే కాల్చిపారేయమని ప్రభుత్వంవారి ఆర్డరు. ఇంకా కదలడమే? చిన్నబాబు ఉండనియ్యండి, శివుడే దిగిరానీయండి కాలు కదపటానికి వీలులేదు మీరుమాత్రం డాక్టరుగారువస్తే యింజెక్షను తీసుకోండి, చినబాబువస్తే సమాధానపడండి నేవస్తా (వెళ్ళును)

రఘు;_ అబ్బా! యీగుండెనొప్పి చంపేలాగుంది, ఈ మొండిముండాకొడుకుల మాట వినే లెక్కలోలేరు. ఎంతకని తంటాలుపడతాడు యీ రంగశర్మమటుకు యితను పట్టుదలగల మనిషేగాని వేరుగాదైపోయె, మావాడు తెలిసితెలియని వాడు. అంచరిమాదిరే ఆలోచనలేకుండా వారివైపుకురికాడు, మాటలతీపితో వారిని మచ్చికచేసుకోవాలని తెలియని తెలివిమాలినవాడు, ఇలాయదార్థంగా నడిచేవాడు యే రాజకీయపార్టీలోను ఆవగింజకుపయోగపడడు. అబ్బా,బ్బ,బ్బ_ ఇస్ యిందులో యీరోగ మొకటి. బి.ఎ, చదివించి ప్రయోజనం? తెలివిమాలిన వాణ్ని చేసుకొన్నా. వీడు తాబట్టిన కుందేటికి మూడేకాళ్ళు అంటాడు. ఈ ప్రపంచములో యదార్థమునకు తావులేదనేసంగతి మావాడికి తెలియదు పేదలను

రక్షించటం అంటే పెదవులమీద పనిలాగ తలంచావేమో? ప్రభుత్వములో పెద్దలు మొదలు పోలీసులువరకు యీ పేదవారిమీద ఆధారపడి జీవించేమాట యదార్థమె కాని వారిని అణచివుంచాలేకాని ఆదరించితే యింక బ్రతుకనిస్తారా? పలుకు లలో తేనెలొలికించినా పనులలో పెడదారి త్రొక్కాలి.

(తెరలో) బాబుగారూ! చిన్నయ్య వస్తున్నారు.

శేఖరు;- (ప్రవేశించి) నమస్తే నాన్నగారూ!

రఘు;- ఏరా నీకు యిల్లుపట్టలేదు. నేనుగుర్తుకురాలేదుకదూ?

శేఖ;- రాకేం నాన్నా! నేను ఫ్యాక్టరీదగ్గరేవుంటూ, మన కూలీలకు అపాయం కలుగ కుండా చూస్తువున్నా.

రఘు;- ఏమిటిరాబాబూ! నీకు యింకా ప్రపంచసంగతి అంతుపట్టినట్లులేదేమి? మాటలు మాత్రం వారిపట్లలాగున్నా చేతలుమాత్రం మనపట్ల ఉండాలినాయనా! ఇస్! అబ్బా!

శేఖరు:- నాన్నా! మీరు నాకు నేర్పదలచినది యిదేనా? అలా ఆచరించడం నావల్ల కాదు అలా ఆచరించినవారినిచూచినా నా మనసు సహించదు,

రఘు;- అరే శేఖర్. నామాటవిను అంతా నీమంచికే చెప్తున్నా నామాట మీరకు. కన్నకొడుకే మాటవినలేదని పేరుతెప్పించకు అబ్బా, ఇస్.

శేఖ;- నాన్నా! ఏమైన చెప్పు ముక్కుకు సూటిగాలేని నడక నడవనేను. మనలను నమ్మి మనకోసం కష్టంజేసిన కష్టజీవుల కడుపాకలి గమనించాలి వారిశ్రేయస్సు కోరితే, వారు యీ ప్రజావాహిని మనమేలుకోరు వారు ప్రజల అండ పెన్నిధి కదా!

రఘు;- అబ్బాయి శేఖర్! నీకు యీపిచ్చి బాగాపట్టింది. ఇంక వేసవుకాగం లేదా? మీతల్లి చనిపోతూ చిన్నబాబు జాగ్రత్త అంటు అందుకని ప్రేమగాలటి బంగా రంలా పెంచి నిన్ను యీముష్టిముండాకొడుకుల మధ్యకు పంపలేకుండావున్నా యిప్పటికైనా మించినదిలేదు. నీవు యింట్లోనుండి బయటకు వెళ్ళకు నాకు గుండెజబ్బు జాస్తిగా వుంది; ఇవ్వాళో రేపో యిది కాటేసేలాగుంది. మాట మీద గురివుంచు వారి తరఫుకు నడచి తండ్రిని వేరుచేసుకోకు. అబ్బా! బాధ గావుంది.

శేఖర్ ;- ఏమిటి నాన్నా మీరు మాట్లాడేది నాకూ ప్రపంచ పరిస్థితులు తెలుస్తూ వున్నాయ్, అమ్మచెప్పింది ప్రజలను అన్యాయంచేసి నన్ను పెద్దచెయ్యమని గాదు. పేదలను కాపాడి వారిప్రేమ సంపాదించెయ్యమని చెప్పింది. ప్రజలచేతనే ద్రోహిగా తయారుకమ్మన్నదా? నామాటయందు విలువయుంచి మీకూలీల శ్రేయస్సు మీరుచూస్తే ప్రజావాహినిలో మీపేరు చిరస్థాయిగా నిలుస్తుంది.

రఘు;- ఏరా! పెద్దాలేదు - చిన్నాలేదు. ఎదురుచెప్పడం ఆరంభించావు. గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినట్లు నాకు నీతులు - ధర్మోపదేశాలు చేస్తున్నావా? నీవంటి ప్రజా శ్రేయస్కాములు కడపటికి దిక్కులేక చస్తారు. (గుండె చేతితోనదు

మును బాధ పడినయించుమ) అబ్బా; ఇస్. ఇంతవరకు నీకు ఆసంగతి తెలియ దనుకుంటా. తండ్రి మాటవిని తనయుడు, దేశసేవ, ప్రజాసేవల కనర్హుడని విన్నావో లేదో_గమనించుకో నీ భావిని...

శేఖరు;_ గమనించుకొనే ప్రజావాహినిలో పరికాను. ఇంక యీ అధికారులకు నిరంకుశత్వాలకు స్వతంత్ర దేశంలో తావుండదు. ఉన్న నిరంకుశత్వం త్వరలోనే నశించిపోతుంది. అలాటి చీడపురుగులను, ఆశ్రయించి, ఆసాంప్రదాయంలో మునిగి పోయేకన్నా నీవన్న యీ పేద ప్రజానీకంకొరకు ప్రాణాలువదలి దిక్కు_లేక చచ్చినాకూడా మంచిదే. కాని నేనుకోరేది యెవరి విషయమోకాదు. మన ఫ్యాక్టరీ కూలీలవిషయం. ఆమాత్రం వారిమీద దయచూపగూడదూ. పదిరోజులు ఆదాయంలేకుండా ఫ్యాక్టరీ మూసివుకదా వారికిస్తే ఆపదిరోజులు ఆదాయమే కదూ! అంతమాత్రానికి యింతపట్టుదలయా!

రఘు;_ ఒరే శేఖర్! ఇంక నీ వుపన్యాసముఆపు. నిన్ను పిలిపించిది. నీస్వవిషయం మాటాడటానికేగాని ప్రజావిషయములను గూర్చి ప్రస్తావింటకుగాదు. నాకు అన్నీ అర్థమౌతూనే వున్నాయ్ నీవింత ఛాందసుడవనుకోలేదు రానురాను నాకే యెదురైపోయావు ఏ రాజకీయ పార్టీలోగూడా నీవంటిమూర్ఖుడు ఉంటే పతనమై పోతాడు ఈపట్టుదల పనికిరాదు గమనించుకో - భావిభాగ్యస్వామికా! సత్ప్రవర్తనానికి పూనుకోకు, మంచిమాటలు చెపుతున్నా. నేనా వ్యాధిదో పెనుగులాడుతున్నా నావిషయ మాలోచించు నాకునీవు నీకు నేనూతప్ప యింక యీప్రపంచములో మనకు యెవరూ లేర నేసంగతి మరచిపోయావా. నిన్నొక యింటివాణ్ణిచేసి పోదామనుకుంటే కలసిరాకుండా పోతున్నావ్. దరిద్రులతో కలసి తండనాలాడితే మనకుండే పలుకుబడి పతనమైపోతుంది. కూలీలసంగతి కాసించి కలిసుని కాలదన్నకు.

శేఖరు:_ ఈబూటకపు భగవద్గీత నాకెందుకునాన్నా! ఏదైనా చెప్పు నాకు కావలసింది కూలీప్రజాసేవ మేలుగాని నాకళ్యాణ విషయంగాదు. మీఉపదేశాలకు నాహృదయంలో తావులేకుండాపోయింది. దరిద్రజీవుల ఆశాలతలు నాహృదయంలో నాటుకుపోతాయి నన్ [illegible] నా మేలుకోరాలని తలంచితే ముందుగా కూలీ ప్రజానీకం [illegible] వాళ్ళసమ్మెల నాపుచేయించు, ఆ [illegible] పోయికోసం ఆదాయం [illegible] అసలు [illegible] కొంతముంది ప్రజల [illegible] గమనించు.

రఘు;_ [illegible] ప్రేలకు _ గొప్ప ప్రజాసేవకుడవు బయలు దేరావ్. [illegible] యోగ్యుడివని నీమ్ము [illegible].

రంగ:_ (ప్రవేశించి) రఘునాథరావుగారూ! తొందరపడకండి బాబు! చిన్నబాబుది తెలియనితనం అంతమాత్రమునకే మీరు గాఢాంతము చెయ్యకండి. నెమ్మదిగా [illegible]

కాలేజీవదలిన మొదటిరోజుల్లో వారుకళ్లకపట మెరుగనుండా ప్రవర్తిస్తుంటారు

శేఖరు:— ఏమిటండోయ్ రంగశర్మగారు? వకాల్తాలతోటి మధ్యవర్తులతోటి మమ్మల్ని మభ్యపెట్ట నవసరంలేదు. కాలేజీలలో వుంటే ప్రజలకు జరిగే అన్యాయం గమనించలేని జల్సారాయుళ్ళుగా వుంటారనేనా మీ వూహ! ఏమి తెలియనిగా సమాధాన పరుస్తున్నావయ్యా!

రంగ;— అది కాదులేండి. ఏదో నాన్నగారు మీమీద ఆగ్రహ పడుతుంటే వచ్చాను గాబట్టి సర్ది చెబుతున్నా!

రఘు;— వాడు బుద్ధి హీనుడైనపుడు నీవుసర్దిచెప్పినా నేను బుద్ధిచెప్పినా ఏమిప్రయోజనముందిలేండి. పరమఛండాలుడు

శేఖరు;— మాటలు తిన్నగా రానీయండి మీరు చేయుచున్నద్రోహం ప్రజలకు చేసినవాడు బుద్ధిమంతుడా! లేకపోతే ఛండాలుడా? ప్రజలను పీడించి వారిహక్కులను దోచుకొన్న దుర్మార్గులు ఛండాలురుగాని! నేనా?

రఘు;— ఏడ్చావులే వెధవ వేదాంతం! పితృద్రోహానికి పూనినవాడు ఛండాలుడు గాడటరా?

రంగ;— బాబూ! పసివానిమీద యింతకోపము సేయకండి. మీ ఆయాసం ఇంకా జాస్తి అవుతుంది.

శేఖరు;— నీవు నాపితృదేవుడవని చెప్పుకోడానికే సిగ్గేస్తుంది ప్రజాద్రోహం చేసినవారిని పరమఛండాలునిగా భావిస్తుంది ప్రజ.

రఘు;— (గుండె చేతితో నదుముకొనుచు) నాకే యెదురుచెప్తావా. ఇంక నా యింట్లో వుండతగవురా మూర్ఖుడా! ఛో! బయటకుపో! (గుండె చేతితో పట్టుకొనుచు)

రంగ:— బాబూ! ఆయాసం జాస్తి అవుతుంది. ఇంక తాము మాట్లాడకండి.

శేఖరు.— నేను యిక్కడ వుండటానికి రాలేదు. పిలిపించావంటే పిచ్చి కుదిరిందేమోనని వచ్చా కుదిరేదానికి బదులు ముదిరింది.

రఘు;— ఒరేయ్! మూర్ఖుడా నోరుమూయ్. పిచ్చిపట్టింది నీకురా! పిచ్చిగా మాట్లాడుతున్నావు నీవు, యీ పిచ్చితోనే నీవు చస్తావురా!

రంగ;— బాబు అంతమాటనకండి! ఎందుకు పిలిపించారో మరచిపోయి మాట్లాడుతున్నారు.

శేఖ;— ఊరుకునండెను చస్తానా? పిలిపించింది యిందుకే.

రఘు;— యిందుకు కాదురా! మనసులోమాట చెప్పుకుందామని. కాని...నేను అంటుకున్న యీ జాడ్యంపోంది నేను మాత్రం యేంచేయగలను? ఏదో జాడ్యమైన నా మాట జ్ఞప్తికిరాక తప్పదు ఈ కూలీసంకెలు నిన్ను అంపలములలో ఉంచదురా.

శేఖ.— పిలిపించినకారణం చెప్పండి అనవసరంగా నోరుపారేసుకుంటే విలువ తగ్గుతుంది ఆకూలీల పొట్టలుగొట్టికదూ మనం భోగపరాయణులమైంది?

రంగ;— చిన్నబాబుగారు! మీ నాన్నగారి శరీర మస్వస్థంచే మిమ్ము చూడవలయునని యీ కార్యక్రమమంతా మీచేత నడపించుటకు పిలిపించారు.

శేఖ:— ఏమండోయ్ శర్మగారూ! అస్వస్థగావుంటే ఆస్పత్రులున్నాయి ఇంకా యీ అన్యాయకృత కార్యక్రమం నడిపేదానికి ప్రజ్ఞాశాలివి నీవుండగా నేనెందుకు?

రఘు:— ఒరేయ్ మూర్ఖుడా! ఇంక నోరుమూసుకొని బయటకు నడవరా! నీ ముఖం యిక్కడెక్కడా చూపించకు. నాకడుపున చెడబుట్టావ్. (గుండె బాధ వక్కినయిందును.)

శేఖ:— ఈ ప్రక్కనుంచి రానవేగా వెళ్ళింది ఏదో ప్రేమ దావానలంలోనుండి కాపురం పావవేమో నని వచ్చా. నా ముఖం నీకు చూపించాలనిగాని, నిన్ను చూడాలనిగాని నాకు లేదు. ఇంక నీ కడుపున పుట్టానని చెప్పుకోడానికే నాకు సిగ్గేస్తుంది.

రంగ:— చిన్నబాబుగారూ! తెలిసికూడా మీరు మిగిలిపోతున్నారే. కోపంలో నాన్నగారన్న మాటకి అలక వహించాలా? నాన్నగారు అనకూడదా మీరు పడకూడదా?

శేఖ:— ఇంక చాలులెండి మీ శ్రీరంగనీతులు కట్టిపెట్టండి.

రఘు:— ఓరే శేఖర్! (గుండెబాధ వక్కినయింపుచు) ఇంక నీ తెలివికి సంతోషించా! నీ మేలుకోరేవారు నీకు పనికిరారురా చండాలుడా! ముష్టిముండా కొడుకుల కంపు మూడుతూ జీవించరా! అక్కడే యేముందనో పెళ్ళాడి కాపురం చేసుకు బ్రతుకరా భ్రష్టుడా! ఇంక నే బ్రతికుండగా యీ యింట్లో కనుపించకు. అబ్బ, ఇస్, బ్బ, బ్బ,

రంగ:— రఘునాథరావుగారూ! ఆయాస మెచ్చిపోతుంది శ్రమపడకండి బాబూ!

శేఖ:— నీ పలుకులే నాకు ఆశీర్వచనాలు. అలాగే జరిగిపోతుందిలెండి? ఇంక నీవు బ్రతుకుండగా మాత్రం యీ గడపత్రొక్కను. నా ముఖము చూపను. ఆ తరువాత కష్టనష్టాల మధ్య కలిగినదేదో తిని పడియుండడమే మేలు. ఇంక నిన్ను చూస్తే నే చాలు పెట్టింది. పోతున్నా (వెళ్ళిపోవును)

రఘు:— పోరా దౌర్భాగ్యుడా! అబ్బా! ఇస్, నీవు కన్నతండ్రినని... హా (గుండె నదుముకొనుచు తీవ్రబాధ వహించుచూ) ఇస్, అబ్బా, గమనించలేక ...పోయావు! అబ్బ...బాధ జాస్తిగావుంది...శర్మగారూ...ఇస్...

రంగ:— బాబూ రఘునాథరావుగారూ! రఘునాథరావుగారూ ఆయాసపడకండి తగ్గుతుందిలెండి.

రఘు:— అబ్బా! రంగ...శర్మగారూ (గుండెబాధ తీవ్రించును; వాణ్ణి...యిలా... పిలవండి...నా గుండె...నొప్పి...జాస్తి అయింది—ఇస్, వా! అబ్బ...

రంగ:— అలాగేనండి! (పోవును)

రఘు:— శేఖర్...శేఖర్...అబ్బా...యీ బాధ...భరించలేను—అమ్మా (గుండె చేతులతో నలుముకొనును) అయ్యో, ఆహా! హా—హా (తల ప్రేలాడవేయును— ప్రాణము పోవును)

రంగ—శేఖర్:— (ప్రవేశింతురు)

శేఖ:— (విచారముతో) నాన్నా! నాన్నా! (మంచముమీద కూలబడును. తల పట్టుకొని వుండును)

రంగ:_ బాధతోనే తూలిపోయాడు మిగతా ప్రయత్నం చూస్తాను. (నిష్క్రమను)

తెరలో (గీతం) తొలికాంక్షలతో మలికాంక్షలతో

తూగి తూగి తూలిపోయెరా! జీవితమూ! తొలి

ఆశరోజ జీవించి ఆశరోజ కృంగి కృశియించి

నిరాశతో నీ జీవనజ్యోతి ఆరిపోయెనోయీ! తొలి

జీవితమంతా ధనకాంక్షలో జీవితమంతా దౌర్జన్యములో

జరిగిననీపూ పేదఫలమికి దాసోహమన్నావూ!

తప్పదురా! తప్పదురా!

దానవశ్రేణికి మరణంబే తప్పదురా తొలి

మానవజీవిత మర్యాదలు కనలేని దానవునకు

దిక్కులేని యీమరణంబే తప్పదురా! తప్పదురా! తొలి

శే:ఖ_ (తండ్రి ముఖముపై గుడ్డకప్పును)

నాల్గవ రంగము

(శేఖర్ గారియిల్లు- శేఖర్ దీర్ఘాలోచనలో వుంటాడు తెరలేచును)

రమేశ్:_ (ప్రవేశించి కూర్చుంటూ) ఏమిటి శేఖర్! అలావుంటే యెలా జరుగుతుంది? ఇంక కర్తవ్యములన్నీ నీమీద నున్నవికదా!

శేఖరు:_ బ్రతికుండగా కలిసిరాకపోయె. ఇప్పుడు నాకు యేపని ముందుచెయ్యాలో యేపని వెనుకచెయ్యాలో తెలియటాయె.

రమే:_ ఏమనేముంది? ఈ కర్మకాండ జరిగినసమ్మట ఫ్యాక్టరీ కార్యక్రమము నాలోచించవచ్చు. ఈ పరిస్థితులకు వారు యెంతో విచారంగా వున్నారు. పేదలు విశ్వాసమూర్తులుకదా! వారి హక్కులకోరకు పోరాడేరు. నాన్నగారిపై వారికి మాత్రం కోపమున్నా మొన్న యీవార్త తెలియగానే విచారంతో యెంతమంది యింటిచుట్టు మూగారో చూచావా? వారిహృదయాలు కడువిశాలమైనవిసుమా!

శేఖ:_ నేనుమాత్రం కాదంటానా? ఇంక వ్యవహారమంతా నడపడానికి దిక్కులేకపోయె. నేను యేపనియని చూసుకుంటాను రమేశ్?

రమే:_ నీవు యేపనీ చూడుకోవద్దు. ఈకుర్చీలో కూర్చో నేనున్నాను, శంకరం వున్నాడుకదా! ఇంక పనులుజరుగుటకు ఫ్యాక్టరీకూలీలే యిక్కడకువచ్చి చేస్తారు యీనాలుగురోజులు; ఆపైన మంచిరోజుచూచుకొని ఫ్యాక్టరీ ప్రారంభించవచ్చు.

శేఖ:_ ఇంతయింట్లో నే నొంటివాడనుతప్ప యింకెవరూ దిక్కులేకపోయారు.

రమే:_ ఆమాటనకు శేఖరు. ఈభవనంలో మంగళతూర్యారవములు ప్రమోదగీతోజాలు రానున్నవేమో? యీ కార్యక్రమం ముగిసిపోనివ్వరాదు. నెమ్మదిగా ఆలోచిస్తాము.

శేఖ:- నాకు మనసు అస్వస్థతగా వుంటుంది. జిజ్ఞాస జాస్తి అయిపోయింది రమేశ్.

రమే:- నాకు అంతా తెలుసు. నీమనసు కనిపెట్టగలిగేవున్నా. నీకభ్యంతరం లేకపోతే నేనే మాట్లాడుతా శంకరంతో. ఎందుకలా జిజ్ఞాసగావుండం.

శేఖ:- అతనొప్పుకుంటాడాఅని ఆలోచిస్తున్నా. ఇదివరకే మానాన్నగారికి వారికి బద్ధ వైరం. ఆపైన ధనికులంటే అతనికి తగని తామసం.

రమే:- అతనిహృదయం నీవు కనుగొనలేకపోయావు. అతను చాలా నిర్మలహృదయుడు అతనిది విశాలదృష్టి. అతనికి తెలియదనుకొన్నావు నీవిషయం ఆపైన మీనాన్నగారికి వారికి జరిగినది, వ్యవహారసంబంధమైనది. ఇంక ధనికులంటే తామసమే కాని... నీవు మాఅందరిలో ధనికులకుండవలసిన అవభావసర్వములతో ప్రవర్తించియుండిన నాడు చూచి సంతసించెడివాడుకాడు. కాని పేదలకొరకు నిష్కల్మషముగా ప్రవర్తించిన నిన్ను తూలనాడునంతటి మూర్ఖుడుగాడు.

శేఖ:- అతను మూర్ఖుడని నేనుమాత్ర మనగలనా? కాని —

రమే:- నీవు ఆవిషయమున బెంగగొనకు నేనున్నా.

శంక-శోభ:-(ప్రవేశిస్తు) నీవేకాదు-కావాలంటే మేమూ వున్నాము.

రమే:- కావాలనేకనూ కబురంపింది.

శోభ:- కబురు మాకంపలేదు అన్నయ్యా.

శంక:- కబురు అందకుండానే మేమువచ్చాం. శేఖరుబాబు యేంజేస్తున్నాడో చూచి వెళ్దామని.

శేఖ:- వెళ్ళడానికి రావడందేనికి? రాకుండావుంటే బాగుండకపోయిందా?

శోభ:- రాకుండా ఉండమని కబురు చెయ్యకపోయారా?

శేఖ:- అది నాచేతగానిపని.

శంక:- ఇది మాచేతగానిపనియని యూహించుకోలేకపోయారు.

రమే:- ఇంతకూ యేమీలేదు శంకరం జరుగవలసిన కర్మకాండ యింతవుంటే వారు యింటికైనా రాలేదేఅని.

శంక:- ఎందుకని రమేశ్ బాబు. నేను రాత్రివచ్చాను మరల యిప్పుడు వచ్చాంగదా?

శేఖ:- వస్తూ పోతూవుంటే యేం ప్రయోజనంలేదు.

శోభ:- మరి యిక్కడే వుండమంటే వుండిపోతాంగా? (అందరునవ్వుదురు)

రమే:- శోభా! యెంతకాలమని ఉంటానమ్మా?

శోభ:- ఏంతకాలమైనా ఉంటాం. పెడితే తింటూవుండొచ్చు.

శంక:- ఎంతకాలమైనా వుంటానికిది సత్రంకాదు సంసారమమ్మా. ఇబ్బందిగావున్న వారంరోజులు సాయపడమంటున్నారు.

శోభ:- అవసరంతీరిన తరువాత అక్కడె మొగుడుకు క్కుంటారులేండి. (అందరునవ్వుదురు)

రమేశ్:- అవసరం తీరినా మిమ్మల్ని వుండమంటే వుంటారా తల్లీ?

శంక:- ఎందుకుండం. ఎంతకాలం పెట్టేవాళ్ళుంటే అంతకాలం.

శేఖరు:- జీవితమంతా వుండమంటున్నాను.

శోభ:- మరి మీ జీవితానికి అర్థమేమో?

శంక:- అలా అనకు తల్లీ. నా నోటికి తెలియదు లేండి. మీలాంటి యెన్ని విఘ్నముల సాయము పడుతున్నా మా కర్తవ్యం ప్రజాసేవకం సంసిద్ధం శేఖరుబాబు.

రమేశ్:- తథాస్తు! శేఖర్ యెందుకు నీకు యీ శిక్షను విప్పక సరిపెట్టుకో [illegible] శంకరం.

శోభ:- ఏమిటన్నయ్యా! మంత్రాలు చదువుతున్నావ్.

రమేశ్:- అవేముందు ఉంటేమో చెల్లీ!

శేఖరు:- ఏమీ లేదు శంకరం నేనొక్కడినే వుండటం చాలా కష్టంగా వుంది యీ యింట్లో! పనులు జరుగుతున్నాయి, నువ్వు, రమేశ్ యింతవరకూ యిక్కడ వుంటే పనులైతే వ్యాకనీ తెరుగుతానివుంది.

శోభ:- అలాగే శేఖరుబాబును సాయపడుతూ వుండండి అన్నయ్యా!

రమేశ్:- నీవు కూడా యిక్కడే వుంటావులమ్మా! ఏమంటావ్ శంకరం?

శంకరం:- మీరెలా కోరితే అలాగే!

సుబ్బన్న:- (తెరలో) బాబూ- మా చిన్నయ్య ఉంటాడా?

రమేశ్:- ఏమిటి సుబ్బన్నా! యిలా రా.

సుబ్బన్న:- (ప్రవేశించి) ఏముంది బాబు పెద్దయ్య యింకా రాలేదంటున్నాడు. ఆ నరసయ్యగారు వచ్చింది ఏదో మాటాడుకుంటున్నారు.

శోభ:- వీడిదుంపతెగ యిక్కడ పెద్దబాబును పొట్టపెట్టుకొని మరి అక్కడ ఏం చేస్తారా?

శంక:- మరి మీలో కీములాట లేపుతావేమో రమేశ్ బాబు.

రమేశ్:- నాకు భయంలేదులే! వాడెన్ని అనుకుంటున్నా తలవంచుకపోతా! ఏం చేస్తాడు

శేఖరు:- సత్యాగ్రహం చేస్తారన్నమాట (అందరు నవ్వుదురు)

సుబ్బన్న:- ఏం సత్యాగ్రహం బాబూ! ఆ నాయాలు సచ్చాడు అంటే యింకా యేగోస్తుంటాడు.

రమేశ్:- అలా అనకు సుబ్బన్నా! సరే గాని శంకరం యింక నేనింటికి వెళ్ళొస్తా. మీరు మాత్రం శేఖరుబాబు కోరినట్లు చేయండి. పనులు చూస్తుండండి. మళ్ళీ వస్తా. రా సుబ్బన్నా (వెళ్ళుదురు.)

శంక:- సుబ్బన్నా! పోతూ నరసయ్యను మేము రమ్మన్నామని చెప్పి వెళ్ళు బాబు.

సుబ్బన్న:- అలాగే శంకరయ్యా! మరి సెలవు అన్నా (వెళ్ళును)

శేఖరు:- నరసయ్య ఎందుకు శంకరం?

శోభ:- పెద్ద వ్యవహారముంది లేండి.

శంక:- మీకు తెలియని వ్యవహారమేముందిలేండి. రాజమ్మ వివాహ విషయం మాట్లాడటానికి.

శేఖరు:- ఎవరికేంటిది?

శోభ:- ఇంకెవరికి. తమరికే! యెవరూ యింట్లో లేరంటున్నారుగా?

శేఖరు:- నాకా! మీరంటున్నారుగా! ఏమిటిది శంకరం?

శంక:- ఊరుకో చెల్లీ! వేళాకోళం చేయకు. రాజమ్మకు రమేష్ బాబుమీద ప్రేమవుంది
శేఖరు:- వర్ణాంతర వివాహమే! అందుకు రమేష్ తండ్రి ఒప్పుకుంటాడా?
శోభ:- ఎందుకు రమేష్ బాబు ఒప్పుకుంటాడు. మనసులు కలిశాయి. యింక మాటలే మిగిలింది.
శంక:- మరి ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంనాడే కళ్యాణం జరిగిద్దామని ఆలోచించినా శేఖరుబాబుగా.
శేఖరు:- అలా జరిగితే మరీ సంతోషమే! యింతకు నరసయ్య ఒప్పుకోవద్దూ?
శోభ:- మీరు కొమాత్రం ఒప్పించలేరు
శంక:- మనమందరం కలిసి ఒప్పించడంగాం. ఒప్పుకోని తీరుతాడు.
సరస:- (ప్రవేశిస్తూ) నమస్కారాలు శేఖరయ్యా! ఎందుకు శంకరయ్యా కబురంపావ్. పనిలేంద పిలిపించరని అర్జంటుగా వచ్చా. (కూర్చుండును.)
శేఖరు:- సీతో! చాలా గొప్ప అవసరముండి పిలిచాం బాబూ
శోభ:- మేము చెప్పేమాట కాదనమని ముందుగా చెప్పి నర్సమామ
సరస:- మీరు చెపితే నేను యెప్పుడైనా కాదంటానా! మీమాటమీదగదూ రాజిని చదువుకోటానికి పంపింది.
శంక:- కాదనవనే పిలిపించాంమామా. కాని యిది గొప్పపనికాబట్టి భయపడతావేమోనని.
సరస:- ఇదిగో ముందుగా మాటయిస్తున్నా! మీతాతల కాలంనుండి మీవారివద్ద సలహాతీసుకొని మావారు నడిచేవారట. అలాగే మీమాట నేను కాదనను శంకరయ్యా! యిందుకు శేఖరయ్య సాక్ష్యం.
శోభ:- సారపాటున కాదంటావు. దానికి శేఖర్ బాబు నీతో కలిస్తే చేసేదేముంది చెప్పమామా?
సరస:- మా సంశానికే తెలివున్నా కాదని కాదనడం. ఎంతైనాఅను తప్పకుండా వినితీర్తా.
శేఖరు:- చెప్పమంటావా! చెప్పశంకరం తప్పక ఒప్పుకుంటాడు.
శంక:- ఏమిలేదుమామ. రాజమ్మకు పెండ్లి చెయ్యాలనే.
సరస:- ఏందిరో అబ్బాయి. మీఅక్క చెప్పేది చాలక నీచేత చెప్పిస్తుందా యేమిటి? మంచికుఱ్ఱవాడు చిక్కలేదు.
శోభ:- సొంతం చెప్పనియ్యిమమ. తొందరపడతావేంద.
శేఖర్:- పిల్లవాడిసంగతే చెప్పుతున్నాడు బాబు.
సరస:- చెప్పరా శంకరయ్యా! సింగ్దేవా మెందుకు - పిల్లవాణ్ణి తెస్తే లక్షణంగా పెండ్లి చేస్తా.
శోభ:- తప్పకుండానా?
సరస:- తప్పకుండా! ఆ పెండ్లిలో నీ పెండ్లి చేస్తా. ఒప్పుకుంటే
శంక: అలాగేమామ! ముందుగానే! మంచికుఱ్ఱవాడు, చదువుకున్నవాడు, బాగావున్న వాడే, మీపిల్లకు నచ్చినవాడె!
సరస- అట్లాఅయితే మరీమంచిది. పదిగోజుల్లో చేసెయ్యనూ!

శోభ:- పిల్లపెండ్లికే యింతయెగురుతున్నావే. నీపెండ్లప్పుడు ఎరతయెగిరావా మామ.
(అందరునవ్వుదురు.)

నరస:- సరేలే! అందరూఅట్టాగే వుంటారులే! చెప్పు శంకరయ్యా

శేఖరు.- ఎవరోగాదు మనవూరివాడే!

శంక:- శాస్త్రిగారి కొడుకు రమేశ్ బాబు.

నరస:- అమ్మో! అదియట్లా కదురుతుంది. అంతా యేళ్లాకోళంగాని మనంవప్పుకున్నా వారు ఒప్పుకోవద్దూ. అందులో శాత్తుల్లు బ్రతుకనిస్తాడా

శోభ;- మేము ఒప్పిస్తాం! నీమాటకావద్దా మామ.

నరస;- మనకులమోళ్లు వప్పుకోవద్దూ!

శంక;- మనకన్నా పెద్దకులంవాడు మనలోకొస్తుంటే ఒప్పుకోకేంజేస్తారు?

శేఖ;- ఇప్పుడిలాంటివి చాలా జరుగుతున్నవిబాబు. మీరేం అనుమానించవద్దు. భయపడవద్దు యెంతమంది వచ్చినా పోయినా మేమున్నాముగా.

నరస;- అదిగాదు అబ్బాయ్! మీచిన్నమ్మ ఒప్పుకోవద్దూ?

శంక;- ఆసంగతి మేము చూచుకొంటాం.

శోభ;- ముందు నీసంగతి కావాలిమాకు.

శేఖ;- మీరంతా కావాలంటే ఆయనమటుకేం వద్దంటాడా?

నరస;- ఆ! అదిగది అబ్బాయ్. శంకరయ్యా. బలేచిక్కే తెచ్చావ్.

శోభ;- అందుకే ముందుగా ఆలోచించుకోమంది.

శంక;- నీవేం భయపడనవసరంలేదు. పెండ్లికర్చులుగూడా నీకు తగలవు.

శేఖ;- దీనివల్ల యేంతప్పులేదుగదా? గౌరవంకూడా వస్తుందిబాబు.

నరస;- మనవూళ్లోవాళ్ళు ఒప్పుకుంటారా?

శోభ;- ఒప్పుకున్నవాళ్ళే వస్తారు.

శంక;- ఇంతకన్నా మంచిసంబంధం తేలేవుమామ.

శేఖ;- ఆలోచించవద్దుబాబూ. వరేననవే.

శోభ;- ఇందాక మావంశం అలాంటిది ఇలాంటిదిఅని దంచేస్తివే. ఇప్పుడు చల్లబడ్డావేం వ్యవహారం.

నరస;- ఇది పెండ్లి అమ్మా! కట్టుపిల్లకు నీకేంతెలుసు?

శంక;- అదిగాదు మామ. నీవు వప్పుకో! ఊళ్ళోసంగతులు తరువాత వ్యవహారాలు మేము చూచుకొంటాము.

శేఖ;- ఏమిటి శంకరం ఆయనేం కాదంటున్నాడా?

నరస;- శంకరయ్యా! మీ అప్పతోగూడా మాట్లాడయ్యా. నామటుకు నేను అన్నమాట తప్పేదిలేదు. అన్నీ వ్యవహారాలుజాగ్రత్త - కానుల్లు అగండుడు.

శోభ;- ఇప్పుడూ మనిషి వంటే

నరస;- అదివరకు మాత్రమేమే అమ్మో తప్పేవాండ్లంగాదు.

శేఖరు;- ఔను బాబు. నేనుముందుగానే అనుకున్నా నీసంగతికాటని.

శంక;– రైటుమామయ్యా! యింక నీవెళ్ళవచ్చు. శాస్త్రులసంగతి మేంచూచుకుంటాం.
నరస;– వెళుతుండా - శంకరయ్యా (వెళ్లును)
శేఖరు;– ఈ కార్యభారము యెలానడుపుతావో శంకరం.
శంక;– అందరి ఆదరణతో. (తెరలో భిక్షుకునిపాట)
శోభ;– ఆపాట వినండి అన్నయ్యా!
భిక్షుకుడ్డివాడు;– (తెరలో గీతంపాడుచుండును)

నడుపరా నవయువకా-నావికా
జీవితనావను శోభామయముగ నడ
జాతిజాతిని చేర్చిన నీవు
ఖ్యాతినిచెందే బాటనే నడ
సుడిగాలులు తడబడగా
స్వచ్ఛజలంబును ఛేదింపుచును
సన్మార్గంబున నడపరా నీజీవిత "
నావను శోభామయముగ నడ
చల్లని సెలయేరులలో పిల్లగాడ్పులతో
ప్రేమనాదములు పెంపూరించే
ప్రజాశక్తితో
నడపరా! నీజీవితనావను
శోభామయముగ నడ
నడపరా! నడపరా!! నడపరా!!!

శోభ;– అన్నయ్యా యీనైపే వెళ్ళుచున్నాడు. మూడురోజులనుండి కలుపించుటలేదు
శంక;– వెళ్ళి పిలుద్దాంరా తల్లీ (వెళ్ళబోవుచుందురు)
శేఖు;– నేనూ మీతోటే (ముగ్గురు వెళ్ళుదురు తెరపడును)



స్వతంత్రభేరి

చతుర్థాంకము

మొదటి రంగం

(శాస్త్రిగారియిల్లు - శాస్త్రి వేదం చూస్తుండును)

రంగశర్మ:- (శుభలేఖతో ప్రవేశించి) ఏమండీ శాస్త్రిగారూ. మిమ్మల్ని [illegible]
వలంచాము. మీరిలా పత్రికలు గా [illegible]?

రాము:- ఏమిటిరా శర్మా! నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నావ్. [illegible]
వేస్తావా. ఏం? పెద్ద ఘనుడవయ్యావనుకున్నావేం.

రంగ:- ఏమిటయ్యా శాస్త్రీ! బహుండిపోయిస్తావు. కొడుకులు కాపురుషులం [illegible]
వర్ణసంక్రమంగా ప్రవర్తిస్తే వెలివెయ్యరేం?

శాస్త్రి:- ఏమిటంటున్నావ్. నా కొడుకులు కాపురుషులంటావా? [illegible]
గాలివార్తలతో నన్నంతటి వాణ్ణి తూలనాడుతున్నావు.

రంగ:- సక్రమంగా నడువనప్పుడు [illegible] నేం? [illegible] నేం శాస్త్రీ. [illegible]
(బల్లమీద చూపును) [illegible] వుంది గా?

రాము:- (ఆశ్చర్యపడుతూ) [illegible] పెండ్లి [illegible]
[illegible] వ్యవహారం [illegible]!

రంగ:- చూడవయ్యా! చూడు. యిదంతా నీకు తెలియకుండా జరిగిందా?

రాము:- (చదువుతూ విస్తుపోయి) ఔరా! భ్రష్టులుమండారా! నా కడుపున చెడ
బుట్టారు కదరా! మానవంశం శాస్త్రీయవంశంకదురా [illegible]! [illegible]
పిల్లనిచ్చేవాండ్లు లేకపోతేకదట్రా పరగ్రహ [illegible]! [illegible]
మంటుంటే యీ పాడుపనేంటిరా! వాళ్ళు [illegible] అంటుంటే యేదో అను
కున్నాను, యింత పతితులౌ పోతారనుకోలేదు.

రంగ:- ఏమంటారు శాస్త్రులుగారు! యిప్పటికైనా పశ్చాత్తాపపడుతున్నారా? చాలి, యింక మీరు
ఊళ్ళో తలయెత్తడానికి వీలులేదు. యిది మనకులానికే తీరని కళంకం.

రాము:- ఓరి నీ పెండ్లి పెటాకులుగాను (శుభలేఖ ముక్కలు చేయును) [illegible]!
నీకు తెలియకపోతే ఆనరసాయకన్నా తెలియకపోయిందట్రా. దొంగముండా
కొడుకుల్లారా! నన్ను యిక్కడ కూర్చోబెట్టి పెళ్ళి పెటాకులు వేగించుకోవ
డమా? బ్రాహ్మణ్యానికే తీరని మచ్చ తెచ్చావుగదరా దౌర్భాగ్యుడా! మీ

తాతలు సిగ్గుపడతారురా! వారిసంతాన మింత భ్రష్టుడవుతాడనుకోలేదు.

రంగ:— శాస్త్రీ యింక వెలివేద్దాం. యాగోష్ఠే మేమంతా సభజేస్తాం, వెలి మీమీద నిలచిపోతుంది. యింక వెలితప్పదు. తప్పదు.

రామ:— ఇంతవరకు యేమీ జరుగలేదు. దానికింత రాద్ధాంతం చేస్తున్నావా? వాణ్ణి యోగ్యుడిగా మర్యాదచేస్తాలే! నీవు ఊరుకుండు శర్మా! తెలియకలా వొచ్చుకొని వుంటాడు. గిట్టనివాళ్లెవరైనా యిలా చేసివుంటారేమో?

రంగ:— కాదయ్యా శాస్త్రీ; దీనికంతా హంగామా రఘునాధరావుగారి యింటియందు జరుగుతూంది.

రామ:— అబ్బ చచ్చివాడల్లాడుతుంటే వాడేలా చేస్తాడయ్యా! యిదంతా యేకూడని వాళ్లో కలిపించివుంటారు. నామాటనమ్ము. అంతదూరమొస్తే నేనుమాత్ర మూరుకుంటానా? ఇంతెందుకు మావాణ్ణి పిలిపిస్తానుండండి. ఓరే సుబ్బన్నా! సుబ్బన్నా!

సుబ్బన్న:— ఏంది బాబూ

రామ:— రమేశాన్ని పిల్చుకరా!

సుబ్బన్న:— చిత్తంబాబూ (వెళ్ళును)

రంగ:— ఎన్నైనా చెప్పండి మీ యింట్లో వర్ణసంక్రమం ప్రాప్తించింది. యింక ఊరుకోడానికి వీలులేదు. వెలితప్పదు.

రామ:— ఎవరికీకన్నా బాగా బ్రతికావుకాబట్టి వెలివేస్తావు ఊరుకుండేకొంది దబాయిస్తున్నావే. వెలిఅట ఎవరినినువ్వు వెలేసేది. నీకన్నా తప్పుడు తిండ్లు తిన్నది యెవరని, నీకు మంచినీళ్లు పుట్టేది చూసుకో ముందివ్వాళ్ళో!

రంగ:— శాస్త్రీ మాటలు తిన్నగా రానీయండి మిగిలిపోతున్నారు.

రామ:— ఎవరు మిగిలారు. పెద్ద మతకర్త బయలుదేరావ్.

రంగ:— కాకేమయ్యా! కుడవరానికూడు కుడిస్తే వెలితప్పదు! ముమ్మాటికి తప్పదు.

రామ:— శర్మా యింక నోరు మూసుకో! వెలివేసేదెవరికయ్యా! నాకు మీరేసేదేంది, నేనేవేస్తున్నా మిమ్మలందరిని వెలి. ఇంక నాగడపత్రొక్కితే మెడబెట్టి గెంటిస్తా. జాగ్రత్త. మీకందరికి పెద్దకులమొకటి తగలబడిందేం. మీరంతా పెద్దలా! నన్ను వెలివెయ్యటానికి మీరెవరు? మీతో నాకవసరంలేదు. బయటకు నడుముందు. పో పెద్దనీతిపరుడవు బయలుదేరావు. దొంగపూతలు పూసికదూ - - -

రంగ:— మాటలు మిగులుతున్నావ్ శాస్త్రీ

రామ:— నడూ! ముందు నాగడపదాటి మాట్లాడు. ఆనాడు రఘునాధరావుగార్కి వాంఛ గోడుకున్న తగూపెట్టి చచ్చేట్లు చేసేవు, యిప్పుడు యీవిధంగా నా అంతు కనుక్కోడానికి బయలుదేరావ్. మావాడు లోకాన్ని మించి ఏమీ చేయడంలేదు. మీరంతా చాటుగా తప్పుడుగడ్డి తింటూవుంటే మావాడు న్యాయంగా తనకునచ్చినపిల్లను పెండ్లిచేసుకొంటున్నాడు. ఏం! యేకులమైతే యేం మనస్సులుకలసినప్పుడు. పురాణాల్లోకూడా బ్రాహ్మణుడు నాలుగుకులాల

పిల్లలనూ పెండ్లిచేసుకోవచ్చుననే ఉంద్లే! నీముఖానికి నన్ను వెలివెయ్యడానికి బెదిరిస్తున్నావా? ఛా!

రంగ:— శాస్త్రీ యేంజేస్తానో చూస్తుండు.

రామ:— ఏడ్చావ్. వెధవ్వు. నువ్వుచేసేదేమిటి. నలుగురురానుంటానుంటారు. అంతేగా మీరుగాకపోతే వారేవస్తారులే! యీ బెదిరింపులకన్నా వారి ఆదరింపులే మెరుగు.

సుబ్బన్న:— (ప్రవేశం) బాబూ! చిన్నయ్య పట్నమెళ్లాడంట. సరిగా బుగవారం వస్తాడని శేఖరయ్యచెప్పిండు.

రామ:— నీవు తోటకెళ్లు — నాకులోపల పనుంది. (ఇద్దరుపోవుదురు — తెరపడును)

రెండవ రంగం

(తోటయందు శోభ పాటపాడుచుండును) (తెరలేచును)

శోభ-(గీతం)

సార్థకమౌనో నాప్రేమా!
చిమ్మచీకటులు క్రమ్మెనదేమో!
జీవిత మంథకారమై తోచెనదేమో!
చల్లనివేళల చిమ్మచీకటిలో — సార్థ
హృదయసీమలో వెన్నెలపూసే
జీవితచంద్రుని కలగన్నానా?
కన్నులార గాంచగలేనా? — సార్థ
కమ్మగవిచ్చిన కుసుమాలు
"కోయ్" కూసే కోయిలలూ!
నన్నేపించి పురపించెనదేలో — సార్థ

రాజ-(ప్రవేశించుచు గీతం)

ఎందులకీ విలాపమూ!
మదినందియ మొందగనేలా!
నీ డెందములో తీయనిబాధలు
తీర్చేదానికి నేనున్నానూ!
ఓ చిన్నారివదినా!
వినుగొన్నానూ! నీజీవితవ్యధ నేవిన్నానూ!
తీరనితపములు తీర్చేదానికి
మారనిహృదయం మార్చేదానికి
ఎన్నోమార్గా లున్నాయీ! — ఎందులకీ
నీవలపులుకులికే వయారమంతా
తిన్నగచూశాడూ అన్న
మధురభావమ్మదు మదిలోనున్నాడు
ఎన్నోమారులు ఎన్నోసారులు
వినుకన్నాడు మదిలోనున్నాడు — ఎందులకీ
సార్థకమౌనే నీప్రేమా సార్థకమౌనే నీప్రేమ.
కమ్మినచీకటి విచ్చునుచూడు

జీవిత బంధుర్విధి మధుర చంద్రికం
చల్లని వెన్నెల గాయుసునిజము ఎందులకీ

శోభ:- ఓ వరాలిచ్చే కళ్యాణీ! యిలా దయచేయండి!

రాజ:- (వచ్చి నిలచి దేవిలాగు చేతులుంచి) బిడ్డా! ఎందులకలా కృంగిపోతున్నావు? నీహృదయంలో సంగతి నాకు తెలుసు!

శోభ:- తమకు ఏమి తెలుసుతల్లీ! ఒకసారి శెలవీయండి!

రాజ:- బిడ్డా నీవు! నీవుండే! అంటే నీవు!

శోభ:- అవును నేనేనమ్మా! యింత కడబడే దేవత వెలా ప్రత్యక్షమయ్యావమ్మా!

రాజ:- నీకగ్గంగా లేదని అలా చెప్పవలసివచ్చింది. యింతేంగాదు. నీవు ఒక మంచి అంబముగలిగిన ఒక......

శోభ:- ఆ! ఆ! ఆ! యింక చాలుతల్లీ! నాకవసరంలేదు.

రాజ:- ఔను అర్థమయింది, నవయవన సుందరమూర్తి ఈ శేఖరునికదా!

శోభ:- ఎవరన్నారు!

రాజ:- బిడ్డా! ప్రసాదించాను! సుఖింతువుగాక! నన్ను సర్వదా ధ్యానింపుచుండుము. (అని పోబోవును)

శోభ:- ఒహో దేవతగారూ! పోకండి. (ఆపి) యిలాంటివరాలు నాకేనా? మరెవరి కన్నాయిస్తే వీపుచిట్లుతుంది!

రమేశ్ .- (ప్రవేశింపుచూ) ఆమాట యిదివరకే సుబ్బన్న చెప్పనే చెప్పాడు!

రాజ:- వారు వస్తున్నారు నన్ను పోనియబ్బా! (వెళ్ళబోవును)

శోభ:- అన్నయ్యా! "వదిన వయ్యార మొలకించిన జేమో" కనుగొన్నావా!

రమేశ్:- ఆసంగతి తనకే తెలియాలి చెల్లీ!

శోభ:- ఎక్కడలేని సిగ్గు రెయింగుకు అడ్డువచ్చిందా అని!

రాజ.- "సిగ్గువిడిస్తే శ్రీరంగమన్నారు"

రమేశ్:- ఇది శ్రీరంగంగాదు మనరంగమే!

శోభ:- మనరంగమేమిటో యింక రెండుకోజులకు రాజ...

రాజ;- తగు శోభ తగు! అన్నా చెల్లెల్లు నన్ను సరసాలాడి వరసపడకపోతే! అన్నగా గనదానికి చెల్లెని ఓదార్చలేకపోయాను.

రమేశ్:- నేనుండగా నా చెల్లికి చింతలేదుగా!

శోభ;- (నాటుగ చెప్పవద్దని సైగచేయుచు) నా కంమకన్న నాన్న కినాగము.

రాజ;- ఎందుకనది తెలియకుండానే వున్నదా?

రమేశ్;- ఎందుకో చెప్పరాదు.

శోభ;- నాసంగతి నీకేం తెలుసు రాజా.

రాజ:- "వలపు తలపులో వయ్యారమొలుకు మన్నగో" మావదినా!

శోభ.- చిలిపి పలుకులు పలకకే భావా!

రమేశ్:- మంచిమాటన్నావు శోభ. ఆమాటన్న చిలిపితనం జాస్తి అయింది.

రాజ:- ఆ! అప్పుడే అందుకున్నారూ! మేముపలికితే చిలిపిపలుకులా! మరమీరుపలికితే.
శోభ;- తేనెలొలుకు తీయని తునకలు సుమా!
రాజ:- ఓటుజాస్తివుంటె యెలాఅయినా ఆడవచ్చు.
రమేశ్;- ఏఆటఆడినా నీవే!
రాజ;- పరిపాటి మాటకూడా పలుకనిచ్చేలాగుంట్లేదు - శ్రీగానాభ్యాసము మూర్తిగారు
రమేశ్;- సరసాని కేమిగాని అసలుసంగతి అర్థంగాండే.
శోభ;- సంగతుంటేగా అర్థమయ్యేదానికి.
రాజ;- సంగతముంది, శోభజీవితం.........
రమేశ్;- శోభ ఆనందసంధాయని ___ప్రూజాఫలించింది.
శోభ:- (నవ్వుముఖము నభినయించును)
రాజ;- ఎవరన్నారు!
రమేశ్;- నేనేఅంటున్నాను. ఆబాధ్యత నాదికదా! అందుకే ఆమె అభిప్రాయమెలా వుండాలని ఆలోచించాను.
శోభ;- అన్నయ్య అభిప్రాయమె నాదికూడా!
రాజ;- మరి శంకరం ఏమన్నాడు.
రమేశ్;- ఏమంటాడు! అదిఅంతా నేను సరిచూసుకొంటానులే! మీరు తీరికగాకూర్చు న్నారా కావలసినంత పనుంటే! పనిచూడండి. ఇంకివస్తాను. (పోవును)
(తెరలోనుండి) అమ్మా! రాజమ్మా, మిమ్మల్ని బయాట యెవరో పిలుస్తున్నారు.
రాజ;- నేవస్తాను శోభ!
శోభ;- నేనూవస్తున్నా యిద్దరం కలసి వెళ్లుదాం. (ఇద్దరువెళ్ళుదురు తెరపడును.)

మూడవ రంగం

(శేఖరు యిల్లు శోభ)

శోభ:- (గీతంతో ప్రవేశం) ఈదినమే సుదినము
మాజీవితశోభా మంగళకరదినము
ఆశాలతలూ పెనుగొనగా
స్వాశాపుష్పము వికసించే! ॥ యీది. సు॥
శేఖరు:- (మరోవైపునుండి ప్రవేశం) "యుం" మని మ్రోతలో ద్యుమ్మెదప్రాలి
తమ్మిగనాస్వాదించే "మధుపుడు" తమ్మిగ నాస్వాదించే
శోభ:- పచ్చనిపూచిన దారులలో నా
చిన్నచంద్రుని వెన్నెలజల్లె వెన్నటికో
యిక వెన్నటికో
శేఖరు:- చకోరమరచే పిలుపు పిలుపులో
చిన్నచంద్రుని చూపునిలచూ ! ఓచకోరమా ! ఓచకోరమా!
శోభ:- పూచినపూలు రాలేవేళ
రానున్నదీ ఓవనరాణా!

శేఖరు:- పూచినపూలు రాలకముసుపే
ప్రేమతొనాయెడిలో జేర్తునే! ఓవనరాణి! ఓనారాణి
శేఖరు, శోభ:- ఈదినమూ! సుదినమూ
మాజీవితశోభా.మంగళకరదినమూ॥ ॥ యూడి. సు॥

శేఖరు;- శోభా! యింతవరకు మీఅన్నయ్య అభిప్రాయం సాకరం కావడంలేదు.
శోభ:- మీతో రమేశ్ బాబు చెప్పివుంటాడేమో ననుకున్నా!
శేఖరు;- వాళ్ళ కళ్యాణము రోజున నేయని అన్నాడు.
శోభ;- మరి అన్నయ్య వప్పుకున్నాడేమో!
శేరుఖ;- ఒప్పుకోకపోతే యేమిచేయ్యాడం?
శోభ.- పూచినపూలు వాడి రాలిపోతాయికదూ!
(ఇంతలో శంకరంవచ్చి వెనుకకు వెళ్ళును)
శేఖరు:- మీఅన్నయ్య నిర్మలమూర్తి శోభా!
శోభ:- మాఅన్నయ్య నాహృదయం బాగా తెలిసినవాడు. నాకోరికేదైన త్యాగం చేస్తాడు.
శేఖ:- ఇందుకంగీకరిస్తాడేమో?
శోభ:- అయితే ధన్యురాలను.
శేఖ:- అయితే మీఅన్నయ్య వివాహమో?
శోభ:- అది మీమీద ఆధారపడివుంది!
సుబ్బన్న:- (తెరలో) శేఖరయ్యా! శేఖరయ్యా! నర్సమామ పిలుస్తుండాడు.
శోభ;- ఇలారా సుబ్బన్నా!
సుబ్బన్న:- ఏమమ్మా!
శేఖరు:- చిన్నయ్య పెండ్లిమాట విన్నాడా పెదబాబు. ఏమంటున్నారు?
శోభ:- మరి పెళ్ళికొస్తారా?
సుబ్బన్న:- మొన్న పరోటుశర్మ గాడు, పెద్దయ్య దెబ్బలాడుకుండేంత అయింది. ఆ దెబ్బతో నాయాలు రావడంలేందే?
శేఖరు:- అదికాదోయ్! పెండ్లికొప్పుకున్నారా?
సుబ్బన్న:- పలుకలేదండి. నేనే అయ్యకు తెలియకుండాశుభలేఖ పెట్టుండ.
శోభ;- చూచారా?
సుబ్బన్న:- చూడకేంఅమ్మా! ముందుచించారు. పరోటోడుతో తగురాగానే యేం పలకండే.
శేఖ:- మౌనం అర్థంగీకారం అన్నమాట.
శోభ:- మంగప్ప ఏమంటూంది.
సుబ్బన్న:- సంతోషంగా ఉందమ్మా! యింకవస్తా.
శేఖ:- నేనూ వస్తున్నా! శోభా యింట్లోపనిచూడు. (వెళ్లుదురు _తెరపడును)

నాల్గవ రంగం

(శర్మ యింట్లో ఆలోచిస్తూ ఉండును)

రంగశర్మ:- ఇంతవరకు నాప్రజ్ఞ పలువిధములుగా ప్రాకిపోయింది. రఘునాథరావుగారి చావుతో రాళ్ళపాలైంది. ఇంతవరకు నన్ను గౌరవంగా చూచినవాండ్లు యీనాడు నాముఖం చూచేలాగుండ్లేదు! ఇంతకు పెత్తనం చేలాయిదామంటే శాస్త్రికి నాకు యెడముఖం పెడముఖమైంది. తెలియని బెదరించబోతే పచ్చి సాంఘికవేత్తలా తయారయ్యాడు. పెండ్లి ఆర్భాటంమాత్రం తీరుబడిలేకుండా వుంది. ఏవిధంగానైనా యిది జరగకుండా చూడాలి, ఈరోజు రాజమ్మను వాడుచేసుకున్నాడా బ్రాహ్మణీకానికే పెద్దతలవంపులు. వీడిదుంపతెగ శాస్త్రిగాడు శుద్ధకాంగ్రెస్‌లా వర్ణాంతర వివాహంపట్ల ఉద్దేశ్యం చూపించాడు. ఇప్పుడు లోబడినా నమ్మరు. ఉన్న గౌరవంకాస్త పోతుంది. యేవిధంగానైనా సరే యిది తప్పేలాగు చూడాలి (తెరలోకి చూచి) రాజమ్మలాగుంది, యిక్కడకు పిల్చికట్టేస్తా. తరువాతసంగతి ఆలోచించవచ్చు. ఓఅమ్మాయీ యిటురా?

రాజ:- (ప్రవేశం) ఎందుకు పంతులుగారు.

శర్మ:- ఇటు నిలబడు.........

రాజ:- ఎందుకు పిల్చారండి. పనుంది. వెళ్లాలి చెప్పండి.

శర్మ:- ఇటురా! (అని చెయ్యిపట్టుకులాగును)

రాజ:- ఏంది నీబలవంతం. మనిషినితాకితే మర్యాదదక్కదు. (పెనుగులాడును)

శర్మ:- ఓసి భడవా! నీముఖానికిపోడు నామర్యాదంటున్నావా? (గుడ్డతో కట్టబ్రయత్నించును) !

రాజ:- ఓరిభండాఱండా! ఆడబిడ్డను నన్ను బలత్కారంగా కట్టబ్రయత్నిస్తావా? నీముండా (కేకలు బోవును)

శర్మ:- పోవే గుంటముండా! నీమూలాన మాజాతికే తీరనికళంకం. (అనిలోనికి నెట్టుకపోవును)

సుబ్బన్న:- (పాటతో ప్రవేశం)

రండయ్యో రండయ్యో పప్పుకూడు తిందాం
పప్పులో నెయ్యేసి బువ్వేసి పులుసేసి జుర్రు జుర్రు — రండ
జుర్రంటె జోరుగనుంటాది
చిన్నయ్య పెళ్ళంట చిన్నోడ పెద్దోడ — రండ
యేకమయ్యేరోజు వచ్చింది
"జోరు" జోరుగనుంటె సారెసారెకుత్రాగి
త్రేవుమంటూ త్రేపి వద్దాము — రండ
దాందోళ్ళు మ్రోగుతాయి రయ్ రయ్ అంటాను
జోరు జోరుగా పెళ్ళి బాజుబాధుగ జరిగె — రండ

రాజమ్మ:- (తెరలో) ఓ సుబ్బమామ. ఓ. సుబ్బమామ! నేనిక్కడున్నా!

సుబ్బన్న:- (వినినట్లు చెవి పెట్టి) ఏంది రాజమ్మగొంతులాగుందె (అని లోనికిపోవును. కఱ్ఱతో కొట్టినట్లు శబ్దము చేయును. రంగశర్మను మెడబట్టి త్రోయగా తూలి స్టేజిమీదపడి లేవమంకించుచుండును)

సుబ్బన్న:- ఓరి దొంగ నాయాల! యేందిరేనీవు చేసినపని రాజమ్మను కట్టేస్తుంటా నాకొడకా. రాజమ్మా? యీదొంగనాయాల్ని నేతీసుకొస్తా నీవుపో!

రాజ:- తొందరగా రామామ (పోవును)

సుబ్బన్న:- ఏంరే యుపవనాయాల (తన్నును) నీకెట్టాప్యాన మొప్పిందిరాపిచ్చినాయాల యెప్పుడూ తప్పుడు పనులేలా నాకొండే! ఫో నీపానంతీస్తా నాయాల! నాచేతిలో పడ్డావులే వీళ్ళకు వాళ్ళకు తగూ లెట్టంగాదురా నాకొడకా! నాతడాకా చూపిస్తారా!

శర్మ:- ఒరే సుబ్బన్నా! నామాటవినరా!

సుబ్బన్న:- ఏందెహె! నీమాట; నినుచెప్పతీసుక తన్నాలరేయ్.

శర్మ:- మర్యాద గలవాడినిరా (లేవలేక లేచును)

సుబ్బన్న:- నీమర్యాద నాకేందెహె! నడునాయాల (మెడబట్టి త్రోసుకపోవును తెరపడును)

అయిదవ రంగం

(భారతమాత పటము - నరసయ్య - శంకరం - రమేశ్ - శేఖర్ మంగమ్మ, శోభ, రాజమ్మ, కూలీలు పెండ్లిసంధానం తెరలేచును)

శేఖరు:- ఈరోజుతో మా కూలీల కష్టములు గమనించగలిగే అవకాశంనాకు నామిత్రులు గలుగజెసినందుకు నాసంతోషమును మాకుటుంబములోని వారితో సమానులగు కూలీలకు, ప్రజలకు తెలుపుచూ సమ్మెరోజులనుకూడా లెక్కలో కలుపుకొనుచు వారుకోరిన కోర్కెలన్ని వారికి సంతోషపూర్వకంగా నొసంగుచు మాతండ్రిగారి తరఫున నన్ను మన్నింపనలసినదిగా ప్రార్థిస్తున్నా ఇందుకు రమేశ్ బాబు యెంతయు ప్రశంశార్హుడు.

రమేశ్:- ఇందులో నాఘనత యేమియులేదు. కష్టపడిందిమీరు మీకు మార్గదర్శకుడుగావున్నది శంకరం నాదిమాట మాత్రసహాయంగాని వేరుగాదు.

శంకరం:- ఇందు నా ప్రజ్ఞ యేమీలేదు. యిదిఅంతా ప్రజాబలం పేదల సంఘబలం. మనయొక్క సంఘీభావమే మనకన్నా గొప్పవారైకూడా మనతోబాటు మనలో కష్టపడి, కష్టజీవులలో నుండదలంచిన యీనామిత్రులకు నాతోడి సహోదరులయెదుట రెండు రత్నాలను ప్రసాదింపదలచాను. చెల్లీశోభా! అమ్మా రాజమ్మా! యిటుకండి. (శోభచేతిని శేఖర్ చేతిలోను, రాజమ్మచేయి రమేశ్ చేతియందుంచి పూలమాలలు మార్పించును)

రామశాస్త్రి:- (ప్రవేశం చేతికఱ్ఱతో) నాయనలారా సంతోషము. నేనువస్తున్నా మీయందరిలోకి. మీఅందరికి నాధన్యవాదాలు. యౌవ్వన హృదయములతో యున్న కుర్రలైన మీరు ఆచరించిన సాంఘికవిధానం చాలా సంతోషింపజేసినది. నేను చాలావరకు ఛాందసుడనై యీనరసయ్యను. అంటే యిప్పటి నావియ్యంకుడ్ని యెన్నోబాధలు పాలుచేసేను. నాలోవున్న తప్పులు క్షమించండి. మిమ్ములను ప్రార్థిస్తున్నాను. (నరసయ్య యెదురువచ్చి శాస్త్రిని కౌగలించును)

సుబ్బన్న:- (ప్రవేశం) ఆగండిబాబు! ఆగండి. ఇదిగో దొంగనాయాలు, వీడేచేసింది. యింతపని! యీడ్చుకొచ్చా నాకొండెను

రామ!- సుబ్బన్నా! ఇంకవీడ్ని వూరివెలుపలకు సాగనంపిరాబాబు.

సుబ్బన్న:- అలాగే (వెళ్ళును)

రామ:- (శేఖరుశోభ, రమేశ్ రాజమ్మలు, నమస్కరింతురు: శాస్త్రి అందరిని కౌగలించుకొని ఆశీర్వదించినట్లు నటించును)

శంకర:- కష్టజీవుల్లారా! నేటి భారతదేశంలో స్వతంత్రంగా జీవించడానికి అవకాశం దొరికింది; నేటి పేదజీవుల ప్రభ వెలిగింది. సంఘీభావములో వుండే గొప్పతనమే ప్రభువులను, ప్రభుత్వమును, మార్చగలిగింది. ప్రజలంటే యీరోజు పెద్దలకు తెలిసింది. ప్రజాబలం గుర్తించారు పెట్టుబడిదారులు. ప్రజాశక్తికి తిరుగులేదు. భారతదేశంలో స్వతంత్రభేరి యదార్థంగా మ్రోగింది. (తెరలో భేరీ మ్రోతతో పాటప్రారంభం) స్వరాజ్య - జిందాబాద్.

అందరు:-(గీతం) ధనాధనామని - ధనాధనామని - ధనాధనామని
స్వతంత్రభేరీ మ్రోగింది
పేదజీవుల - జీవనశోభతో - ప్రభలువెలిగె
పేదలజయభేరి మ్రోగింది ॥ధనా॥
దిశదిశల్ - తారుమారుగా - తల్లడమొందె
రణగణధ్వనితో - స్వతంత్రభేరీమ్రోగింది ॥ధనా॥
రక్తధారతో జీవితమంతా - జీవించేటి
కష్టజీవుల - స్వతంత్రభేరీమ్రోగింది ॥ధనా॥
ప్రజలందరును - ప్రభుత్వమై
ప్రభుత్వమంతా ప్రజలైపోతే
ప్రభలు - వెలిగె - ప్రభాతభేరీమ్రోగింది ॥ధనా॥
స్వతంత్రభారతి స్వతంత్రభేరీ
నవ్యకళలతో నవోల్లాసముగ
ధనా!ధనా!మని స్వతంత్రభేరి మ్రోగింది ॥ధనా॥

సంపూర్ణము

ఆంధ్రరత్న ప్రెస్, తెనాలి.